# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురు వారము, జూలై 1, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- III నంబరు -- 2

శక సంవత్సరము - 1926, ఆషాఢం - 10

**THURSDAY, THE 1st JULY, 2004**

**12 L.A. I (II) S. VOL-- III No. - 2**

10 - Ashada , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా. జి. కుతూహలమ్మ |
| | | శ్రీ డి. శ్రీధర్ బాబు |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు ఎనిమిదవ రోజు )
గురు వారము, జూలై **1, 2004**
సభ ఉ. గం. **11.00** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**1-7-2004**

## విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
2. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
3. సభా సమవక్షములో ఉంచిన పత్రము
4. జీరో అవర్
5. 2004–2005వ సంవత్సరానికిగాను ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) పై చర్చ


---------

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## ఎంసెట్ ర్యాంకింగ్ విధానం

ప్రశ్న నెం. **61 (143)**

సర్వశ్రీ ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు), ఆదాల ప్రభాకర రెడ్డి(సర్వేపల్లి), పి. శ్రీనివాసులు రెడ్డి(కోవూరు), ఆనం రామనారాయణ రెడ్డి(రాపూరు), ఎం . వెంకటరమణ రావు(కూచినపూడి)- గౌరవనీయులైన సాంకేతిక విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా:

అ. ఎంసెట్ సిస్టమ్ ఏదేని ఇతర రాష్ట్రంలో లభ్యంగా లేదనే విషయం వాస్తవమేనా?

ఆ. ఎంసెట్ ర్యాంకింగ్ సిస్టమ్ ద్వారా విద్యార్థులకు చేకూరిన ప్రయోజనాలేమిటి?

**సాంకేతిక విద్యా శాఖ మంత్రి(శ్రీ నాయిని నరసింహా రెడ్డి):**

అ. లేదండీ.

ఆ. విద్యార్థులు ఉమ్మడి ప్రవేశ పరీక్షలో తమ మెరిట్ ప్రకారం కోర్సును, కళాశాలను ఎన్నుకోవడంలోస్వేచ్ఛ కలిగి వుంటారు. కౌన్సిలింగ్ ప్రక్రియ ఒక ఆన్‌లైన్ సిస్టం అయినందున దీనిని నిష్పక్షపాతమైన, పారదర్శకమైన రీతిలో నిర్వహిస్తున్నందున ప్రతి కళాశాలలో, ప్రతి కోర్సులో లభ్యమయ్యే సీట్ల సంఖ్యను గురించి, కౌన్సిలింగ్‌లో తమ వంతు ఎప్పుడు వస్తుందనే విషయం గురించి తెలుసుకోవడానికి ఇది విద్యార్థులకు తోడ్పడుతుంది.

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి: అధ్యక్షా, ఈ ఎంసెట్ ర్యాంకింగ్ విషయానికి సంబంధించి ప్రతి సంవత్సరం రిజల్ట్స్ రావడంలో కాని రాంకింగ్ విషయంలో కాని ఆలస్యం జరుగుతున్నట్లు ఫిర్యాదులు దాదాపుగా ప్రతి సంవత్సరం వస్తూనే వున్నాయి. ఇంజనీరింగ్, మెడికల్ కోర్సుల ఎంట్రన్స్ కోసం ఈ ఎంసెట్‌ను నిర్వహిస్తున్నారు. అయితే సీట్లు ఎక్కువగా వుండి వాటికోసం తక్కువ అప్లికేషన్లు వస్తున్న కొన్ని టెక్నికల్ కోర్సులలో అడ్మిషన్ల కోసం కూడా ఐ సెట్, ఈ సెట్ లాంటివి నిర్వహిస్తున్నారు. అలా కాకుండా అవసరమైన కోర్సులకు మాత్రమే ఈవిధంగా ఎంట్రన్స్ నిర్వహించే అవకాశముందా? అదేవిధంగా ఈ ఎంసెట్ రిజల్ట్స్ ప్రకటించడం విషయంలోనూ, తరువాత కౌన్సిలింగ్ నిర్వహించి అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టే విషయంలోనూ ప్రతి సంవత్సరం సరియైన టైం బౌండ్ ప్రోగ్రామ్ లేకపోవడం వల్ల విద్యార్థులు, తలిదండ్రులు కన్‌ఫ్యూజన్‌కుగురవుతున్నారు. ఆవిధంగా కాక ప్రతి సంవత్సరం వీటి విషయంలోసిస్టమేటిక్‌గా ఒక టైమ్‌బౌండ్‌ప్రోగ్రామ్ పెట్టుకుని నడిపే ఆలోచన ప్రభుత్వానికుందా?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: నమస్కారం అధ్యక్షా, ఎంసెట్‌కుగాని, ఇతర కాంపిటీటివ్ ఎక్జామ్స్‌కు కాని ఇంటర్మీడియట్ అనేది ఒక టర్నింగ్ పాయింట్. ఎంసెట్‌కువెళ్లాలనుకునే విద్యార్థులకు దానికి సంబంధించిన సిలబస్ కాని, విధానాలు కాని ఇంటర్మీడియట్‌లో లేవు. అలా వెళ్లాలనుకునే వారు తప్పనిసరిగా కోచింగ్ క్లాసులకు వెళ్లవలసిన అవసరం ఏర్పడుతుంది. ఇది పేద, మధ్య తరగతికి చెందిన విద్యార్థుల తలిదండ్రులకు చాలా భారంతో కూడుకున్నది. అందువల్ల ఎంసెట్ విధానంలో అవలంబించే ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నల గురించి మరియు OMR షీట్ విధానం గురించి ఇంటర్మీడియట్ స్థాయిలోనే వారానికి ఒక పీరియడ్ చొప్పున టేకప్ చేయాలని ప్రభుత్వం తన వుత్తర్వుల ద్వారా చెప్పినప్పటికి సంబంధిత లెక్చరర్లు వారానికి ఒక గంట ఏమాత్రం సరిపోదనే వుద్దేశంతో లెక్చరర్లు దానిని పట్టించుకోని నిస్సహాయ స్థితిలో పడిపోయినప్పటికీ ప్రభుత్వం వారి మీద ఏ మాత్రం పట్టు సాధించలేని పరిస్థితి ఏర్పడింది. మేథ్స్ కాని, సైన్స్ కాని 90 నుంచి 100 గంటల చొప్పున ప్రతి నెలా బోధించాలన్న నిబంధనను, అదేవిధంగా OMR షీట్లను నింపే విషయంలోనూ విద్యార్థులకు తగినప్రాక్టీస్ చేయించవలసిన అవసరముంది. ఎందుకంటే ఎంసెట్ కోచింగ్ కోసం ప్రయివేట్ విద్యా సంస్థల

వారు షార్ట్ టర్మ్ కింద ఐదు నుంచి పదివేల రూపాయలు, లాంగ్ టర్మ్ కింద 40 నుంచి 50 వేల రూపాయల వరకు వసూలు చేయడం వల్ల పేద, మధ్య తరగతి తలితండ్రులు అనేక ఇబ్బందుల నెదుర్కొంటున్నారు. దీని కోసం వారు తమ ఇల్లు, నగలు తాకట్టుపెట్టటమో లేకపోతే అమ్మటమో చేయవలసివస్తుంది. దీనిని నివారించటం కోసం వీటిని ఇంటర్మీడియట్ పాఠ్యాంశాలలో ఒక భాగంగా చేర్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరుతున్నాను. అదేవిధంగా ఈ ఎంసెట్ విధానానికి సంబంధించి దాదాపు ప్రతి సంవత్సరమో లేక రెండేళ్లకోసారో మార్పులు చేయటం వల్ల ఆ మార్పులకు విద్యార్థులు అలవాటు పడేలోపు ఒక బ్యాచ్ ఎగ్జామ్స్ నష్టపోయే పరిస్థితి ఏర్పడుతున్నది. అందువల్ల అలాంటి మార్పులు తలపెట్టిన సందర్భంలో తగిన సమయం ఇచ్చి ఆ మార్పుల గురించి అన్ని వర్గాలలో చర్చకు పెట్టి, వాటిని ఆమోదించిన అనంతరం చేపట్టవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను.

డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వర రావు(పర్చూరు)ః అధ్యక్షా, ఈ ఎంసెట్ విధానంలో ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహించవలసిన అవసరముందా అన్న విషయం ఆలోచించవలసిన అవసరముంది. ఇంతకు ముందు గౌ.సభ్యులు చెప్పినట్లు వీటి కోసం విద్యార్థుల తలిదండ్రులు ఎన్నో కష్టనష్టాలకోర్చి మరెన్నో ఇబ్బందులనెదుర్కొంటున్నారు. ఈ కోచింగ్‌లకోసం అవుతున్న కొన్ని కోట్ల రూపాయల డబ్బును పేద, మధ్య తరగతికి చెందిన విద్యార్థుల తలిదండ్రులు భరించలేకపోతున్నారు.అదేవిధంగా మన రాష్ట్రంలో జరుగుతున్న రైతాంగ ఆత్మహత్యలకు కూడా ఇది ఒక కారణమని చెప్పొచ్చు. వారి పిల్లల చదువుల కోసం ఈ కోచింగ్‌సెంటర్లు వసూలు చేస్తున్న వేల కొద్దిఫీజులను భరించలేకపోతున్నారు. పైగా మన రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీలు చాలా వున్నాయి. అందులో వేలకొద్ది సీట్లున్నాయి.ప్రతి సంవత్సరం చాలా సీట్లు భర్తీ కాకుండా మిగిలిపోతున్నాయి. అటువంటప్పుడు వాటిని ఎంట్రన్స్ అవసరం లేకుండానే భర్తీ చేయవలసిన అవసరముంది. ఎంట్రన్స్‌ల పేరుతో, కోచింగ్‌ల పేరుతో వేల కొలది డబ్బులను వసూలు చేస్తున్న కార్పోరేట్ కాలేజీలను లాభ పడేలా చేస్తున్న ఈ వ్యవస్థ అర్థం లేని వ్యవస్థ. కాబట్టి కార్పోరేట్ కాలేజీలకు లాభం చేకూర్చడాని కి ఉపయోగపడే ఈ ఎంసెట్ విధానాన్ని ప్రభుత్వ రద్దు చేసే అవకాశముందా అని నేను అడుగుతున్నాను. ఆ విధంగా చేస్తే విద్యార్థులకు, వారి తలిదండ్రులకు ఎంతో మేలు జరుగుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఎంసెట్‌ను రద్దు చేసే విషయాన్ని ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ నాయని నరసింహా రెడ్డిః అధ్యక్షా, రిజల్ట్స్ రావడంలో ఏమాత్రం ఆలస్యం జరగడం లేదు. ఈ సంవత్సరం జూలై 15వ తేదీ నుండి కౌన్సిలింగ్ ప్రక్రియ ఆరంభమౌతుంది.గౌ.సభ్యులు వివేకానంద రెడ్డి గారు చెప్పినట్లు ఇంటర్మీడియట్‌లోనే ఎంసెట్ బోధనను ప్రవేశపెట్టే అంశాన్ని పరిశీలిస్తాము.

శ్రీ కె. మురళీ మోహన్(ఎచ్చెర్ల)ః అధ్యక్షా, మా శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం విద్యార్థులు ఎంసెట్ కోచింగ్ కోసం 270 మైళ్ల దూరంలో వున్న విశాఖపట్నం వెళ్లవలసివస్తున్నది. అంత దూరం వెళ్లాలంటే చాలా కష్టమైన పని. అందువల్ల ఈ ఎంసెట్ కోచింగ్‌ను ప్రభుత్వమే చేపట్టవలసిన అవసరముంది.

శ్రీ నాయని నరసింహారెడ్డిః అధ్యక్షా, ఎంసెట్ ర్యాంకింగ్ మరియు కౌన్సెలింగ్ప్రక్రియ ఆన్‌లైన్ సిస్టం అయినందున దీనిని నిష్పక్షపాతమైన, పారదర్శకమైన రీతిలో నిర్వహిస్తున్నందున ప్రతి కళాశాలలో, ప్రతి కోర్సులో లభ్యమయ్యే సీట్ల సంఖ్యను గురించి, కౌన్సిలింగ్‌లో తమ వంతు ఎప్పుడు వస్తుందనే విషయం గురించి తెలుసుకోవడానికి ఇది విద్యార్థులకు తోడ్పడుతుంది. ఆన్‌లైన్ కౌన్సెలింగ్ మన రాష్ట్రంలోని ఐదు

ప్రధాన నగరాలలో జరుగుతుంది. అవి ః హైదరాబాదు, వరంగల్, తిరుపతి, గుంటూరు మరియు విశాఖపట్నం . విద్యార్థులు తమ సౌలభ్యాన్ని బట్టి తమకు అనుకూలమైన కేంద్రంలో కౌన్సెలింగ్‌కు హాజరు కావచ్చును.
ఉ.11.10

అధ్యక్షా, ఎంసెట్ ర్యాంకింగ్ సిస్టం ద్వారా విద్యార్థులకు చేకూరుతున్న ప్రయోజనాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

ఉమ్మడి ప్రవేశ పరీక్షలో వచ్చిన మెరిట్‌ను ఆధారంగా చేసుకుని విద్యార్థులకు మెరిట్ ప్రకారం కళాశాలలో ప్రవేశం కల్పించడం జరుగుతుంది. కౌన్సిలింగ్ ప్రక్రియ ఆన్‌లైన్ కౌన్సిలింగ్ అయినందున ఇంజినీరింగ్ కళాశాలలో అడ్మిషన్స్ నిష్పక్షపాతమైన, పారదర్శకమైన రీతిలో నిర్వహించడం జరుగుతోంది. ప్రతి కళాశాలలో, ప్రతి కోర్సులో లభ్యమయ్యే సీట్ల సంఖ్యను గురించి, కౌన్సిలింగులో తమ వంతు ఎప్పుడు వస్తుందనే విషయం తెలుసుకోవడానికి ఈ ఆన్ లైన్ కౌన్సిలింగ్ పద్ధతి విద్యార్థులకు తోడ్పడుతుంది. ఆన్‌లైన్ కౌన్సిలింగ్ మొత్తం ఐదు కేంద్రాలలో అంటే హైదరాబాదు, వరంగల్, తిరుపతి, గుంటూరు, విశాఖపట్నం లలో నిర్వహించడం జరుగుతోంది. విద్యార్థులు తమ సౌలభ్యమును బట్టి ఏ కేంద్రంలోనైనా కౌన్సిలింగుకు హాజరు కావచ్చు. ఆన్‌లైన్ కౌన్సిలింగ్ తల్లిదండ్రులకు, విద్యార్థులకు అదనపు భారాన్ని తగ్గిస్తుంది.

శ్రీ కరణం ధర్మశ్రీ (మాడుగుల)ః అధ్యక్షా, ఇప్పుడు ఇంజినీరింగ్ కోర్సులో అడ్మిషన్‌కు ఎంసెట్‌లో వచ్చిన మార్కులనే పరిగణలోకి తీసుకుంటున్నారు. అయితే విశాఖజిల్లాలోని మాడుగుల, పాడేరు ప్రాంతాల నుంచి 70, 80 కిలోమీటర్లు దూరంలో గల టౌనుకు వెళ్లి కోచింగ్ తీసుకోవలసి వస్తోంది, దీనివల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఎంసెట్ లో వచ్చిన మార్కులతో బాటు ఇంటర్మీడియేట్ లో వచ్చిన మార్కులను కూడా పరిగణలోకి తీసుకుంటే మంచిదని నా అభిప్రాయం . మా ఏరియాలో వున్న కాలేజీలలో విద్యార్థులకు 890, 900, 950 ల వరకు ఇంటర్మీడియేట్‌లో మార్కులు వస్తున్నాయి. ఎంసెట్ కోచింగ్ తీసుకునే స్తోమత లేక ర్యాంకులు సంపాదించలేకపోవడంతో విద్యార్థులు ఇంజినీరింగ్ కోర్సులో అడ్మిషన్స్ పొందకుండా పోయే అవకాశం వుంది. కావున ఇంటర్మీడియేట్ మార్కులు, ఎంసెట్ మార్కులు రెండింటినీ కలిపి ర్యాంక్ తీసి, కౌన్సిలింగ్ నిర్వహించి సీట్లిస్తే బాగుంటుంది . ఇంజినీరింగ్ కాలేజీలలో చాలా సీట్లు మిగిలిపోతున్న పరిస్థితి వుంది. కావున ఇంటర్మీడియేట్ లో వచ్చిన మార్కులను కూడా పరిగణలోకి తీసుకుని సీట్లు ఫిలప్ చేస్తే అటు కళాశాలలకు, ఇటు విద్యార్థులకు ప్రయోజనకరంగా వుంటుంది. కాబట్టి ప్రభుత్వం దీనిపై స్పందించవలసిన అవసరం వుందని మీద్వారా మంత్రిగారికి తెలియ జేస్తున్నాను.

శ్రీ ఆదాల ప్రభాకర్ రెడ్డిః అధ్యక్షా, ఈరోజు పిల్లలు హాలిడేస్‌లో కూడా ఎంట్రెన్స్ కోసం కోచింగ్ తీసుకుంటూ ఎంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. కావున ఈ ఎంసెట్ పద్ధతిని తీసేసి ఇంటర్మీడియేట్ మార్కుల ఆధారంగా సీట్లు ఇస్తే చాలా బాగుంటుంది. మంత్రిగారు ఈ విషయాన్ని పరిశీలించి దాని మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ రౌతు సూర్యప్రకాశ్ రావు(రాజమండ్రి)ః అధ్యక్షా, ఈ ఎంసెట్‌ను ఎంతో వ్యయప్రయాసలకోర్చి నిర్వహిస్తున్నారు రాష్ట్రంలో . రాజస్థాన్‌లోని పిలానీ లో గల బిర్లా సంస్థ అయిన ' బిట్స్ ' దేశంలోనే ప్రసిద్ధి చెందిన విద్యా సంస్థ . అటువంటి సంస్థలోనే ఇంటర్మీడియేట్ కోర్సులో వచ్చిన మార్కులను ఆధారంగా చేసు

కుని ఇంజినీరింగ్ సీట్లు కేటాయిస్తున్నారు. అటువంటి సందర్భంలో మన రాష్ట్రంలో ఎంసెట్ నిర్వహించడం కరెక్టా, కాదా? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః అధ్యక్షా, ఈ ఎంసెట్ ఓరియంటెడ్ సబ్జెక్ట్ అన్నది ఈ మధ్య కాలంలో స్టూడెంట్‌కు మల్టీ యుటిలిటి గా ఏర్పడుతోంది. ఇంజినీరింగ్ లేదా మెడిసిన్, అలాగే కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు దేనికైనా వెళ్లడానికి అవకాశం ఏర్పడుతుంది. మంత్రిగారిని స్పష్టంగా కోరుతున్నాను, ఓఎమ్ఆర్ షీట్స్ గాని, క్వశ్చన్ బ్యాంకుగాని వీటిని సబ్జెక్ట్స్‌లో ఇన్‌క్లూడ్ చేస్తున్నారా? లేదా? చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ నాయిని నరసింహారెడ్డిః ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని తప్పనిసరిగా పరిశీలిస్తాం, ఇప్పటికే ఈ విషయం పరిశీలనలో వుంది. సుప్రీంకోర్టు జడ్జిమెంటు వల్ల అడ్మిషన్స్ కాలేదు.

## తిరుమలకు రోప్‌వే

**L.A.Q.No.21 (62)**

Notice given by Ramulu Komireddi(Metpalli) - Will the Minister for Endowments be pleased to state:

a) Whether it is a fact that laying a Rope way to connect Tirumala and Tirupati is cleared; and

b) if so when the project will be completed?

**Minister for Endowments( Sri . M. Satyanarayana Rao):**

a) This project is not being handled by Revenue (Endowments) Department or Tirumala Tirupathi Devasthanams. Hon'ble High Court have issued *status quo* orders in a public interest litigation petition W.P.No.6915/2004. The matter is thus subjudice.

b) Does not arise.

SRI K.RAMULU: I would like to know as to whether the Revenue (Endowments) Department is handling this issue. If not, which Department is handling. Against which Department, Status quo Orders been obtained by the Public Interest Litigant? This could be challenged in the High Court or in the Supreme Court and the *Status Quo* orders could be vacated. ఇక్కడ మూడు, నాలుగు అంశాలు చూడవలసిన అవసరం వుంది. ఎప్పుడో 1997లోనే ఇది క్లియర్ అయిందని చెప్పారు . కంటిన్యుయస్‌గా న్యూస్ పేపర్లలో కూడా వచ్చింది. భక్తులు రోప్ వే కావాలని అడుగుతున్నారని చెప్పడం జరిగింది. తిరుపతి పెద్ద పుణ్యక్షేత్రం . పెద్దలు సత్యనారాయణరావు గారి హయాంలోనైనా రోప్ వే విషయాన్ని క్లియర్ చేయించాలని కోరుతున్నాను. దీనికి సంబంధించి హైకోర్టు స్టేటస్ కో ఆర్డర్ వుందంటున్నారు, దాన్ని ఎప్పటిలోగా వెకేట్ చేయించడానికి ప్రయత్నం చేస్తారు? దాన్ని మళ్లీ ఛాలెంజ్ చేస్తారా లేక అడ్వకేట్ జనరల్ వంటి పెద్దవారితో సంప్రదించి నిర్ణయిస్తారా? ఎంతో భక్తి ప్రపత్తులతో వచ్చే భక్తులకు తిరుమలలో నిజమైన గౌరవం దక్కడం లేదు, నిజంగా వారు నష్టపోతున్నారు. ఊర్ల నుంచి వచ్చే భక్తులకు అక్కడ సరైన సదుపాయాలు కల్పించాలని కోరుతున్నాను. ఫైనల్‌గా ఒక

విషయం మనవి చేస్తున్నాను. మా ఏరియాలో టిటిడి ద్వారా కల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ వంటి నాలుగైదు ప్రాంతాలలో కమ్యూనిటీ హాల్స్, కళ్యాణ మంటపాలు కట్టించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్): అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ ఇది సబ్‌జుడీష్ అని అన్నారు. టిటిడి రోప్‌వే నిర్మించి నట్లయితే తిరుమల టూరిజం సెంటర్‌గా మారుతుందా, లేకపోతో అది దేవాలయ పవిత్రకు భంగం కలిగిస్తుందా అనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఎప్పుడో 430 సంవత్సరాల క్రితం నిర్మించిన వేయి కాళ్ల మంటపాన్ని ఇటీవల మాస్టర్ ప్లాన్ పేరుతో , తిరుమలను ఒక టూరిజం సెంటర్ గా చేయాలనే దృక్పథంతో టిటిడి కూలగొట్టిన విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఆర్కియాలజీ డిపార్టుమెంటు పర్మిషన్ లేకుండా చారిత్రాత్మక కట్టడాలను, చిహ్నాలను కూలగొట్టే అధికారం ఎవ్వరికీ లేదు. దేవాలయ పవిత్రకు, సాంప్రదాయాలకు భంగం కలిగించకుండా వ్యవహ రించ వలసిన బాధ్యత మన మీద వుంది. ఎప్పుడో 430 సంవత్సరాల క్రితం నిర్మించిన వేయి కాళ్ల మంటపాన్ని కూలగొట్టి మహా ప్రాకారం నిర్మిస్తామని, టూరిజం సెంటర్‌గా చేయాలనే దృక్పథంతో ప్రభుత్వం ఆలోచి స్తోంది. అక్కడ ఆచార వ్యవహారాలకు భంగం కలిగించకుండా ప్రభుత్వం ఈ రోప్ వే నిర్మాణ విషయంలో ఆలోచించవలసిన అవసరం వుంది. ప్రాచీన కట్టడాలను కూలగొట్టే విషయంపై ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఇది కూడా సబ్‌జుడీష్ అవుతుంది, ఈ ప్రాచీన కట్టడాలను టిటిడి కూలగొడుతున్న సందర్భంలో జూన్ 28 నాడు హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది, కాపీని మీకు పంపిస్తాను. హైకోర్టు ఆర్డర్ ఇచ్చినప్పటికీ దాన్ని ఖాతరు చేయకుండా బుల్డోజర్స్ పెట్టి, దేవాలయం దగ్గర బాంబులు పెట్టి, భూమిని పగుల గొట్టి ఆ ప్రాచీన కట్టడాలను కూలగొడుతున్నారు, కాబట్టి ప్రభుత్వం ఈ విషయం గురించి ఆలోచన చేయాలని కోరుతు న్నాను.

శ్రీ జి. బాబ్జి(పరవాడ): అధ్యక్షా, మా ప్రాంతంలో గాని , జిల్లాలో గాని, గ్రామాలలో గాని ఎక్కడైతే ఈ కళ్యాణ మంటపాల అవసరముందో అక్కడ ¼ వంతు డబ్బులు కడితే దేవస్థానం వారు వీటికి ఫండ్ మంజూరు చేస్తారా? తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.11.20

శ్రీ ఎమ్ .వెంకటరమణ : తిరుపతి పుణ్య క్షేత్రం యాత్రా స్థలంగా ఉండాలి కాని దానిని టూరిజమ్ సెంటర్‌గా చేయవద్దని మనవి చేస్తున్నాను. ఇప్పటికే యాత్రికులకు దర్శనం కావాలంటే నాలుగైదు రోజుల సమయం పడుతుంది. రోప్‌వే పెట్టినట్లయితే యాత్రా స్థలంగా కాకుండా విహార యాత్రగా తయారయ్యే పరిస్థితి ఉంది. రోప్‌వేకు అవకాశం ఇవ్వవద్దని కోరుతున్నాను. అక్కడ బ్రతుకుతున్నటువంటి టాక్సీ డ్రైవర్సు, ఎంప్లాయిస్ ఇబ్బందులపాలయ్యే పరిస్థితులున్నాయి. కాబట్టి దానిని విహార యాత్రా స్థలంగా చేయకూడదని మనవి చేస్తున్నాను. కాబట్టి దాని మీద వెంటనే చర్య తీసుకోవాలి.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: దీని గురించి టిటిడి పీఠాధిపతులతో చర్చ జరుగుతూ ఉంది. తిరుమల కొండ మీద జరిగే మహా ప్రాకారం నిర్మాణంలో కాని, వేయికాళ్ల మండపాన్ని కూలగొట్టడంలో కాని చాలా తప్పులు జరిగాయని, జరగకూడని పరిస్థితులు జరుగుతున్నాయని అన్నారు. దీని గురించి నిన్న, మొన్న టి.వి. ఛానల్సులో కూడా పీఠాధిపతులు, పెద్దలందరూ చెప్పడం జరిగింది. రోప్ వే గురించి కూడా చర్చ జరుగుతూ ఉంది. అది విహార యాత్రా స్థలమా? తీర్థ యాత్రికులకు భగవంతుని ప్రార్థించే వారికి మార్పు

చేసేది రోప్‌వే కాదు. రోప్ వే ద్వారా ఎక్కువ మంది యాత్రికులు వెళ్లడానికి ఉపయోగపడుతుందని ప్రభుత్వ ఉద్దేశ్యము కావచ్చు. అయినప్పటికి తిరుపతికి ఒక వైపు వెళ్లడానికి, రెండవ వైపు రావడానికి రెండు రహదారులున్నాయి. ఆ దారులలో ప్రయివేటు వాహనాలు, ఆర్‌టిసి వాహనాలు పోతున్నాయి. రోప్‌వే వేసేటప్పుడు పవిత్రమైనస్థలానికి రోప్ వే ద్వారా యాత్రికులను చేరవేసే పద్ధతి ఆచరణ సాధ్యమా అని ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఆధ్యాత్మిక పెద్దలు, పీఠాధిపతులతో చర్చించిన తరువాత మహాప్రాకార నిర్మాణం కూడా సమస్యగా తయారైంది భారతదేశములోనే. వేయికాళ్ల మంటపాన్ని కూలగొట్టడమనేది తప్పని, అధికారులు తప్పు చేశారని చర్చ కొనసాగుతుంది. అన్నింటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలి. టూరిజమ్ డెవలప్‌మెంట్ కోసమని, ఇంకొక రకమైన డెవలప్‌మెంట్ కోసమని చేసినట్లయితే భవిష్యత్తులో తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లే ప్రమాదం ఉంది. దీని గురించి అన్ని స్థాయిల్లో చర్చ జరిగిన తరువాత నిర్ణయం తీసుకునే ఆలోచన ఉందా? తెలియచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.సత్యనారాయణ రావుః అధ్యక్షా, కొమిరెడ్డి రాములుగారు సప్లిమెంటరీ వేశారు. స్టేటస్‌కో మెయింటెయిన్ చేయమని చెబుతున్నారు. దీనిని ఎపిటిడిసి హ్యాండిల్ చేస్తుంది. మా తరపున కూడా ప్రయత్నం చేస్తాము. ఈ సంవత్సరంలో ఏప్రిల్‌లో రిటపిటిషన్ వేయడం జరిగింది. దానికి కౌంటర్ కూడా వేయడం జరిగింది. స్టిల్ ఇటీజ్ పెండింగ్. కోర్టుకు సెలవులు రావడం వల్ల కేసు ఇంకా పోస్ట్ కాలేదు.హైకోర్టు దాని గురించి ఒక డెసెషన్ తీసుకున్న తరువాత దానిని ఫాలో కావలసి వస్తుంది. ఆ విధంగా ఫాలో అవుతాము. సభలో సభ్యులడిగిన ప్రశ్నలనే రిటపిటిషన్‌లో కూడా వ్రాసి ఛాలెంజ్ చేశాము. మంటపాన్ని కూల గొట్టడం గురించి, రోప్ వే గురించి హైకోర్టు క్షుణ్ణంగా పరిశీలించాలి. తిరుపతి ఎమ్ఎల్ఏగారు చెప్పినట్లు నష్టం కూడా అవుతుంది. భక్తులు రోప్‌వేకు డబ్బులు ఖర్చు పెట్టి దేవుని హుండీలో కానుకలు తక్కువగా వేసే పరిస్థితి ఉంది. దానికి సంబంధించి చాలా కన్సిడరేషన్స్ ఉన్నాయి. టిటిడి బోర్డు నిర్ణయమే ఫైనల్ కాదు. రాటిఫై చేయవలసి ఉంది. ఇప్పటి వరకు గవర్నమెంట్ రాటిఫై చేయలేదు. సుదీర్ఘమైన ఆర్గ్యుమెంట్స్ జరిగి, కోర్టు జడ్జిమెంట్ వచ్చిన తరువాత, దాని ప్రకారం పోదాము.

శ్రీ పి.జనార్ధన్ రెడ్డి(ఖైరతాబాద్)ః అధ్యక్షా, ఈ రోప్‌వే అనేది గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం. భక్తులకు ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశ్యంతో పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ వేయడం జరిగింది. ఇప్పుడది హైకోర్టులో పెండింగ్ ఉందని చెప్పడం జరిగింది. అది వాస్తవము. ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసుకోబోతుంది? రోప్ వేని సపోర్ట్ చేస్తామంటే నాకన్నా ముందు గౌరవసభ్యులు మాట్లాడుతూ భక్తులకు ఇబ్బంది కలుగుతుందని చెప్పడం జరిగింది. పురాతనమైన నిర్మాణాలను బ్లాస్టింగ్ చేయడం వల్ల పాడైపోతున్నాయి. దీని మీద కోర్టుకు వెళ్లడం జరిగింది. వీటిని రక్షించాలంటే రోప్‌వే చేయకూడదని పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ వేయడం అయింది. రోప్‌వే పెట్టము, దేవలయాన్ని రక్షించాలని ఉందంటే కేసు ఇమ్మీడియట్‌గా డిస్మిస్ అవుతుంది. కాబట్టి దాని మీద పాత గవర్నమెంట్ తీసుకున్న నిర్ణయాన్ని రెవ్యూ చేసి ప్రభుత్వం మరొక నిర్ణయం తీసుకుంటే సరిపోతుంది. కోర్టులు, ఆర్గ్యుమెంట్సు కూడా అవసరం లేదు. అదే కంటిన్యూ చేస్తామంటే ఆర్గ్యుమెంట్ అవసరమవుతుంది. దాని గురించి మంత్రిగారు తెలియచేయాలి.

శ్రీ ఎమ్.సత్యనారాయణరావుః ఇది కాస్త కాంప్లికేటెడ్ మ్యాటర్. పి.జనార్ధన్ రెడ్డి గారు చెప్పినట్లు గవర్నమెంట్ రిప్లై ఇచ్చి రోప్‌వే క్యాన్సిల్ చేస్తే ఇంతవరకు ఉన్న అగ్రిమెంట్ క్యాన్సిల్ అవుతుంది. ఆ

డిపార్ట్‌మెంట్, ఈ డిపార్ట్‌మెంట్ మనదే. టూరిజమ్ డిపార్ట్‌మెంట్ వారు ఇప్పటి వరకు నా ఉద్దేశ్యములో చాలా ఇన్‌వెస్ట్ చేయడం జరిగింది. అన్‌ఫార్చునేట్లీ దీని విషయంలో తొందరపాటు నిర్ణయం చేయడం జరిగింది. అప్పుడున్న ముఖ్యమంత్రిగారు డిసైడ్ చేసి ఆర్డర్ ఇవ్వడం జరిగింది. వంద ఎకరాల వరకు హ్యాండోవర్ చేయమంటే చేయడం జరిగింది. టూరిజమ్ డిపార్ట్‌మెంట్ వారు ఇన్‌వెస్ట్ చేసినట్లు కనపడుతుంది. ఎంత చేశారో చెబుతారు. కాని ఈ రెండు డిపార్టుమెంట్లు గవర్నమెంట్‌కు సంబందించినవే. పాత గవర్నమెంట్ తీసుకున్న నిర్ణయం గురించి ఇ.ఒ.గారితో, ప్రిన్సిపల్ సెక్రటరి గారితో కూడా సుదీర్ఘంగా చర్చ జరిగింది. పాలసీ మాటర్ కాబట్టి ఆగను అడ్వయిజరీ కమిటీ ఉంది. వారి నిర్ణయం ప్రకారం మేము నిర్ణయం తీసుకుంటాము. అప్పటి ముఖ్యమంత్రిగారు కూడా ల్యాండ్ హ్యాండోవర్ చేయమని ఆర్డర్ చేశారు. దానిని రెవ్యూ చేయాలి. కాస్త ఓపికపట్టాలి. ఏ డెసెషన్ ఫాలో అవుతామనే వ్యవహారం కాదు. అయామ్ వెయిటింగ్ ఫర్ ది జడ్జిమెంట్ ఆఫ్ హానరబుల్ హైకోర్ట్.

## తెలుగు గంగ కాలువ లైనింగు పనులు

ప్రశ్న నెం . 63(152)

సర్వశ్రీ ఆనం రామనారాయణ రెడ్డి, ఆనం వివేకానంద రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి, పోలం రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఎం .వెంకటరమణ – గౌరవనీయులైన భారీ సాగునీటి శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. తెలుగు గంగ లైనింగు పనులను చేపట్టే ప్రతిపాదన ఏదైనా వుందా? అయితే ఎప్పుడు?

ఆ. తెలుగు గంగ బ్రాంచి కాలువలు ఎప్పుడు ప్రారంభమవుతాయి?

**భారీ సాగునీటిపారుదల శాఖామాత్యులు (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):**

అ. అవునండీ , ప్రధాన కాలువ లైనింగు పనులను ఇదివరకే ప్రారంభించడమయింది. బాగా పాడైపోయిన రీచిలలో 113.75 కి.మీ. పొడవునా కాలువ లైనింగు పనులను పూర్తి చేయడమయింది. వచ్చే రెండు సంవత్సరాలలో ప్రధాన కాలువ యొక్క మిగిలిన బాగా అవసరమైన రీచిలలో లైనింగ్ పనులను చేపట్టాలని ప్రతిపాదించడమైంది.

ఆ. కర్నూలు, కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో చాలా వరకు బ్రాంచి కాలువల పనులను ఇదివరకే ప్రారంభించడమైంది. వచ్చే రెండు సంవత్సరాలలో మిగిలిన బ్రాంచి కాలువలను ప్రారంభించి పూర్తి చేయడమవుతుంది.

ఉ.11.30

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు వారి సమాధానంలో 113.75 కిలో మీటర్ల పొడవున బాగా పాడైపోయినందున లైనింగ్ పనులు ప్రారంభించడం జరిగిందని చెప్పారు. కండలేరు–పూండి నుండి చెన్నై నగరానికి నీళ్లు తీసుకొనివెళ్లే మెయిన్ కాలువ 113.75 కిలోమీటర్ల పొడవున బాగా పాడైపోయినందుకు లైనింగ్ చేశారా? లేదా కాలువ మొత్తానికి మీరు లైనింగ్‌చేయడం పూర్తి అయినదా అనేది

మొదటిది. తరువాత ఈ కండలేరు– పూండి మెయిన్ కాలువకు లైనింగ్ చేసి చెన్నై నగరానికి డైరెక్ట్‌గా నీళ్లు తీసుకుపోవాలనే ఉద్దేశ్యముతో తమిళనాడు ప్రభుత్వం సత్యసాయి ట్రస్ట్‌ను కోరితే మాకు మంచినీటికి నిధులు సమకూర్చండని అడిగితే సత్యసాయి ట్రస్ట్ వారు మన రాష్ట్రానికి తెలుగుగంగ పథకానికి 200 కోట్లు ఇస్తామని అంటే ఆ డబ్బును ఈ కె.పి. కెనాల్‌కు ఖర్చు చేయడం జరిగితే, ఈ 200 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం పూర్తి అయినవా? ఖర్చు చేయనందువలన మెయిన్ కెనాల్ ఆధారంగా వున్నటువంటి నెల్లూరు జిల్లాలో ఆ కాలువకు ఇరువైపులా వున్న రైతాంగానికి గ్రౌండ్ వాటర్ లెవెల్ పూర్తిగా పడిపోయిందనేది ఈ రోజున వున్న వాస్తవం. దీనిని మీరు ఏమైనా ఎగ్జామిన్ చేశారా? గతంలో కూడా మేము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. మీరు లైనింగ్ పూర్తిగా చేయనందువలన ఈ ప్రాంతంలో గ్రౌండ్ వాటర్ లెవెల్స్ పూర్తిగా పడిపోయినవి. ఇది అప్‌ల్యాండ్ ఏరియా. ఇక్కడ కేవలం బోర్లు, బావుల మీద ఆధారపడిన రైతాంగం వుంది. లైనింగ్‌కి ప్రత్యామ్నాయంగా మీరు వెంటనే బ్రాంచ్ కాలువలు చేపట్టాలి. దీనికి మీరు నిధులు సమకూర్చుతారా అని గతంలో కూడా అడగడం జరిగింది. బ్రాంచ్‌కాలువలు ప్రారంభించాము, కొన్ని పూర్తయినవని మంత్రిగారు సమాధానం చెప్పారు. మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమిటంటే కర్నూలు, కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో తెలుగుగంగ బ్రాంచ్ కాలువలన్నారు. నేను కండలేరు రిజర్వాయరు బ్రాంచ్‌కాలువ గురించి మాత్రం తమరి ద్వారా మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. కండలేరు రిజర్వాయరు దగ్గర బ్రాంచ్ కెనాల్ ఎప్పుడు మొదలవుతుంది? బ్రాంచ్ కెనాల్ గాని, 2అ గాని, 2ఔఈ్క గాని, 2ఆ బ్రాంచ్ కాలువగాని, లెఫ్ట్ బ్రాంచ్ కాలువ పనులు మీరు ఏమాత్రం చేపట్టారు? ఇప్పటికి ఎంత ఖర్చు చేశారు? వీటిలో ఎన్ని పనులు మొదలు పెట్టకుండానే నిలిచిపోయివున్నాయి. వీటికి మీరు సవివరంగా సమాధానం చెప్పవలసిన అవసరముంది. మంత్రిగారు ఈ ప్రశ్నలకు పూర్తి వివరాలు చెబితే మిగతా సప్లిమెంటరీ క్వొశ్చన్స్ అడుగుతాను. అధ్యక్షా నా మెయిన్ ప్రశ్నకు సమాధానం రాలేదు.

మిస్టర్ స్పీకర్ : రామనారాయణ రెడ్డిగారు, పేర్లన్నీ పూర్తయిన తరువాత మంత్రిగారు సమాధానం చెబుతారు. ఆ తరువాత మరలా అవసరమైతే నేను అవకాశమిస్తాను.

శ్రీ ఆదాల ప్రభాకర్ రెడ్డి : అధ్యక్షా, సోమశిల నుండి పెన్నా ద్వారా వచ్చే నీటితో ఇప్పటికే నాలుగు లక్షల ఎకరాలు పారుదల సక్రమంగా జరగడం లేదు. సంవత్సరానికి ఒక పంట పండించుకోడానికే చాలా కష్టంగా వుంది. అటువంటి పరిస్థితులలో మనం ఇంకా 2లక్షల 70 వేల ఎకరాలకు తెలుగు గంగ ద్వారా చేపట్టడం జరిగింది. వీటన్నింటికి నీళ్లు పారాలంటే, నీళ్లు అందాలంటే లైనింగ్ పనులను చేయవలసిన పరిస్థితి వుంది. ఓల్డ్ పెన్నా డెల్టాను ఆధునీకరిస్తే తప్ప అక్కడ వుండే రైతులందరికీ నీళ్లు అందే పరిస్థితి లేదు. దీనిని కూడా దృష్టిలో పెట్టుకొని, మంత్రిగారు పరిశీలించి మొత్తం ఏరియాను ఆధునీకరించి లైనింగ్ చేస్తారా అని అడుగుతున్నాను. చిన్న కాలువలకు కూడా లైనింగ్ చేస్తారా అని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యన్.సుబ్రహ్మణ్యం(సూళ్లూరుపేట) : అధ్యక్షా, సూళ్లూరుపేట నియోజక వర్గములో 7,8 బ్రాంచ్ కెనాల్‌లో కొంతవరకు మాత్రమే తవ్వకాలు జరిగాయి. మంత్రిగారు మాత్రం చాలా వరకు పూర్తయినవని సమాధానమిచ్చారు. ఇంకా ల్యాండ్ ఎక్విజిషన్ కూడా పూర్తి చేయవలసిన ఏరియాలు కొంతవరకు వున్నాయి. ల్యాండ్ ఎక్విజిషన్ ఎప్పటిలోగా పూర్తి చేస్తారని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అంతేకాకుండా౹ాఏ 5 దగ్గర 7వ బ్రాంచ్ కెనాల్‌ను క్రాస్ చేయవలసి వస్తుంది. ఐఒక్షుకి తెలుగు గంగ వారు డబ్బు డిపాజిట్ చేశారని చెప్పారు. ఇంతవరకు వాళ్లు౹ాఏ 5 లో రోడ్డును క్రాస్ చేయుటకు బ్రిడ్జ్ కూడా నిర్మాణం చేయలేదు. ఈ

విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? మంత్రిగారి దృష్టికి వచ్చినట్లయితే ఐజక్షుద్వారా ఎప్పటిలోగా ఆ బ్రిడ్జ్‌ను పూర్తి చేస్తారని మంత్రిగారిని కోరుతున్నాను.

కె. ప్రభావతమ్మ (రాజంపేట)ః అధ్యక్షా, సోమశిలలో నీళ్లు వుండాలంటే ముందు కడప జిల్లాలో మునిగే గ్రామాలకు కాంపెన్‌సేషన్ ఇవ్వాలి. మీరు ప్రాజెక్టు కట్టవలసిన లెవెల్‌కు కట్టుకున్నారు కాని నీళ్లు నిలుపుకోలేకపోతున్నారు. అట్లాంటి పరిస్థితి వున్న ఈ 25 గ్రామాలకు డబ్బులు ఇవ్వాలంటే 85 కోట్ల రూపాయలు అవసరమవుతాయి. వారికి డబ్బులు ఇచ్చే ఏర్పాట్లు ఏమైనా చేస్తున్నారా?

శ్రీ గాదె వెంకట రెడ్డి (బాపట్ల)ః స్పీకర్ సర్, లైనింగ్ కాలువలు బాగానే వున్నందుకు సంతోషం. అయితే మెయిన్ కెనాల్ ద్వారా 24 కిలో మీటర్లు పెన్నాలోకి నీళ్లు తీసుకువెళ్లేది పూర్తి కాలేదు. దాదాపు 15,20 సంవత్సరాల నుండి చూస్తూనే వున్నాము. 24 కిలో మీటర్లకు వున్న అవకతవకలేమిటి, ఎప్పుడు పూర్తి చేయగలుగుతారు. యం.జి. రామచంద్రన్, యన్.టి. రామారావు గార్లు వేసిన పునాది రాళ్లు ఇంకా ఆ పొదలలోనే వున్నాయి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య (భారీ నీటిపారుదల శాఖ మంత్రి) ః అధ్యక్షా, గౌరవసభ్యులు రామనారాయణ రెడ్డి గారు పాడైపోయినదాని గురించి అడిగారు. తెలుగు గంగ కెనాల్‌కు రాక్ ఏరియాలలో లైనింగ్ అవసరం లేదనేది ఇక్కడ తెలుసుకోవలసిన విషయం. మిగతా కాలువలకు కూడా లైనింగ్ చేయవలసిన అవసరమున్నది. బ్యాలెన్సింగ్ కెనాల్ తప్పనిసరిగా లైనింగ్ అవుతుంది. ముఖ్యంగా ఈ కండలేరు రిజర్వాయర్ క్రింద వున్న బ్రాంచ్ కెనాల్స్, బ్లాక్ ఏరియాలలో ఎక్కడెక్కడ పనులు మొదలైనవి, ఎక్కడ కాలేదని అడిగారు. బ్రాంచ్ కెనాల్‌లో కాంప్లికేటెడ్ ఆయకట్టుకు 9,300 కు ఈ రోజు 4,950 ఎకరాలు I.P. created as on today. 2అ బ్రాంచ్ కెనాల్‌లో 23,700 కు 617 ఎకరాలు అయినది. 2ఆలో మాత్రం పనులు మొదలు కాలేదు. ఇక్కడ రిజర్వ్ ఫారెస్ట్ క్లియరెన్స్ రావలసి వుంది. గత కొన్ని సంవత్సరాల నుండి ఈ క్లియరెన్స్‌కు ప్రతిపాదనలు పంపినా దీనికి మొన్న ఫిబ్రవరి, 2004లో 316.9 హెక్టార్లకు, ఈ బ్రాంచ్ కెనాల్‌కు కావలసిన ఫారెస్ట్ క్లియరెన్స్‌కు కేంద్ర ప్రభుత్వానికి రాయడం జరిగింది. 3వ బ్రాంచ్ కెనాల్‌లో 700 ఎకరాల కాంప్లికేటెడ్ ఆయకట్టుకు 500, నాల్గవ బ్రాంచ్ కెనాల్‌లో 6,100 ఎకరాలకు 1,661, ఐదవ బ్రాంచ్ కెనాల్‌లో 88,760కి 7,100, ఆరవ బ్రాంచ్ కెనాల్‌లో 12,000 కు ఇంకా పని మొదలుకాలేదు. ఏడవ బ్రాంచ్ కెనాల్‌లో 74,000 కు 8,747, ఎనిమిదవ బ్రాంచ్ కెనాల్‌లో 32,000కు 1,300, తొమ్మిదవ బ్రాంచ్ కెనాల్‌కు, కె.సి. లెఫ్ట్ కెనాల్‌కు ఇంకా పనులు మొదలుకాలేదు. ఇది వారు అడిగిన దానికి సమాధానం. అదే విధంగా గౌరవ సభ్యులు ప్రభాకర్‌రెడ్డిగారు చిన్న కాలువల లైనింగ్ పూర్తిచేస్తారా, మొత్తం కాలువల లైనింగ్ చేస్తారా అని అడిగారు. ప్రధాన కాలువకు అవసరమైన చోట్ల ఈ రెండు సంవత్సరాలలో లైనింగ్ పూర్తి చేస్తామని చెబుతున్నాను. గౌరవసభ్యులు సుబ్రహ్మణ్యం గారు ల్యాండ్ ఎక్విజిషన్‌ను టైం లోపల పూర్తిచేస్తారా,ఎాపి 5 బ్రిడ్జ్ నిర్మాణం ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అడిగారు. ల్యాండ్ ఎక్విజిషన్‌ను వచ్చే మూడు సంవత్సరాలలో పూర్తి చేయడానికి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఇది పూర్తి చేయడానికి చిత్తశుద్ధితో అధికారులను మేము పురమాయిస్తాము. NH 5 బ్రిడ్జ్ నిర్మాణం గురించి నా వద్ద సరియైన సమాచారం లేదు. దాని గురించి వెంటనే తెలుసుకొని తప్పనిసరిగా సభకు గాని, గౌరవసభ్యులకు గాని తెలియజేస్తాను.

ఉ. 11.40

అట్లాగే ప్రభావతమ్మగారు కడప జిల్లాలో 25 గ్రామాలకు కాంపెన్‌సేషన్ గురించి అడిగారు. ఈ సంవత్సరం బడ్జెటులో కొంత డబ్బు కేటాయించాము. ఇది ప్రభుత్వ దృష్టిలో ఉంది. త్వరలో పూర్తి చేసే ప్రయత్నం చేస్తాము. మెయిన్ కెనాల్ గురించి గాదె వెంకట రెడ్డిగారు అడిగారు. దీని గురించి మొదటి ప్రశ్నలోనే సమాధానం చెప్పాను. కాలువల కార్యక్రమం ఈ రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామనే మాట చెబుతున్నాను.

శ్రీ జి. బాబ్జీః విశాఖపట్నం జిల్లాలో రైవాడ ప్రాజెక్ట్ ఉంది. అది కట్టేటప్పుడు రైతులకు ఇరిగేషన్ కోసం కట్టారు. విశాఖపట్నానికి నీరు లేదు కనుక రైవాడ నీరు ఇచ్చి, రైతులకు అన్యాయం చేశారు. దాని క్రింద 6 వేల ఎకరాల ఆయకట్టు అయితే ఇప్పుడు 3 వేల ఎకరాలకు నీరు ఇస్తున్నారు. మా జిల్లా మంత్రి రామకృష్ణ గారు గతంలో గోదావరి నీరు విశాఖపట్నానికి తరలించాలని యాజిటేషన్ చేస్తే, మంజూరయింది. మంజూరయిన తరువాత రైవాడ నీరు రైతులకు ఇవ్వాలని కోరుతున్నాము.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా, నా ప్రశ్న హైజాక్ అయి వైజాగ్‌కు పోయింది. ఇది తెలుగు గంగకు సంబంధించిన ప్రశ్న. మిత్రులు రైవాడ గురించి మాట్లాడారు. నాకు అభ్యంతరం లేదు. కానీ నా ప్రశ్న మరచిపోయి, మంత్రిగారు రైవాడకు తీసుకుపోతారేమోనని నా బాధ. కండలేరు నీటిని ఇప్పటికే నెల్లూరు జిల్లా అవసరాలు తీర్చకుండా, చంద్రగిరికి, చెన్నయ్ వరకూ తీసుకుపోతున్నారు. ఇది వైజాగ్‌కి ఎక్కడ పోతుందేమోనని నా బాధ తప్ప వేరే లేదు. మంత్రిగారు చెప్పారు. ఫస్ట్ బ్రాంచ్ కెనాల్‌లో 4, 300ల చిల్లర ఎకరాలకి ఆయకట్టుకి ఇవ్వడం జరిగిందని అట్లాగే 2 (ఎ)లో 617 ఎకరాలనీ అన్నారు. ఈ ప్రభుత్వం కొత్తగా వచ్చింది. మంత్రిగారు మా జిల్లా రెవ్యూ తీసుకోలేదు. కనుక వారికి ఒక సూచన. ఈ రోజు ఇచ్చిన ఫిగర్స్ కరెక్ట్ కాదని వారి దృష్టికి తెస్తున్నాను. ఫస్ట్ ఫేజ్‌లో 4,300 చిల్లర ఎకరాల ఆయకట్టుకు, 2(ఎ) లో 617 ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాలనే ప్రాతిపదిక పెట్టుకున్నారు. ఈ విధంగా ఫస్ట్ ఫేజ్‌లో చెయ్యాలని అనుకున్నారు. ఈ సంవత్సరం అయినా కానీ 4,300 ఎకరాలలో కనీసం 43 ఎకరాలకయినా నీరు ఇచ్చారా? లేదని అనుకుంటున్నాను. ఫస్ట్ బ్రాంచ్ కెనాల్‌కి సంబంధించి స్లుయిస్ సిల్ లెవెల్ సుమారు 1.5 మీటర్లు పొరపాటున ఎత్తు కట్టారు. దానిని రెక్టిఫై చేసి, సిల్ లెవెల్ పెడతామన్నారు. ఫస్ట్ బ్రాంచ్ కెనాల్‌కి ఈ సారి ఉన్న కొద్ది నీటిలో కూడా ఒక్క చుక్క నీరు కూడా వదల లేదు. 4300 ఎకరాలకు ఇచ్చామని మంత్రిగారు సమాధానం చెబితే ఎట్లా ఉంటుంది? కనుక వారు స్థానిక శాసన సభ్యులను పిలిచి, కార్యదర్శి గారిని, ఇంజనీర్లను పిలిచి తప్పనిసరిగా మంత్రిగారి ఛేంబర్‌లో ఈ సెషన్ లోగా రెవ్యూ చేసి, డీటెయిల్డ్ రిపోర్ట్‌ను మాకు ఇవ్వాలి. మా వద్ద గల సమాచారం చెబుతాము. అప్పుడు పనులు ప్రారంభించడానికి అవకాశం ఉంటుంది తప్ప ఇటువంటి సమాచారంతో తెలుగు గంగ బ్రాంచ్ కెనాల్స్‌కి న్యాయం జరగదు.

శ్రీ ఎం. శశిధర రెడ్డి(సనత్‌నగర్)ః అధ్యక్షా, రామనారాయణ రెడ్డిగారు లైనింగ్‌కు సంబంధించి అడిగారు. మంత్రిగారు ఆయకట్టు అభివృద్ధి గురించి చెప్పారు. ఫారెస్ట్ క్లియరెన్స్ విషయం ప్రస్తావించారు. ఎన్.హెచ్ 5 మీద ప్రాజెక్ట ఏ స్థాయిలో ఉంది అనే దానికి సమాచారం లేదని చెప్పారు. తెలుగు గంగ ప్రాజెక్ట్ ఎన్నో సంవత్సరాలుగా సాగుతున్నట్టి ప్రాజెక్ట్. దీని మీద ప్రాజెక్ట్ చేపట్టినప్పుడు సమగ్రంగా అన్ని విషయాలు రావాలి. ఫారెస్ట్ క్లియరెన్స్ ఎన్ని సంవత్సరాలయింది, కేంద్రం నుంచి తెచ్చుకోలేకపోయాము అనే మాట దురదృష్టకరం. దీనిపై సమగ్రంగా ఆలోచించి, ప్రాజెక్ట్ కన్సిడర్ చేసినప్పుడు, సైమల్టేనియెస్‌గా అన్ని అంశాలు ఫాలోఅప్ చెయ్యాలి. ఎన్.హెచ్ 5 మీద వారి వద్ద సమాచారం లేదు. ఎప్పుడు ప్రాసెస్ ప్రారంభమవుతుంది? ఎప్పటికి

పూర్తి అవుతుంది అనే పూర్తి వివరాలు ఇవ్వాలని కోరుతున్నాను. ఇప్పుడే రామనారాయణ రెడ్డిగారు చెప్పారు. పూర్తి వివరాలు అంద చెయ్యవలసిన అవసరం ఉంది. రాకీగా ఉండే చోట లైనింగ్ అవసరం లేదు అన్నారు. అది ఎంత ఎక్స్‌టెంట్ ఉంటుంది? But the main question is about the linging of the canal. The Minister should enlighten the House about the total extent of linging area, lining not required, lining completed and lining pending and what is the time frame. In this manner, this House is led nowhere. Members are not getting the satisfactory reply about the actual position.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: రైవాడ గురించి అడిగిన దానికి సమాధానం ఇప్పుడు లేకపోయినా గౌరవ సభ్యునికి తరువాత సమాచారం పంపుతాను. రామనారాయణ రెడ్డిగారు అడిగారు. ఫిగర్స్ కరెక్ట్ కావన్నారు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ అయిందని అన్నాను. నీరు ఇచ్చామని చెప్పలేదు. There is a difference between water released to the ayacut and the irrigation potential created. That should kindly be noted. సంవత్సరం నుంచీ నీరు ఇచ్చే అవకాశముంది. ప్రయత్నం చేస్తున్నాము. సిల్ లెవెల్‌లో 1 (బి)లో 1.5 మీటర్స్ హైట్ ఉందనే మాట వాస్తవం. గతంలో చాలా సార్లు ప్రభుత్వ దృష్టికి వచ్చింది. త్వరలో అంటే రెండు, మూడు మాసాలలో కరెక్ట్ చేసే ప్రయత్నం చేస్తాము. నీరు ఇవ్వడం అనేది ప్రభుత్వ దృష్టిలో ఉంది. శశిధర రెడ్డిగారు అడిగారు. లైనింగ్ గురించి అడిగారు. ప్రధాన కాలువ 408 కి. మి ఉంది. 113.75 కి.మి లకు లైనింగ్ అయింది. మిగతా పూర్తి చేస్తాము. ఎన్.హెచ్ 5 గురించి అడిగారు ఇప్పుడు ఇన్ఫర్మేషన్ లేదు కనుక లేదని అన్నాను. ఈ సమాచారం సభ్యులకు తెలియపరచకూడదనో, ఇవ్వకూడదనో అనే మాట చెప్పలేదు. ఈ నాడు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. గతంలో ల్యాండ్ ఎక్విజిషన్ సమస్య వచ్చింది. దాని వల్ల ప్రాజెక్ట్‌లు ఆగిపోయిన విషయం చెప్పాను. ప్రతి ప్రాజెక్ట్‌కీ యాక్షన్ ప్లాన్ తయారు చేసి, దానికి అనుగుణంగా ల్యాండ్ ఎక్విజిషన్ తీసుకోడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో స్పష్టంగా చెప్పారు. ఈ రకంగా కార్యక్రమాలు తీసుకున్నాము. ప్రాజెక్టుల వారీగా సలహా కమిటీలను వేస్తున్నాము. జిల్లాల సమీక్షలు చేస్తున్నాము. ఇప్పటికే 2, 3 జిల్లాల శాసన సభ్యులతో సమావేశం అయినాము. మిగతా జిల్లాలను కూడా తీసుకుంటాము. మిగతా జిల్లాలలో కూడా ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల విషయంలో సలహా సంఘాలు ఏర్పాటు చేసి, కూలంకుషంగా చర్చించి, ప్రభుత్వ అంచనాల ప్రకారం, హామీల ప్రకారం ఈ పథకాలు త్వరగా పూర్తి చెయ్యడానికి కృత నిశ్చయంతో ఉన్నామనే మాట తెలియచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్: ఇప్పటికే చాలా సమయం అయింది. కూర్చోండి. మీటింగ్ పిలుస్తానన్నారు.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: ప్రశ్న నుంచి డీవియేట్ కాను. ముఖ్యమైన ప్రశ్న ఇది. మంత్రిగారు మాట్లాడుతూ ఫస్ట్ బ్రాంచ్ కెనాల్ ఆయకట్టు గురించి చెబుతూ కెనాల్‌ని వాటర్ ఇవ్వడానికి తయారు చేశాము, ఇంకా నీరు ఇవ్వలేదు అన్నారు. ఈ సంవత్సరం ఇస్తామన్నారు. గత సంవత్సరంలోనే పనులు పూర్తయినాయి. కండలేరు రిజర్వాయరు నుంచి చెన్నయ్‌కి మంచి నీరు పేరుతో, చంద్రగిరికి మంచి నీరు పేరుతో నాలుగున్నర టి.ఎం.సిల నీరు కండలేరు నుంచి పంప్ చేసిన మాట వాస్తవం అవునా, కాదా? అటువంటప్పుడు ఫస్ట్ బ్రాంచ్ కెనాల్‌కి 4 వేల ఎకరాలకు నీరు ఇచ్చి ఉండవలసింది కాదా? పనులు పూర్తయితే ఎందుకు ఇవ్వలేకపోయారు?

కాలువలు తయారు చేశాము, సిద్ధంగా ఉందంటే ఎట్లా? ఫస్ట్ బ్రాంచ్ కెనాల్‌కు నీరు ఇవ్వరా? 4,300 ఎకరాల కోసం స్థిరీకరించిన తరువాత కండలేరు నుంచి అసలు విడదలే చెయ్యలేదా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః రెండవ సారి కూడా చాలా స్పష్టంగా చెప్పాను. ఇరిగేషన్ పొటెన్షియల్ 90 వేల ఎకరాలకు క్రియేట్ అయింది. ఫస్ట్ బ్రాంచ్‌లో 4,950 ఎకరాలకు ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ అయింది. నీరు విడుదల చెయ్యలేదని చెప్పాను. సిల్ లెవెల్ సరిచేసి ఇచ్చే ప్రయత్నంలో ఉన్నాము. ఈ సంవత్సరం ఇచ్చే ప్రయత్నం చేస్తాము.
ఉ. 11.50

## ఆర్ అండ్ బి రోడ్లకు నిధుల కేటాయింపు

ప్రశ్న నెం. 64 (68)

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు (నందిగామ) – గౌరవ నీయులైన రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) రోడ్లు మరియు భవనాల శాఖ రోడ్లకు అధిక మొత్తాలను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే ఎంత మేరకు నిధులను సమకూరుస్తారు?
ఇ) గ్రామీణ రోడ్లను ఆర్ అండ్ బి రోడ్లకు కలిపేందుకు వీటిని ఉపయోగించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి ( శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు):**

అ) 2004-05 సంవత్సరానికి వోటు చేసిన బడ్జెట్ అందవలసి ఉంది.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్ః ఉమామహేశ్వర రావు గారూ.

( గౌ. సభ్యుడు శ్రీ డి. ఉమా మహేశ్వర రావు ప్రశ్న అడిగేందుకు నిరాకరించారు)

శ్రీ దేవినేని రాజశేఖర్(కంకిపాడు)ః అధ్యక్షా, గతంలో గ్రామీణ రోడ్ల అనుసంధానానికి, పట్టణ ప్రాంత అనుసంధానానికి ఉన్న రోడ్లను జిల్లా పరిషత్ నుంచి ఆర్ అండ్ బి తీసుకుంది. అవి చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి. గత సంవత్సరం ఆర్ అండ్ బికి కొంత బడ్జెట్ ఇచ్చారు. ఈ రోజున బడ్జెట్ ఏమీ లేదని అంటున్నారు.

ఎలాట్‌మెంట్ చేసింది గత సంవత్సరం తీసుకున్న వాటికి రిపైర్స్ చేస్తామని అంటున్నారు. వాటిని ఈ సంవత్సరం కంప్లీట్ చేస్తారా?

శ్రీ చాడా వెంకట రెడ్డి(ఇందుర్తి): అధ్యక్షా, గ్రామీణ రోడ్లు చాలా వాటిని జిల్లా పరిషత్ ద్వారా ఆర్ అండ్ బికి అనుసంధానం చేశారు. వాటికి ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయిస్తారా? ఆర్ అండ్ బికి మారిస్తే, ఎక్కువ నిధులు వస్తాయనీ, త్వరగా పూర్తి అవుతాయనే అభిప్రాయం ప్రజలలో ఉంది. ఆర్ అండ్ బి ద్వారా దానికి నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా? ఏ ఏ నియోజక వర్గాలో ఎన్ని రోడ్లు జిల్లా పరిషత్ నుంచి స్వాధీనం చేసుకున్నారనే లిస్ట్ సభకు ఇస్తారా?

శ్రీ ఇ. రాజేందర్(కమలాపూర్): మా నియోజక వర్గంలో దాదాపు రు. 5 కోట్ల వర్క్స్‌ను హ్యాండోవర్ చేశారు. మూడు సంవత్సరాలు అయినప్పటికీ కూడా పనులు మొదలు కాలేదు. జమ్మికుంట పట్టణానికి దాదాపు 10 సంవత్సరాల నుంచీ ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఫ్లయ్ ఓవర్ ప్రాజెక్ట్ శాం క్షన్ అయింది. సెంట్రల్ గవర్నమెంట్ నుంచి డబ్బు వచ్చినా, స్టేట్ గవర్నమెంట్ వాటా లేక పని కాలేదు. హుజూరాబాద్ నుంచి పరకాల 30 కి.మి రోడ్డు. 35 సంవత్సరాల నుంచీ అభివృద్ధికి నోచుకోలేదు.

మిస్టర్ స్పీకర్: ఇండివిడ్యువల్ రోడ్స్ గురించి అడుగుతుంటే జనరల్ అయిపోతుంది. స్పెసిఫిక్‌గా ప్రశ్న గురించి ఉప ప్రశ్నలు వెయ్యండి.

శ్రీ ఇ. రాజేందర్: మా నియోజక వర్గంలో రోడ్లు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. పార్ధసారధి( ఉయ్యూరు): ఉయ్యూరు నియోజక వర్గం కృష్ణా నది ఒడ్డున ఉంది. పుష్కరాల కోసం చాలా రోడ్లు వెయ్యాలని డిపార్ట్‌మెంట్‌కి పంపితే అమలు చెయ్యడం లేదు. నిధులు లేవని అంటున్నారు. పుష్కరాలు రెండు నెలలలో రాబోతున్నాయి. ఘాట్స్‌కి పోయే మెయిన్ రోడ్స్ అయినా ఆర్ అండ్ బి టేకప్ చేసి పూర్తి చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.హనుమంత రావు(మంగళగిరి): గతంలో కూడా నేను సభ్యునిగా ఉన్నాను. మా నియోజక వర్గంలో ఏ మాత్రం రోడ్ల పని జరగలేదు. ఇప్పుడయినా పని జరపాలనుకున్నప్పుడు బడ్జెట్ కేటాయింపు అయిన తరువాత వెంటనే కొంత మందికి శాంక్షన్ చేయించుకునే పరిస్థితి లేకుండా, గతంలో ఆగిపోయిన నియోజక వర్గాలను కొన్ని దృష్టిలో పెట్టుకుని వాటికి ప్రయారిటీ ఇవ్వాలని అనుకోవడం జరిగింది. రామచంద్రపాలెం, వడ్డేశ్వరం ఇంజనీరింగ్ కాలేజీ రోడ్డు అధ్వానంగా ఉంది. పది సంవత్సరాల నుంచీ ఆ రోడుప పని జరగలేదు. మంగళగిరి, రాయపూడి, ఎర్రబాలెం, ఉండవల్లి రోడ్లు చాలా బ్యాడ్ కండిషన్‌లో ఉన్నాయి. ఈ ఆర్ అండ్ బి రోడ్స్‌కి ఈ బడ్జెటులో కేటాయింపులు చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ కె. లక్ష్మయ్య నాయుడు(ఆత్మకూరు): ఆత్మకూరు నియోజక వర్గంలోని ఆర్ అండ్ బి రోడ్స్ చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. బస్సులు వచ్చే పరిస్థితి లేదు. పొదలకూరు, తిరువూరు రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. నిధులు కేటాయించి వెంటనే అభివృద్ధి చెయ్యాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. సుబ్బారెడ్డి(దర్శి): దర్శి నియోజక వర్గంలో పుల్లల చెరువు, త్రిపురాంతకం మండలాలలో గిరిజనులు రోడ్డు సదుపాయం లేక ఇబ్బంది పడుతన్నారు. పంచాయతీ రాజ్ నుంచి తీసుకుని డెవలప్ చెయ్యాలి. చీమకుర్తి నుంచి మంచికలపాడు రోడ్డు ఎద్దు బళ్లు పోవడానికి కూడా కష్టంగా ఉంది. చీమకుర్తిలో గవర్నమెంట్ తీసుకోకపోయినా, మండల ఫండ్స్‌కు పర్మిషన్ ఇస్తే చేసుకునే అవకాశముంది. పుల్లల చెరువు, త్రిపురాంతకం, దొరకొండ, కురిచేడు ప్రాంతాలలో మరీ అధ్వాన్న పరిస్థితి ఉండదు. ప్రకాశం జిల్లాలో బీద ప్రాంతము. గుర్తు చేస్తున్నాను. ఆ ప్రాంతం డెవలప్ చెయ్యాలి. రాకపోకల సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: స్పెసిఫిక్‌గా వారి నియోజక వర్గం గురించి అడిగారు. సమాచారం ఉంటే చెప్పండి. లేదా వారికి పంపండి.

శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు: నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలించి చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె. రాములు: రోడ్స్ కంటే ముఖ్యమైన విషయం లేదు. ఎక్కువ సప్లిమెంటరీలకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: రోడ్స్ గురించే చెబుతున్నారు కూర్చోండి.

శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు: జిల్లా పరిషత్ నుంచి టేకప్ చేసిన రోడ్స్ 19,500 కి.మి వాటిలో గత ప్రభుత్వం 6 వేల కి.మి పూర్తి చేసింది. ఇంకా 13 వేల కి.మిలకు పైగా చెయ్యవలసి ఉంది. వాటికి బడ్జెట్ కేటాయింపు కోసం ప్రయత్నం చేస్తున్నాము. నాబార్డ్ పాలసీలోఇప్పుడు రోడ్లు తీసేశారు. మళ్లీ ముఖ్యమంత్రిగారు రిక్వెస్ట్ చేస్తూ లెటర్ వ్రాశారు. రూరల్ ఏరియాస్‌లో టేకోవర్ చేసినవి పూర్తి చేస్తాము. హనుమంత రావుగారు అడిగారు. స్పెసిఫిక్‌గా సభ్యులు అడిగిన వాటిని పరిశీలించి ఉన్న ఎలోకేషన్స్‌ని బట్టి, త్వరలో తీసుకోవడం జరుగుతుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. దేముడు(చింతపల్లి): అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారూ మూడు, నాలుగు సప్లిమెంటరీస్ ఉంటాయి. నోట్ చేసుకుని, ప్రశ్నకు సంబంధించి ఉంటే చెప్పండి. అవకాశం ఇస్తాను కూర్చోండి.

శ్రీ డి. మల్లిఖార్జున రావు(రేపల్లె): అధ్యక్షా, రేపల్లె నియోజక వర్గంలో పుష్కరాల సందర్భంగా కృష్ణ ఒడ్డున పెల్లటూరు నుంచి పెనుమూడు రోడ్డు మార్జిన్ తక్కువ చేశారు. కాస్త అటూ, ఇటూ పోయినా పడిపోవడమవుతంది. సగం రోడ్డు డెవలప్ చేశారు. మిగతాది చెయ్యడానికి ఆర్ అండ్ బి వారు, కలెక్టర్ వచ్చి చూశారు. ప్రపోజల్స్ ఎస్టిమేట్ చేసి పంపారు. మిగతా రోడ్డు కంప్లీట్ చేస్తే బాగుంటుంది.

మ.12.00

తరువాత పులిగడ్డ–పెనుమూడి వారధి పడింది. తెనాలి రోడ్డుకు వెళ్లడానికి చాలా దగ్గర త్రోవ. 10 కి. మీ లలో వెళ్లిపోతుంది. కాబట్టి దానికి వెంటనే ఫండ్స్ వచ్చే విధంగా ఏర్పాటు చేయమని కోరుతున్నాను.

శ్రీ టి. బాలరాజు(పోలవరం ):– మా పోలవరం నియోజక వర్గంలో ఆర్ అండ్ బి రోడ్లు అధ్వాన్నంగా పాడైపోయాయి. ప్రజలు అసౌకర్యానికి గురయ్యి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్లలో బస్సులు కూడా తిరగడం లేదు.

మిస్టర్ స్పీకర్:–ఆర్ అండ్ బి డిమాండ్స్ వస్తాయి. దానిలో మాట్లాడుదురు గాని.

శ్రీ టి. బాలరాజు:– రౌతుగూడెం–రాయంపాలెం, రేపల్లెవాడ–ఇటుకల గుండు రోడ్లకు ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి. దేముడు:– స్పెసిఫిక్‌గా ఈ ప్రభుత్వ దృష్టికి తీసుకు రావలసిన అంశం ఇది. నా నియోజకు వర్గం మూడు రాష్ట్రాల మధ్య ఉంది. ఒరిస్సా, ఆంధ్ర ప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్‌లో కొంత భాగం ఉంది. చిత్రకొండ నుంచి సీలేరు రోడ్ మధ్యలో 10, 15 కి మీటర్ల రోడ్డును ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం బాగు చేయలేదు. అటు ఒరిస్సా ప్రభుత్వం చేయలేదు. ఈ ప్రభుత్వం అయినా ఆ రోడ్‌ను బాగు చేస్తారా? లేదా? రెండు జిల్లాల మధ్య ఉంది. ఇది మాజీ స్పీకర్ వై. రామకృష్ణుడు గారికి నాకు మధ్యన పంచాయతీరాజ్ రోడ్డును ఆర్ అండ్ బి వారు తీసుకున్నారు. ఇవి కూడా పెండింగ్‌లో ఉన్నాయి. ఇది కూడా పూర్తి చేస్తారా, లేదా?

శ్రీ జె. రామ్‌మోహన్ రావు:– 7 వతేదీన బడ్జెట్ ఉంది. అప్పుడు పూర్తిస్థాయిలో చర్చ జరుగుతుంది.

(తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు మినహా మిగతా అన్ని పార్టీలకు సంబంధించిన శాసన సభ్యులు తమకు కూడా అవకాశం ఇవ్వాలంటూ లేచి నిలబడినారు)

మిస్టర్ స్పీకర్:– మంత్రి గారు చెబుతున్నారు. అందరూ కూర్చోండి. డిమాండ్స్‌లో మాట్లాడుదురు గాని కూర్చోండి.

శ్రీ జె. రామ్మోహన్ రావు:– 7 వ తేదీన ఆర్ అండ్ బి బడ్జెట్‌కు సంబంధించి డిస్కషన్ ఉంది. ఆ రోజు పూర్తి స్థాయిలో చర్చించుకోవచ్చు. ఇప్పుడు స్పెసిఫిక్ క్వశ్చన్ అయితే జమ్మికుంట రోడ్డును రు.2.97 కోట్ల ఖర్చుతో కేంద్ర ప్రభుత్వ నిధులతో పనులు మొదలు పెట్టి చేయడం జరిగింది. అలాగే గ్రామీణ రోడ్లకు రు.121 కోట్లు బడ్జెటులో పొందుపరచడం జరిగింది. అలాగే పుష్కరాలకు అడిగిన రోడ్లను మొత్తం తీసి వేయలేదు. స్టార్ట్ చేసిన వర్క్స్ అన్నీ నడుస్తున్నాయి. సుమారు రు.19 కోట్ల విలువ గల పనులు జరుగుతున్నాయి. మరీ అవసరం అయితే ఇంకా ఒకటి, రెండు పనులు చేయడానికి అభ్యంతరం లేదు. అయితే పుష్కరాల పేరుతో ఎక్కువ స్థాయిలో చేయడం కంటే బడ్జెట్ ఏలకేషన్ అయిన తరువాత అవసరాన్ని బట్టి మిగిలిన రోడ్లను పూర్తి చేయడం జరుగుతుంది.

MR. SPEAKER: Question No. 65 (278) postponed at the request of the Members.

## టోల్‌గేటు రుసుమును వసూలు చేయుట

ప్రశ్న నెం. 66 (50)

శ్రీ జి. వీరశివారెడ్డి(కమలాపురం) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో టోలు గేట్లు ద్వారా వచ్చే వార్షిక ఆదాయం మొత్తం ఎంత?

ఆ) టోలు రుసుం వసూలు చేయడానికి గాను టోలు గేట్ల వద్ద భారీ సంఖ్యలో వాహనాలు నిలిచి పోవడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి ప్రజలకు అసౌకర్యం కలగడమే కాకుండా ఇంధనం వృధా అవుతున్న విషయ వాస్తవమేనా?

ఇ) వాహనాల పన్నును దామాషాలో పెంచడానికి టోలు గేట్లను మూసి వేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా?

**రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి (శ్రీజె. రామ్మోహన రావు):**

అ) అవునండీ. 2003-2004 సంవత్సరంలో టోలు ద్వారా రాష్ట్రంలో రు.1480.98 లక్షల మొత్తాన్ని వసూలు చేయడమైంది.

ఆ) అవునండీ.

ఇ) టోలు గేట్ల మూసివేత పరిశీలనలో ఉన్నది.

శ్రీ ఎ. గోవింద్ నాయక్(ఖానాపూర్):- మేము చాలా ఇబ్బందులు పడుతున్నాము. ఎమ్.ఎల్.ఏలకు కూడా టోలు గేటు ఫీజు వసూలు చేస్తున్నారు. ఎమ్.ఎల్.ఏలు అని చెప్పినా కూడా కమిటీలలో టూర్స్ చేస్తున్నప్పుడు బస్సులలో పోతుంటే వాటిని కూడా వదిలిపెట్టడం లేదు. అనేక ఇబ్బందులు పెడుతున్నారు. ఎమ్.ఎల్.ఏలకు, కమిటీతో వెళుతున్న బస్సులకు టోలు గేటు ఫీజు వసూలు చేయకుండా తీసివేయడానికి మంత్రి గారు ఆలోచన చేస్తారా?

SRI N. MANOHAR (Tenali): I would like to bring to the notice of the Government through you that most of these projects and roads were constructed almost 70 to 80 years ago. The revenue generated so far has been much more the amount spent on them. For example, the toll gate at Sangam Jagarlamudi on Tenali - Guntur Highway. In fact, review was made for collection of toll gate tax two months prior to the Elections. Several representations have been submitted to the Government requesting not to collect tax further. I request the Hon'ble Minister to review this matter.

శ్రీ పి. విశ్వరూపు:- యానాం-ఎదుర్లంక బ్రిడ్జి వద్ద టోల్ టాక్స్ వసూలు చేస్తున్నారు. అది చాలా ఎక్కువగా ఉంది. దానికి రీసెంట్‌గా గౌరవ మంత్రి గారు చొరవతో లైట్ వెహికల్స్ కోసం దానిని సగం చేశారు. ట్రాక్టర్లకు, హెవీ వెహికల్స్ కోసం అదే విధంగా దానిని కూడా సగం తగ్గించడానికి ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

శ్రీ ఎన్. సుబ్రమణ్యం:- నేషనల్ హైవే 5 మీద తమిళనాడు బోర్డరులో సూళ్లూరుపేట ఉంది. మేము సూళ్లూరు పేట నుంచి జిల్లా హెడ్‌క్వార్టర్స్ నెల్లూరుకు రావాలంటే సుమారు మూడు టోల్ గేట్స్ దాటవలసి ఉంది. బి.ఓ.టి క్రింద మలేషియా వారు ఐజెఎమ్‌ఓఆర్ రోడ్ వేయడానికి వారు టోల్ వసూలు చేసుకునే దానికి కేంద్ర ప్రభుత్వం అధికారం ఇచ్చి ఉంది. ఈ మూడు టోల్ గేట్స్ దాటాలంటే ఒక కారుకి సుమారు రు.130 లు వసూలు చేస్తున్నారు. అదే బస్‌లో వెళితే ఒక వ్యక్తికి రు.35 లతో నెల్లూరుకు చేరుతాము. దానిలో ప్రభుత్వం వారు ఏదైనా తక్కువ వసూలు చేసే దానికి ప్రయత్నం చేస్తారా? లేదా వారి ఇష్ట ప్రకారం వసూలు చేసేదానికి ప్రభుత్వం వారి నిబంధన విధించి ఉన్నారా, లేకపోతే వారికి అధికారం ఇచ్చి ఉన్నారా?

శ్రీ జె. రత్నాకర రావు(బుగ్గారం) :- కరీంనగర్‌కు లక్సెట్టిపేట పోయే రోడ్ ఉంది. 5 కి. మీటర్ల మీద అక్కడ టోల్ గేట్ రోడ్ వేశారు. రు. 10 నుంచి 15 లక్షలు ఖర్చు పెట్టారు. ఇప్పటికి ఒకటిన్నర సంవత్సరాలయింది. కానీ టోల్ గేట్ ఫీజు వసూలు చేయడం లేదు. అక్కడ కార్పొరేట్ హాస్పిటల్ ఉంది. దానిని మార్చాలనే ఉద్దేశ్యంతో ఇప్పటి వరకు పెండింగ్ ఉంది. ఇంత డబ్బు ఖర్చు పెట్టారు. దానిని స్టార్ట్ చేస్తారా? వృ ధాగా పడి ఉంది. అక్కడున్న కార్పొరేట్ హస్పిటల్‌ను తీసకుపోయి బయటకడతాము, ఆ ఖర్చు మేమే భరిస్తాము అన్నారు. ఇప్పటి వరకు డిసైడ్ కాలేదు. దానిని గురించి ఆలోచన చేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రికల్):- ఈ టోల్ గేట్‌కు సంబంధించిన కలక్షన్స్‌లో సిండికేట్స్ నడుస్తున్నాయి. ప్రభుత్వ ఖజానాకు రావలసిన డబ్బు రాకుండా పోతున్నది. అందుకోసం ఈ పద్ధతిని అవలంభించడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది తప్ప తగ్గదు. ఎందుకంటే ఇప్పటి వరకు అనేక రకాలుగా వాళ్లకు, వీళ్లకు పైరవీకారులు తయారయ్యారు. దానిని అధిగమించి ఎంత కాలం లోపల చేస్తారు? ఈ రకమైన సిస్టం మెయిన్‌టెయిన్ చేయడానికి ప్రభుత్వం ఆదాయం పెరగడానికి వీలు ఉంది. ఇది గమనిస్తున్నారా, లేదా?

శ్రీ పి. శశిధర్ రెడ్డి(మెదక్):- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని టోల్ గేట్స్ వద్ద రైతులకు సంబంధించి చెరకు గాని, ప్యాడీ గాని ఇతర కూరగాయలు గాని పండించే రైతులకు సంబంధించినట్రాక్టర్లకు, లేక డిసిఎమ్ వాహనాలకు ఏదైనా ఎక్జంప్షన్ ఇచ్చే ఆలోచన ప్రభుత్వం వద్ద ఉందా?

శ్రీ షేక్ నాజర్ వలీ(విజయవాడ - పడమర):- టోల్ గేట్ ఫీజు అనేక సంవత్సరాలుగా వసూలు చేస్తున్నారు. ప్రభుత్వంపై కంట్రాక్టర్లు సిండికేట్‌గా ఏర్పడి చాలా డబ్బు దుర్వినియోగం అవుతోంది. దీనిని ప్రభుత్వం ఆలోచించి ఈ నాడు వెహికల్స్‌ను దామాషా వేసి టాక్స్ వసూలు చేస్తే నిలుపుదలకు ఆలస్యం జరగకుండా ఉంటుంది. వాహనాలకు టైమ్ కలిసి వస్తుంది. ఆయిల్ కూడా కలిసి వస్తుంది. ట్రాఫిక్ జామ్ అయి గంటలతరబడి ఒక్కో సందర్భంలో ఆపే పరిస్థితి ఉంటున్నది.
మ.12.10

అధ్యక్షా, దీనిని ప్రభుత్వం ఆలోచించి టోల్‌టాక్స్‌ని రద్దు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారా! అని అడుగుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి(జగిత్యాల): అధ్యక్షా, సాధారణంగా నూతనంగా వంతెనలు నిర్మాణం చేపినప్పుడు దాని విలువ రాబట్టుకోడానికి టోల్‌గేట్లు ఏర్పాటుచేయడం జరుగుతుంది. రాజీవ్ రహదారి హైదరాబాద్ నుండి రామగుండానికి వెళ్లే ప్రధాన రోడ్డు పై షామీర్‌పేట వద్ద ఏర్పాటుచేయడం జరిగింది. దాదాపు దాశాబ్ధ కాలం నుండి రోడ్డు నిర్మాణానికి ఎంత వ్యయాన్ని వెచ్చించడం జరిగిందో అంత కంటే ఎక్కువ వసూలు చేయడం జరిగింది. ఈ విధంగా ప్రయాణీకులపై, వాహనాలపై అధనపు భారం వడేయడం ఎంతవరకు సమంజసం? వసూలు చేసిన మొత్తం నుండి రాజీవ్ రహదారి నాణ్యతను పెంచడానికి ఏమైనా చేస్తున్నారా? గత పది సంవత్సరాల నుండి రాజీవ్ రహదారి పై ఏవిధమైన మరమ్మత్తులు చేయకపోవడంతో ఆ రోడ్డుపై ప్రయాణం చేయడం చాలా ఇబ్బందిగా మారింది. దయచేసి వెంటనే టోల్ గేట్ ఎత్తివేయడానికి ఏర్పాటు చేయండి. రోడ్ల నిర్మాణానికి 70 కోట్లు వెచ్చిస్తే 100 కోట్లు వసూలు చేసారు. అందుకు తగిన చర్యలు చేపట్టాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ(తాడేపల్లిగూడెం): అధ్యక్షా, విజయవాడ, ఏలూరు నేషనల్ హైవే మీద హనుమాన్ జంక్షన్ దగ్గర ఒక టోల్ గేట్ ఉంది. ఏలూరు దగ్గర మరొక టోల్‌గేట్ ఉంది. ఆ రెండింటి మధ్య 18-19 కి.మి దూరం ఉంది. వెహికిల్స్ రెండు రోడ్లు దాటి వెళ్లవలసివస్తున్నందున అందరికీ ఇబ్బంది కలుగుతుంది. ఆ ఇబ్బంది లేకుండా ఉండడానికి ఒక టోల్‌గేట్‌ని ఉంచి రెండవది ఎత్తివేయాలని కోరుతున్నాను.

శ్రీ డి.జి. గోవింద రెడ్డి: అధ్యక్షా, రైతులకు ఉండేటువంటి ట్రాక్టర్ ట్రెయిలర్‌లపై టోల్ టాక్స్ తగ్గించడానికి ఏమైనా ఎగ్జెంప్షన్ చేసే అవకాశం ఉందా?

శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు: అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించినటువంటి ఉత్పత్తులు తీసుకెళ్లేటువంటి ట్రాక్టర్లకి ఎగ్జెంప్షన్ ఉంది. వాటి మీద టోల్ వసూలు చేసేది లేదు. రెండవది ఈ టోల్ విషయంలో కొంతమంది సలహాలతో మేము ఏకీభవిస్తున్నాము. వచ్చేది తక్కువ అల్లరి ఎక్కువగా ఉంది. కేవలం 14 కోట్ల రూపాయలు రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే డబ్బు. ఆదాయాల్లో బి.ఒ.టిలు కాకుండా మాఫియా బడ్జెట్లని, రింగ్ అయిపోవడాలని ఉంటున్నాయి. అక్కడ పనిచేసే ఎంప్లాయిస్ చిన్న లీగల్ లిటిగేషన్ పెట్టి సంవత్సరాల తరబడి దానిని పెండింగ్‌లో ఉంచి ప్రయివేట్ వాళ్లకు వచ్చే దానిలో సగం కూడా రాకుండా చేస్తున్నారు. ఉదాహరణకు మా ఏరియాలో రాజమండ్రి రోడ్ కం రైల్వే బ్రిడ్జిలో నేను ఎన్నో సార్లు మంత్రి గారిని డి.ఆర్.డి.సిలో విన్నవించుకున్నప్పుడు యాభై మందిని సస్పెండ్ చేసారు. పెద్ద ఎత్తున కుంభకోణం జరిగింది. అందువల్ల టోల్ వసూలు చేయకుండా ఉండేందుకోసం ముఖ్యమంత్రి గారు కూడా ఈ విషయంపై ఆలోచిస్తున్నారు. ఏ మాత్రం అవకాశం ఉన్నా టోల్ రద్దు చేసే ఆలోచనలో ఉన్నారు. అది పరిశీలన చేస్తున్నారు. వచ్చేటువంటి ఆదాయం అంతంతమాత్రం అయినప్పటికీ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండడానికి ఆలోచిస్తున్నారు. అలాగే, జీవన్ రెడ్డి గారు రాజీవ్ రహదారి మెయింటనెన్స్ విషయంలో కొన్ని సూచనలిచ్చారు. చాలా రహదారులకు వెచ్చించిన పెట్టుబడి వచ్చినా మెయింటనెన్స్ సరిగ్గా లేకపోవడం వల్ల పబ్లిక్‌లో ఒకరకమైన రియాక్షన్స్ వస్తున్నాయని దానిని పరిశీలించి, ఎంతెంత ఆదాయం వస్తుంది, ఎంతెంత ఖర్చు

జరిగిందని రేపు రాబోయే బడ్జెట్‌లో వివరించడం జరుగుతోంది. అదే విధంగా రత్నాకర్ రావు గారు కరీంనగర్ ప్రాంతంలో ఉన్నటువంటి టోల్ గురించి అడిగారు, ఒక పాలసీ ప్రకారం దీనిని చర్చిద్దామని మనవి చేస్తున్నాను. విశ్వరూప్ గారు కూడా చెప్పారు, యానం ఎదుర్లంక బ్రిడ్జ్‌లో బి.ఒ.టి సిస్టమ్ మీద అక్కడ ప్రైవేట్ వాళ్లకు పెట్టుబడి పెట్టి వాళ్లు టోల్ వసూలు చేసుకోడానికి ఒక రేట్స్ పెట్టి గవర్నమెంట్ అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. రూల్ ప్రకారం వాళ్లను చేయమనడానికి మనకు రైట్ లేదు. అయితే, అక్కడ మరొక బ్రిడ్జ్ ఒకటి కట్టే ప్రతిపాదన ఉంది కాబట్టి అది కడితే బిజినెస్ కూడా పెరుగుతుంది, టెండర్స్ కూడా పిలవడం జరిగింది. వాళ్లను కన్విన్స్ చేసి అటలీస్ట్ లైట్ వెహికల్స్ మీదైనా తగ్గించమని, కమర్షియల్‌గా తీసుకెళ్లే ట్రాక్టర్స్ మీదైనా తగ్గించమని అడిగినప్పుడు యాభై శాతం టోల్ తగ్గించారు. బిజినెస్ చేసుకోవచ్చనే ఉద్దేశ్యంతో స్పెషల్ రిక్వస్ట్ మీద తగ్గించారు తప్ప, రూల్ మాట్లాడితే వారు కోర్టుకు పోయే అవకాశం ఉంది. అలాగే మిగతా విషయాలు కూడా నోట్ చేసుకోవడం జరిగిందని, ఇండివీడ్యువల్స్‌కి వాళ్ల వాళ్ల లేఖలను, రిప్రజెంటేషన్స్‌ను తీసుకోవడం జరిగిందని, అవసరాన్ని బట్టి బాగా బ్యాడ్ కండిషన్స్‌లో ఉన్న రోడ్లను వెంటనే టేకప్ చేయడం జరుగుతుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు చెప్పిన దానిని సపోర్ట్ చేస్తున్నాను. రాష్ట్రంలో టోల్ ఎత్తివేస్తున్నామన్నారు, దానిని ఎత్తివేయడానికి నిర్ణయం తీసుకుంటున్నామన్నారు, చాలా సంతోషం. రాజీవ్ రహదారి షామీర్ పేట్, మెదక్ ఏరియాలో ఉంది. అక్కడ డబ్బులు ఎక్కువ వసూలయ్యాయన్నారు. అది తీసివేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావు: అధ్యక్షా, ఏడవ తారీకు సమావేశంలో మనం పూర్తి స్థాయిలో చర్చించిన అనంతరం, తగిన సూచనలన్నీ తీసుకొన్న తరువాత డెసిషన్ తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

## మిల్లర్ల నుండి గ్రామీణాభివృద్ధి పన్నును వసూలు చేయుట

LAQ No. 67 (285)

Sri D.L.Ravindra Reddy(Mydukuru), Sri Duddilla Sridhar Babu(Montheni), Sri Gurunath Reddy(kodangal), Sri Samineni Udayabhanu(Jaggayyapet), Smt. Gummadi Kuthuhalamma (Vepanjeri) - Will the Miniter for Commercial Taxes be pleased to state

a) Whether it is a fact that the Commercial Tax Department have collected only Rs.210 crores instead of Rs.260 crores from the millers as Rural Development Tax during the year 2000- 2001; and

b) If so, the action taken by the Government in this regard?

MINISTER FOR COMMERCIAL TAXES(SRI KONATHALA RAMAKRISHNA ):

a) No sir. As against the demand of 268.88 crores raised, an amount of Rs.236 crores has been collected from the millers during 2000-2001.

b) Government is taking every action for recovery of collectable demands.

శ్రీ టి. రామా రెడ్డి (అనపర్తి): అధ్యక్షా, వాణిజ్య పన్నుల్లో వసూలు చేసే సెస్‌ని గ్రామీణాభివృద్ధికి ఖర్చు పెట్టాలని ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా వాళ్లు చెప్పడం జరిగింది. వసూలు చేసిన సొమ్ము ఏ అకౌంట్‌కి వెళ్తుంది, ఏ విధంగా ఖర్చు పెడుతున్నారని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, ఆర్.డి సెస్ అనేది మొదట 1995లో యాక్ట్ 11 ప్రకారంగా రావడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేయాలని దీని ముఖ్య ఉద్దేశ్యం. ఈ ఫండ్స్‌ని ఖర్చుపెట్టడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కాని, కమిటీ ద్వారా ఫండ్స్ ఖర్చు పెట్టడం జరగడం లేదు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వివిధ శాఖల ద్వారా ఏ ఉద్దేశంతో ఖర్చుపెట్టారో, అది బడ్జెట్ అలకేషన్ ద్వారా ఖర్చు పెట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.
మ.12.20

## రైతులకు నష్టపరిహారం చెల్లించుట

ప్రశ్న నెం. 68(196)

సర్వశ్రీ కె. ప్రతాపరెడ్డి(చేర్యాల), శ్రీ జి. ముకుందరెడ్డి (పెదపల్లి)– గౌ. రెవిన్యూ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) ప్రకృతి వైపరీత్యాల కాలంలో తమ పంటలను, ఇతర ఆస్థులను నష్టపోయిన రైతులకు ఇచ్చే నష్టపరిహారాన్ని పెంచేందుకు ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉందా?
(ఆ)అయితే అందుకు సంబంధించిన వివరాలేమిటి?

**రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):**

(అ) ప్రకృతి వైపరీత్యం వల్ల 50 శాతం, ఆ పైబడి పంటను నష్టపోయిన వారికి ఇచ్చే వ్యవసాయ ఇన్‌పుట్ సబ్సిడీని ఇటీవలే 2003 డిసెంబరులో పెంచడమయింది.
(ఆ) వివరాలను ఈ దిగువ పట్టీలో ఇవ్వబడ్డాయి.

(పట్టికను సభ ముందు ఉంచడమయింది)

శ్రీ కె. ప్రతాపరెడ్డి ; అధ్యక్షా, మన రాష్ట్రంలో ఈనాడు అన్ని కులాల వారిని కలుపుకుని దాదాపు 70 శాతం మంది ప్రజలు వ్యవసాయమే వృత్తిగా చేపట్టి జీవిస్తున్నారు. అయితే సరైన సమయంలో వర్షాలు లేక సాగు నీరు లేక రైతులు కష్టాలు పడుతున్నారు. ముఖ్యంగా తెలంగాణా రైతులు సాగు నీరు లేక చాలా దీనావస్థలో ఉన్నారు. పంట వేసేటప్పుడు నీరు ఉండి, పంట ఎదిగేటప్పుడు నీరు లభ్యం కాక చాలా వరకు పంటను నష్టపోవడం జరుగుతున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు పదవీ బాధ్యతలు తీసుకొన్న వెంటనే వారు చేసిన వాగ్దానాల ప్రకారం రైతులను ఆదుకోవడానికిగాను కరెంట్ బకాయిలు మాఫీ చేసినందుకు, ఉచిత విద్యుత్‌కు ఆదేశాలు జారీ చేసినందుకు వారికి తెలంగాణా ప్రజల తరఫున మేము ధన్యవాదాలు తెలియచేస్తున్నాము.

ఎవరైనా పెట్టుబడి పెట్టే ముందు దాని వల్ల ఎంత ఆదాయం వస్తుంది అని లెక్కలు వేసుకుంటాము. వ్యవసాయ రంగంలో తప్ప, మిగతా ఏ రంగంలో అయినా పెట్టిన పెట్టుబడికి కొంత అటో ఇటో ఆదాయం లభిస్తుంది. కాని వ్యవసాయ రంగంలో ఏ మాత్రం నిర్దిష్టమైన ఆదాయం లభించడం లేదు. దాని వల్ల రైతులు నష్టపోతున్నారు. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు చాల పంట నష్టం జరుగుతున్నది. మన రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో కాని, తెలంగాణా ప్రాంతంలో కాని వరినే ఎక్కువగా పండిస్తుంటారు. దాని మీద చాలా మంది రైతులు ఆధారపడ్డారు. ముఖ్యంగా ఫ్లడ్స్, వడగళ్ల వాన వచ్చినపుడు రైతులకు చాలా నష్టం జరుగుతున్నది. వరి, జొన్న పంటలకు ఎకరానికి మూడు నుండి నాలుగు వేల రూ.ల వరకు పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది. అంత పెట్టుబడి లేక, వడ్డీకి రైతులు అప్పు తీసుకుని వచ్చి పెట్టుబడి పెడితే, కనీసం పది వేల రూ.లు అయినా లభ్యమవుతుందని రైతులు పంటలు సాగు చేస్తున్నారు. అయితే ప్రకృతి వైపరీత్యాల వల్ల ఆ పది వేల రూ.ల లాభం రావడం లేదు. అయితే ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోతే ఎకరానికి 500 రూ.లు మాత్రమే నష్టపరిహారం ఇస్తున్నది. ఆ రూ.500 లు పాడైన పంటను కోయడానికి కావలసిన కూలీకి కూడా సరిపోవడం లేదు. నష్టం అంచనా వేసి, నష్టపరిహారం ప్రకటించాక, దానిని తీసుకోవడానికి పేద రైతులు అధికారుల చుట్టూ, ఆఫీసుల చుట్టూ తిరగడానికి కూడా ఆ రూ.500 సరిపోవడం లేదు. దాంతో రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. మా చెర్యాల నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాల్లో అంటే గత ప్రభుత్వ పరిపాలనలో దాదాపు 60 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్న విషయం మనందరికీ తెలిసిందే. గత తొమ్మిది సంవత్సరాల్లో ........

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న అడగండి.

శ్రీ కె. ప్రతాపరెడ్డి : రైతు వ్యతిరేక ప్రభుత్వం అయిన గత ప్రభుత్వం రెండు, మూడు సంవత్సరాల కిందట వరి, మొక్కజొన్న ఇతర తోటలకు ఈ 500 రూ.ల నష్టపరిహారాన్ని నిర్ణయించింది. ఇది చాలా అన్యాయం . కాబట్టి దీనిని కనీసం అయిదు రెట్లుకు అయినా పెంచాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నష్టపరిహారం ఇచ్చి రైతులను మనం సంతృప్తిపరచినంత మాత్రాన సరిపోదు. మనం పంటల బీమా పథకం అమలు చేస్తున్నామని అంటున్నాము. అసలు ఈ పథకం ఎక్కడికి పోతున్నది? ఈ పథకాన్ని కనుక సక్రమంగా అమలు జరిపితే రైతులు ప్రభుత్వం చెల్లించే ఈ స్వల్ప నష్టపరిహారం మీద ఆధారపడవలసిన అవసరం ఉండదు. కాబట్టి పంటల బీమా పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని కోరుతున్నాను. మూడవది, రైతులకు అనేక రకాలుగా అన్యాయం జరుగుతున్నది. క్రాప్ లోన్ కొరకు రైతులు బ్యాంకుల దగ్గరకు పోతే, క్రాప్ లోన్ ఇచ్చేటప్పుడు అందులో నుండి కొంత అమౌంట్‌ను ఇన్స్యూరెన్స్ ప్రీమియం కింద

బ్యాంకు అధికారులు పట్టుకొంటున్నారు. అయితే ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినపుడు ఆ బ్యాంకులు కాని, ప్రభుత్వాలు కాని ఆదుకోవడం లేదు. అటువంటప్పుడు ఆ ప్రీమియం ఎందుకు పట్టుకుంటున్నారు?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : నష్టపరిహారం చాలా కొద్దిగా ఉన్న విషయం వరకు గౌరవ సభ్యులు చెప్పిన అభిప్రాయంతో నేను అంగీకరిస్తాను. అయితే నేచరల్ కెలామిటీస్ వచ్చినపుడు ఇచ్చే నష్టపరిహారం అనేది, నష్టపరిహారం అన్నప్పటికీ కూడా కేవలం ఇన్‌పుట్స్ సబ్సిడీగానే ఇచ్చి కొంత సహకరించే కార్యక్రమం జరుగుతున్నది. రైతులకు నష్టపరిహారం పెంచితే ఈ సభలోని సభ్యులు కాని ప్రభుత్వం కాని ఎవరూ కాదనరు. కాని ఈ రాష్ట్రంలో భారీ ఎత్తున వరి సాగవుతుంది. అంత భారీ ఎత్తున నష్టపరిహారం చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు సరిపోకపోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండే ఆ నష్టపరిహారం చెల్లించాలి. కేంద్ర ప్రభుత్వం సబ్సిడైజ్ చేయదు. అంచేత ఈ విషయాలన్నీ పరిశీలిద్దాం. రైతాంగానికి అవసరమైన సహాయం అందించడానికి సూచనలు చేయమని ప్రభుత్వం ఒక క్యాబినెట్ సబ్ కమిటీని అపాయింట్ చేసింది. అది అనేక విషయాలను పరిశీలిస్తుంది. అన్ని వివరాలు ప్రభుత్వం ముందుకు వస్తాయి. మీరు చెప్పిన విషయాలన్నీ వాస్తవాలు.

ఇన్‌స్యూరెన్స్‌కు సంబంధించి ఈ రోజు ప్రధాన మంత్రి ముందు కూడా అన్ని పార్టీల డెలిగేషన్ వెళ్లి చెప్పడం జరుగుతుంది. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలని, ప్రీమియం తగ్గించాలని, ఇన్‌స్యూరెన్స్ క్లెయిమ్స్‌ను వెంటనే సెటిల్ చేసే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా చీఫ్ మినిస్టర్‌తో సహా ఈ సభలోని అన్ని పార్టీల వారు ఈ రోజు ప్రధానమంత్రిని కలుసుకుని విజ్ఞప్తి చేయబోతున్నారు. ప్రభుత్వం తాను చేయవలసిన ప్రయత్నాలన్నింటిని చాలా సిన్సియర్‌గా ఒక్కొక్కటి చేస్తూ, రైతులకు సాధ్యమైనటువంటి సహాయం చేయడానికి ముందుకు వస్తుంది. మీరు చెప్పిన అంశాలన్నింటిని సరైన సమయంలో పరిశీలన చేస్తామని తెలియచేసుకుంటున్నాను.

శ్రీ కె. ప్రతాపరెడ్డి : అధ్యక్షా, ఇన్‌స్యూరెన్స్ ప్రీమియం కింద కొంత అమౌంట్‌ను వారు పట్టుకుంటున్నారు. నష్టపోయిన రైతులందరికీ క్రాప్ ఇన్‌స్యూరెన్స్‌ను అప్లయ్ చేయాలి. అది చేయడం లేదు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు, ఇన్‌స్యూరెన్స్ స్కీమ్ కింద లాభం కలుగచేయండని రైతులు అడిగితే, ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదు కాబట్టి మేము ఇవ్వలేకపోతున్నామన్నారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా ఆ విధంగా చేసినట్లయితే , దానిని మా దృష్టికి తీసుకొని వస్తే, దానిని పరిశీలించవలసిందిగా సంబంధిత అధికారులకు, ఇన్‌స్టిట్యూషన్స్‌ను కోరడం, ఆదేశించడం జరుగుతుంది.

## నెల్లూరు జిల్లాలో హెల్త్ అసిస్టెంట్ల ఉద్యోగ ఖాళీలు

ప్రశ్న నెం. 69(145)

సర్వశ్రీ ఎ.వివేకానందరెడ్డి, ఎ.ప్రభాకర రెడ్డి, పి.శ్రీనివాసులు రెడ్డి, ఎ.రామనారాయణ రెడ్డి, ఎం .వెంకటరమణ – గౌ. ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) రాష్ట్రంలోని హెల్త్ అసిస్టెంట్లు, ల్యాబ్  అసిస్టెంట్లు, ఫార్మాసిస్టుల ఖాళీ పదవులను కాంట్రాక్టు ప్రాతిపదికపై భర్తీ చేస్తున్న విషయం వాస్తవమేనా?
(ఆ)అయితే, నెల్లూరు జిల్లాలో  పై పదవులు ఖాళీలు ఎన్ని ఉన్నాయి?

**ముఖ్యమంత్రి తరఫున ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ కె.రోశయ్య ):**

(అ) అవునండీ.  ల్యాబ్ అసిస్టెంట్ల ఖాళీలు మినహా, ఖాళీగా ఉన్న హెల్త్ అసిస్టెంట్లు, ఫార్మాసిస్టుల పదవులను కాంట్రాక్టు ప్రాతిపదికపై  భర్తీ  చేయడమవుతున్నది.
(ఆ) కేటగిరీ వారీగా ఖాళీల సంఖ్య ఈ క్రింది విధంగా ఉన్నాయి :-

| | | |
|---|---|---|
| హెల్త్ అసిస్టెంట్లు | -- | 51 పదవులు |
| ల్యాబ్ అసిస్టెంట్లు | -- | ఏమీ లేవు |
| ఫార్మాసిస్టులు | -- | ఏమీ లేవు |

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, మా నెల్లూరు జిల్లాలో టోటల్‌గా 549 మంది ఎ.ఎన్.ఎమ్‌లు ఉండాలి. కాని 542 మంది మాత్రమే పనిచేస్తున్నారు.  ల్యాబ్ టెక్నీషన్  క్యాటగిరిలో 16 వేకన్సీలున్నాయి.  అలాగే హెల్త్ అసిస్టెంటు క్యాటగిరిలో 51 ఖాళీలున్నాయి.  వీటి  నియామకంలో  చాలా అవినీతి  జరుగుతున్నది.  దీని మీద ప్రభుత్వం ఏమైన చర్య తీసుకుంటున్నదా అని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.  ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

గ్రామాల్లో ఎ.ఎన్.ఎం.లు తిరుగుతూ   టి.బి., ఫ్యామిలీ ప్లానింగ్, జనన మరణాల రిజిస్ట్రేషన్  మొదలైన విషయాల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకొని రావలసిన అవసరం ఉంది.  అయితే చాలా మంది ఎ.ఎన్.ఎం. లు గ్రామాలకు పోకుండా, వారి యొక్క బాధ్యతలను అంగన్‌వాడీ టీచర్లకు అప్పజెప్పి, వారు హెడ్ క్వార్టర్స్‌ల్లోనే ఉంటూ ప్రతి నెలా మొదటి తారీఖు నాడు ప్రభుత్వం నుండి చాల ఎక్కువ మొత్తంలో జీతాలు మాత్రం తీసుకుంటూ ఉన్నారు.  అదే విధంగా తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను--జిల్లాల్లో ఉండే డి.ఎం .హెచ్.ఓ.లకు ఫండ్స్  ఇవ్వడం లేదు.  టి.ఎ. బిల్స్ ఇవ్వడం లేదు.  దీని వల్ల హాస్పిటల్స్ యొక్క నిర్వహణలో చాలా లోపాలు చోటు చేసుకుంటున్నాయి.
మ. 12.30

హాస్పిటల్సులో నిర్వహణ సమస్యగా ఉంది. అర్బన్ హాస్పిటల్సులో డాక్టర్సుకు జీపులు లేవు.  వసతులు లేవు.  జిల్లాలలో పిహెచ్‌సి లలో అవసరమైన మందులు  లేవు.  కాన్పులకు సరైన వసతులు లేవు.  5 వేల మంది జనాభా ఉన్న జనాభా ఉన్న సెంటర్సులో పిహెచ్‌సి లను ఏర్పాటు చేయాలి.  ఆ విధంగా ఏర్పాటు చేస్తారా? వాటిల్లో సరైన పరికరాలున్నాయా?  తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. ఆక్కడ ఏడు రకాల వ్యాధులున్నాయి.  తట్టు, టి.బి., పోలియో, మలేరియా, అమ్మవారు, హెపటైటిస్ వంటివి ఉన్నాయి.  గర్భిణీలకు అవసరమైన హెల్త్ ఎడ్యుకేషనును నిర్వహించాలి.  కాని పిహెచ్‌సిలలో ఇది నిర్వహించడం లేదు.  మంత్రి గారిని కోరేది, ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుని, జిల్లాలలో ఖాళీలను ఎప్పటి లోగా భర్తీ చేస్తారో తెలియజేయాలి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఎ.ఎన్.ఎం. లకు సంబంధించిన సమాచారం నా వద్ద లేదు. హెల్త్ అసిస్టెంట్స్‌కి సంబంధించిన సమాచారం స్పష్టంగా ఉంది. 51 ఖాళీలు ఉన్న మాట వాస్తవం. వీటిని ఫిలప్ చేయడానికి వీలు లేని పరిస్థితి ఉంది. దీనికి ఒక జీవో జారీ చేయడం జరిగింది. తేది 26.12.03న జీవో ఆర్టీ నెం. 1046, హెల్త్, మెడికల్, ఫ్యామిలీ వెల్ఫేర్ ( జె.2) డిపార్టుమెంట్ నుంచి జీవో జారీ చేయడం జరిగింది. దీనికి గల కారణాలు – తేది 11.8.02న హెల్త్ అసిస్టెంట్స్‌ను కాంట్రాక్టు బేసిస్‌లో నియామకం కావడానికి పెట్టిన టెస్టులో అనేకమంది సరైన సర్టిఫికెట్సు కాకుండా దొంగ సర్టిఫికెట్సు తీసుకువచ్చారని, క్వాలిఫై కాకుండానే పరీక్షలు రాశారని ప్రభుత్వానికి ఆరోపణలు రావడంతో సెలక్షనును కేన్సిల్ చేయడం జరిగింది. అయితే సబ్‌సీక్వెంటుగా ఎగ్రీవ్డ్ పార్టీస్ హైకోర్టు నుంచి ఎపాయింట్ చేయాలని ఇంటెరిమ్ ఆర్డరు తెచ్చారు. గవర్నమెంటు ఇనిస్టిట్యూషన్సు నుంచి ఎవరైతే క్వాలిఫై అయ్యారో వాళ్లను చేయమన్నారు. సబ్‌సీక్వెంటుగా ఇంటెరిమ్ ఆర్డరు కాకుండా ఫైనల్ ఆర్డరులో వాళ్ల నందరనూ తీసుకోవాలని అన్నారు. అంటే, ప్రైవేటు ఇనిస్టిట్యూషన్సులో బోగస్ సర్టిఫికెట్సు పెట్టి క్వాలిఫై అయిన వాళ్లను కూడా తీసుకోవాలన్నారు. ప్రభుత్వం సుప్రీం కోర్టులో ఎస్ఎల్‌పి వేయడం జరిగింది. అక్కడ ఎస్ఎల్‌పి పెండింగులో ఉన్న కారణంగా తేది 26.12.03 న ఆ వేకెన్సీలను ఫిలప్ చేయకుండా ఆర్డర్సు ఇవ్వడం జరిగింది. నెల్లూరు జిల్లాలోనే కాక, మిగతా జిల్లాలలో కూడా ఖాళీగా ఉన్న అనేక హెల్త్ అసిస్టెంట్సు పోస్టుల నన్నింటినీ ఫిలప్ చేయడానికి సుప్రీం కోర్టులో ఎస్ఎల్‌పి పెండింగు ఉంది కాబట్టి సాధ్యమైనంత త్వరలో పునర్విచారణ చేసి, పరిశీలిస్తాము. హాస్పిటల్సులో సరైన మందులు లేకపోవడం, హెల్త్ అసిస్టెంట్సు ఉన్నప్పటికీ, ఫార్మసిస్టులు ఉన్నప్పటికీ పని చేయకపోవడం, డాక్టర్సు ఎపాయింట్ అయినప్పటికీ హాజరు కాకపోవడం, హెడ్ క్వార్టర్సులో లేకపోవడం వంటి అనేక రుగ్మతలు ఉన్న మాట వాస్తవం. వీటిని ఓవర్‌నైట్ సరి చేయలేము. గౌరవ సభ్యులకు మనవి చేసేది, మీరు కూడా మీ ఏరియాలలో ఉన్న హాస్పిటల్సులో ఎటెన్షన్ పే చేస్తే, పరిస్థితులు కొంచెం అయినా సర్దుబాటు అవుతాయి. లెజిస్లేటర్సు హాస్పిటల్సు విజిట్ చేస్తే ఎవరున్నారో, ఎవరు లేరో, ఉన్న పరికరాలు ఏ మేరకు వాడుతున్నారో, మందుల పరిస్థితి ఏమిటో, రోగులను ఎట్లా ట్రీట్ చేస్తున్నారో పరిశీలించవచ్చు. మనకు ఎడ్వయిజరీ కమిటీస్ కూడా ఉన్నాయి. పరిస్థితులు బాగా ఉన్నాయని నేను బుకాయించడం లేదు. బాగా లేవు. ఇంకా మెరుగుపరచుకోవాలి. దానికి మీ వంతు కర్తవ్యం మీరు నిర్వహించాలని కోరుతున్నాను.

## పేద వారికి ఇళ్ల స్థలాల కేటాయింపు

ప్రశ్న నెం. 70 (215)

సర్వశ్రీ పాటూరు రామయ్య(గిద్దలూరు), నోముల నరసింహయ్య, తమ్మినేని వీరభద్రం(ఖమ్మం), కొలక లక్ష్మణమూర్తి(నాగూరు), మస్కు నరసింహ(ఇబ్రహీంపట్నం), ఎం. అబ్దుల్ గఫూర్(కర్నూలు), సున్నం రాజయ్య(భద్రాచలం), కట్టా వెంకట నర్సయ్య(మధిర), జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ)–

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో అర్హత కలిగిన అనేకమంది వ్యక్తులు ఇంకా ఇళ్ల స్థలాలను పొందవలసి ఉన్న విషయం వాస్తవమేనా?

బి. అయితే, అర్హత గల పేద వారికి ఇళ్ల స్థలాలను కేటాయించేందుకు ఇప్పటికే తీసుకున్న చర్య, తీసుకోవాలని ప్రతిపాదించిన చర్య ఏమిటి?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్) :

ఎ. అవునండీ. 2,52,289 అర్హత గల దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి.
బి. 2004-2005 సంవత్సరంలో బలహీన వర్గాల వారికి 2 లక్షల ఇళ్ల స్థలాలను కేటాయించాలని ప్రతిపాదించడ మయింది.

శ్రీ పి. రామయ్య : అధ్యక్షా, పట్టణ ప్రాంతాలలో, గ్రామీణ ప్రాంతాలలో ఉండే పేదలకు సంబంధించిన చాలా ముఖ్యమైన సమస్య ఇది. ఇది ఒక సప్లిమెంటరీ అంటే ఎట్లా? చాలా ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టవలసి ఉంది. అవకాశం ఇస్తే అడుగుతాను.

మంత్రి గారు ఈ సంవత్సరంలో చేపట్టబోయేవి 4,52,289 ఇళ్లు కేటాయిస్తా మన్నారు. పట్టణ ప్రాంతాలలో ఎంత మందికి ఇస్తారు? గ్రామీణ ప్రాంతాలలో ఎంతమందికి ఇస్తారు?

మిస్టర్ స్పీకర్ : మంత్రి గారు చెప్పినది ఇళ్ల స్థలాల గురించి కదండీ.

శ్రీ పి. రామయ్య : ఇళ్ల స్థలాలనే అంటున్నాను. ఇందులో ప్రభుత్వ భూమి ఎంత ఉంటుంది? ప్రభుత్వం ఎక్వయిర్ చేసి, ఇవ్వాల్సిన భూమి ఎంత ఉంటుంది? ఇక్కడ ఇబ్బంది ఏమిటంటే, చాలా కాలం నుంచి ఇది వస్తోంది. కోర్టులలో చాలా ఉంటున్నాయి. ఎక్వయిర్ చేసే భూమికి ప్రభుత్వం ఇచ్చే రేటుకి, భూమి యజమాని చెప్పే మార్కెట్ రేటుకి చాలా తేడా ఉంటోంది. ఆ తేడాను ఎట్లా భర్తీ చేస్తారు? ఆ విధంగా ఇళ్ల స్థలాలు తీసుకుంటారా లేదా? లేక ఆపేస్తారా? రాష్ట్రంలో దేవాలయ భూములున్నాయి. అవసరమైన చోట దేవాలయ భూములు ఇవ్వవచ్చును. ఇటువంటి ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందా? ఇప్పటికే పేదలు నివాసం ఉండే ప్రభుత్వ భూములు ఉన్నాయి. వాటికి పట్టాలు ఇవ్వవచ్చును. కాని ఇవ్వడం లేదు. అవి అట్లాగే కొనసాగుతున్నాయి. వాటికి పట్టాలు ఇస్తారా?

తదుపరి, నగరాలలో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. భయంకరంగా ఉంది. మన నగరం చూస్తే, అద్దె ఇళ్లల్లో, మురికి వాడలలో నివసించే వారున్నారు. గుడిసెలు కూడా లేని వాళ్లున్నారు. వాళ్ల పరిస్థితిని ప్రభుత్వం చాలా దయతో చూడాల్సిన అవసరం ఉంది. అయినప్పటికీ ఇటువంటివారికి ఇళ్ల స్థలాలను ఇవ్వాలని జీవో 515 ఉన్నప్పటికీ ఆ జీవోని ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదు. ఉదాహరణకు, మన నగరంలో అంబర్‌పేటలో బతుకమ్మకుంట సర్వే నెం. 563, 563-1లో మిగులు భూమి ఉంది. అక్కడ 25 సంవత్సరాల నుంచి పేదలు గుడిసెలు వేసుకుని కాపురం ఉంటున్నారు. మొన్న జనవరిలో కార్పొరేషను వాళ్లు, పోలీసులు 400 మంది వచ్చి ఉన్నపాటున విరుచుకు పడి, పేదల గుడిసెలను బుల్డోజర్సు పెట్టి తొలగించారు. ఉన్న గుడిసెలను కాల్చేశారు. ఒక వృద్ధుడు చనిపోయాడు. కాని ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు కూర్చుంది కాని, విచారణ చేయలేదు. యాక్షను తీసుకోలేదు. ఈ పద్ధతులలో ఇళ్ల స్థలాలను పేదలకు ఎట్లా ఇస్తారు? 515 జీవో ప్రకారం పట్టణాలలో ఇళ్ల స్థలాలను సక్రమంగా ఇస్తారా లేదా? బతుకమ్మకుంటలో గుడిసెలను తొలగించేరు. దానికి ఎటువంటి రెమిడీ ఇస్తారు?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినటువంటి మొదటి ప్రశ్న – పట్టణాలలో ఎంతమంది అర్హత కలిగిన వారిని తీసుకుంటారు? గ్రామీణ ప్రాంతాలలో ఎంతమందిని తీసుకుంటారు అని వారు అడగటం జరిగింది.

మ 12.. 40

నా దగ్గర జిల్లాల వారీగా పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్ల వివరాలు ఉన్నాయి . శ్రీకాకుళంలో 100, విజయనగరంలో 3639 ఈ విధంగా 23 జిల్లాల్లో 2 లక్షల 23 వేల 289 అర్బన్, గ్రామీణ ప్రాంతాలకు కలిపి పెండింగ్‌లో ఉన్నాయి . ఈ సంవత్సరం రెండు లక్షల మంది లబ్ధిదారులకు ఇండ్లస్థలాలు ఇవ్వాలని అనుకున్నాము . దానికి కావలసిన నిధులు కేటాయించడం జరుగుతుంది . ఇందులో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నుండి జిల్లాలవారీగా ఎంతమందికి ఇవ్వాలనేది టార్గెట్ ఫిక్స్ చేసి పంపుతాము . భూ సేకరణ రెవిన్యూ డిపార్ట్మెంట్ ఆర్‌డివో చేస్తారు . అవసరాలను బట్టి వచ్చిన దరఖాస్తులను బట్టి నిధులు దృష్టిలో పెట్టుకుని టేకప్ చేస్తారు . పట్టణ ప్రాంతాలకు, గ్రామీణ ప్రాంతాలకు అని విభజించకుండా పెండింగ్ దరఖాస్తులను దృష్టిలో పెట్టుకుని సేకరించడం జరుగుతుంది . బతుకమ్మకుంట విషయం చెప్పడం జరిగింది . దానిని రెవిన్యూ డిపార్ట్‌మెంట్ పరిశీలించి తగుచర్యలు తీసుకుంటారు . కోర్టులో పెండింగ్‌లో వుండి రేటు ఎక్కువగా వున్న భూములను ఏ రకంగా తీసుకుంటారు అన్నారు . గత సంవత్సరం ప్రభుత్వం 122 జివో జారీచేశారు . ప్రభుత్వం, రైతు చెప్పిన భూమి రేటు దృష్టిలో పెట్టుకుని వారికి కూడా నష్టం వాటిల్లని విధంగా నెగోషియేట్ చేసి తద్వారా ఎటువంటి ఇబ్బందులు కలుగని విధంగా సేకరించడం జరుగుతుంది . సేకరించిన భూములకు పేమెంట్ చేయడానికి రు 6 కోట్ల 72 లక్షలు కావలసి ఉంది . దీనిని పరిశీలించి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము . దీనిపై ఎటువంటి ఇబ్బంది ఉండదు . దయచేసి గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి .

శ్రీ పి రామయ్య : అధ్యక్షా, ఈ ఆర్థికసంవత్సరంలో ఇది చేయగలుగుతామా అనే టైం బౌండ్ లేకపోతే పేదలకు ఇండ్లస్థలాలు వస్తాయి అనేది కల్ల . మనకు ఆ అనుభవం ఉంది . చాలాసంవత్సరాల నుండి అనుకుంటున్నాము . అనేక ఇండ్ల స్థలాల సమస్య కోర్టులో ఉంది . కాబట్టి దీనికి టైం బౌండ్ పెట్టుకోండి . నగరంలో నాలుగువేల ఎకరాల భూమి అన్యాక్రాంతం అయింది . ఎవరు చేశారు ఎట్లా చేశారు అనేది కాదు దీనిపై ప్రభుత్వం ఏమి చేస్తుంది అనేది మంత్రిగారు చెప్పాలి . బతకమ్మ కుంటలో నివాసాలు తొలగించబడిన వాళ్లకు మీరు షెల్టరు ఇస్తారా ? ఏ విధంగా ఇస్తారు ? ప్రభుత్వం చెప్పాలి .

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ : భూ సేకరణలో జాప్యం జరుగుతున్నది, కోర్టులకు వెళుతున్నారు . ఇటువంటి ఇబ్బందుల వలన లబ్ధిదారులకు అనుకున్న సమయంలో ఇండ్లస్థలాలు ఇవ్వలేకపోతున్నారు, ఇబ్బంది జరుగుతుంది అని ప్రత్యేకమైన జివో ఇవ్వడం జరిగింది . అది మార్చి 31 తో ల్యాప్స్ అయింది . దానిని పునరుద్ధరిస్తున్నాము . తద్వారా లబ్ధిదారులకు అనుకున్న సమయంలో ఇవ్వగలుగుతామనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉంది . ఇకముందు ఇటువంటివి జరుగకుండా చూస్తాము . కోర్టు కేసులు పెండింగ్‌లో వున్న వాటిని సత్వరం పరిష్కారం చేసి లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము . ఇది సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించిన అంశం కాదు . వేరే ఫాంలో వస్తే జవాబు చెప్పడానికి అవకాశం ఉంటుంది .

శ్రీ పి రామయ్య ః  సార్, ఇప్పుడు జివో ల్యాప్స్ అవుతుంది కాబట్టి పునరుద్ధరిస్తామని  చెప్పారు . ఇంతకుముందు  ఉన్న ప్రభుత్వం 10 లక్షల మందికి ఇస్తామని చెప్పారు .  ఎన్ని లక్షల మందికి ఇచ్చారో, మీదగ్గర లెక్కలు ఉన్నాయి . మీరే చూచి  చెప్పవచ్చు .  అది వేరే విషయం .   ఈ జివో ప్రకారం నగరంలో ఎంతమంది పేదలకు మీరు ఇండ్లస్థలాలు పంపిణీ చేస్తున్నారు ?

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ ః వారు అడిగిన ప్రశ్న వేరు  ఇక్కడ అడిగేది వేరు .  ఇప్పుడు అడుగుతున్న వివరాలు ప్రస్తుతం నా దగ్గర లేవు .  వేరే ఫాంలో వస్తే తప్పకుండా  సమాచారం చెబుతాను .

MR. SPEAKER: You can get the information and pass it on to the member.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## తాళ్లపాకను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుటకు సమ్యగ్దృష్టి ప్రణాళిక

**S.N.Q.No.70 - A(81-K)**

Smt. Konduru Prabhavathamma, Sri Nandyala Varadarajulu Reddy(Proddutur), Sri Ahmadulla Mohammad Syed (Kadapa) and Smt. G.Kutuhalamma - wiil the minister for Tourism and Sugar be pleased to state:

a) whether there is any proposal to develop Thallapaka, the birth-place of Sri Annamacharya as Tourist Centre, and
b) if so, the details thereof?

**MINISTER FOR YOUTH ADVANCEMENT, TOURISM & CULTURE(DR, J.GEETHA REDDY):**

a) Yes, Sir. The District Collector has forwarded a comprehensive proposal for development of Cuddapah District including Thallapaka.
b) The proposal is to develop village temples, Conference Hall, remodelling of Annamayya Dhyan Mandir, Annamayya Park etc., at a cost of Rs.2 crores with Tirumala Tirupathi Devasthanam funds. The proposal is under examination.

శ్రీమతి కె ప్రభావతమ్మ ః  అధ్యక్షా,  అన్నమాచార్యుల వారు  వేంకటేశ్వరుల మీద దాదాపు 32 వేల కీర్తనలు రాశారు .  ఆయనకు  ఉన్న ఆస్థులు, అగ్రహారాలు, పాత కాలంలో మీకు కూడా తెలుసు . బ్రాహ్మణులకు  అగ్రహారాలు దానం ఇస్తారు .  అవన్నీ తిరుమల తిరుపతి దేవస్థానానికి అంకితం చేశారు . టిటిడి ద్వారా మాకు  ఒక స్కూలు వచ్చింది .  1978 లో  ఇచ్చిన ఆ స్కూలు నిర్వహణ  ఈ రోజు జిల్లాపరిషత్‌ను తీసుకోమని  కోరుతున్నారు .  జడ్‌పిలో ఉంటే అది  ఏ విధంగా  డెవలప్ అవుతుంది అనేది మీకు తెలుసు .  దానిని టిటిడివారే మెయిన్‌టెయిన్ చేయవచ్చు .  అక్కడ ధ్యానమందిరం  బాగాలేదు . బాగు చేయాలి .  చేస్తామని అంటున్నారు .  ఇప్పుడు మరి రు 2 కోట్లు  ఇస్తామని అన్నారు .  ఎప్పుడు వస్తుంది ?  ఇది  ఎండోమెంట్స్ మంత్రిగారికి కూడా సంబంధించింది.  టిటిడి  రు  2 కోట్లు ఎప్పుడు ఇస్తారు .  వారు ఇవ్వకపోతే టూరిజం నుండి మీరు ఇస్తారా ?  మాకు కావలసింది  తాళ్లపాక నుండి రెండు కిలోమీటర్ల దూరంలో అత్తిరాల  అనే  గ్రామం ఉంది .  అక్కడకు  నాలుగు కిలో మీటర్ల దూరంలోని నందలూరులో

సౌమ్యనాథస్వామి దేవాలయం ఉంది వీటికి దగ్గరలో బౌద్ధగుహలు కూడా ఉన్నందున దీనిని అభివృద్ధి పరుస్తూ, రెండు కిలోమీటరు, ఆ నాలుగు కిలోమీటర్లు మొత్తం 6 కిలోమీటర్లను లింకప్ చేసి రోడ్ వేయాలి . లైబ్రరీ, సమాచారం కేంద్రం, తిరుమలలో వున్న విధంగా సుదర్శన కౌంటరును ఓపెన్ చేయాలి . తాళ్లపాక అన్నమయ్య తిరుమల తిరుపతి దేవస్థానానికి ఎంతమేలు చేశారు, వారి కవితలు దేవునికి అంకితం ఇచ్చారనేది తెలియాలి . అత్తిరాల దగ్గర పెద్ద మడుగు ఉంది . దానిని సర్వాంగసుందరంగా తీర్చిదిద్ది అందులో బోటు షికారు కూడా ఏర్పాటుచేసే పరిస్థితి చేయాలి . జడ్పి హైస్కూలులో అన్నమాచార్య కీర్తనలు నేర్పడానికి సంగీతం మాస్టరు పెట్టి, అక్కడ ఒక వైదిక స్కూలును ఏర్పాటుచేయాలి . పార్క్ వేయాలి అంటే బాగుంటుంది మేము కూడా దానికి సపోర్ట్ చేస్తాము . గవర్నమెంట్ నుండి ల్యాండ్ ఎలొకేట్ కావాలి . వీటికి మంత్రిగారు టిటిడి వారి కో ఆర్డినేషన్‌తో స్థలం సేకరించి ఇవన్నీ మాకు చేస్తారా ? ఎప్పటిలోగా చేయిస్తారు . అక్కడకు వచ్చే వారికి చిన్న క్యాంటీన్ కూడా అవసరం ఉంటుంది . వీటికి రు 2 కోట్లు ఎప్పటిలోగా కేటాయిస్తారు ? లేకపోతే తిరుమల తిరుపతి దేవస్థానం తరపున ఇప్పిస్తారా ?

శ్రీ ఎన్ వరదరాజులు రెడ్డి : అధ్యక్షా, కడప జిల్లాలో అన్నమాచార్యులకు సంబంధించిన స్మారకాలను, ప్రాజెక్టులను అభివృద్ధి పరచేందుకు చాలాసార్లు, చాలామంది వాగ్దానం చేస్తున్నారు గానీ ఎవరూ వచ్చి పట్టించుకోవడంలేదు . కడప జిల్లాలో ప్రశస్తమైన వీటిద్వారా తిరుపతి దేవస్థానం మరింత ప్రాచుర్యం పొందింది . దీనికి ఎంతో ప్రాభవం ఉంది . అక్కడ కొలను బాగా తయారుచేయాలి . రోడ్లు వేయాలి . సంగీతం మాస్టరును పెట్టాలి . మంచి పిలిగ్రిం సెంటరుగా కడప జిల్లాను తయారు చేయాలి . కానీ వీటిపై రక్షణేక్షణ, అభివృద్ధి చాలా తక్కువగా ఉంది . కాబట్టి మంత్రిగారిని తప్పకుండా ఇవి ఏర్పాటుచేయాలని కోరుతున్నాను . పురాతనంగా ఉన్న చరిత్రను తిరిగి అభివృద్ధి చేస్తే మంచి పని చేసినవారవుతారు కాబట్టి తప్పకుండా చేయండి . దీనికి టైం బౌండ్ పెట్టాలని కోరుతున్నాను .

మ.12.50

డా. జె.గీతారెడ్డి : సర్, సభ్యురాలు ప్రభావతమ్మగారు మాట్లాడుతూ, అన్నమయ్య గారి గురించి చెప్పారు. ఆయన 32,000 కీర్తనలు వ్రాసారని, అగ్రహారాలన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వారికే – ఆ రోజులలో తిరుమల తిరుపతి దేవస్థానం లేదు కాబట్టి వెంకటేశ్వర స్వామి వారికే అంకితం చేసారని చెప్పారు. నిజంగా కడప జిల్లాలోనే ఇది పెద్ద పుణ్యక్షేత్రం. దానిని బాగా డవలప్ చేయాలని మా ప్రభుత్వం కృత నిశ్చయంతో వున్నది.

చెప్పాలంటే, టూరిజమ్‌లో డిస్ట్రిక్ట్ కౌన్సిల్స్ వుంటాయి, టూరిజమ్ కౌన్సిల్స్ వుంటాయి. వాటికి చైర్మన్‌గా కలెక్టర్, కన్వీనర్‌గా డిస్ట్రిక్ట్ టూరిజమ్ ఆఫీసర్స్ వుంటారు. వారందరితో చర్చించి ఒక మాస్టర్ ప్లాన్‌ను కడప జిల్లాకు సంబంధించి తయారుచేసారు. అది జూన్ 2004 సంవత్సరంలోనే తయారైంది. అందులో తాళ్లపాకను కూడా ఇన్‌క్లూడ్ చేసి రు.2 కోట్ల నిధులను ఇవ్వాల్సిందిగా మేము తిరుమల తిరుపతి దేవస్థానం వారిని రిక్వస్ట్ చేయడం జరిగింది. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గారితో మాట్లాడడం కూడా జరిగింది. రీసెంట్‌గానే తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ ఫార్మ్ అయింది కాబట్టి బోర్డ్‌లో దానికి క్లియరెన్స్ రావలసిన అవసరం వుంది. బోర్డ్ క్లియరెన్స్ రాగానే తప్పనిసరిగా ఇంప్లిమెంటేషన్ మొదలుపెడతాము.

మాస్టర్ ప్లాన్ తోపాటు తాళ్లపాకలో ఇంకా చేయవలసిన పనుల వివరాలు నా దగ్గర వున్నాయి. గౌరవ సభ్యులు వరదరాజుల రెడ్డిగారు కూడా చెప్పడం జరిగింది. టైమ్ ఫ్రేమ్ గురించి చెప్పాలంటే తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి నిధులు రావాలి, అవి వస్తాయనే నమ్మకం కూడా నాకు వుంది. నేను ఇప్పుడే చెప్పాను. అక్కడ 4 రూమ్స్ గెస్ట్ హౌజ్ కాని, upgradation of Kalyana Mandapam, roads, lighting, plantation, construction of archway across express highway, re-modelling of Annamayya Dhyan Mandair, Annamayya Park , Lord Venkateswara Temple , development of Park with fountain-- అన్నీ చేయాలని వుంది. పార్క్ డవలప్‌మెంట్ గురించి, ఫౌంటెన్ గురించి ఆలోచిస్తున్నాము. ఇంకా 3 గోపురాలు – చెన్నకేశవ స్వామికి 2 గోపురాలు, సిద్ధేశ్వర స్వామి టెంపుల్‌కు ఒక గోపురం కట్టాలని ఆలోచిస్తున్నాము. రాజంపేటలో అన్నమయ్య కళ్యాణ మండపం దగ్గర అడిషనల్ రూమ్స్ కట్టాలని వుంది.

జిల్లా పరిషత్ హైస్కూల్ గురించి చెప్పారు. జిల్లా పరిషత్ హైస్కూల్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం వారు నడుపుతున్నారు. దానిని ఇప్పుడు జిల్లాపరిషత్‌కు ట్రాన్స్‌ఫర్ చేయాలని అనుకుంటున్నారు. వారు చెప్పిన విధంగా అక్కడ మ్యూజిక్ టీచర్ కావాలని అంటున్నారు. ఆ విషయం కల్చరల్ అఫైర్స్ మినిస్టర్‌గారికి సంబంధించింది. వారికి ఇన్‌ఫర్మేషన్ పాసాన్ చేస్తాను.

శ్రీమతి కె.ప్రభావతమ్మ : అధ్యక్షా, మీకు తెలుసు, త్యాగరాజ స్వామికి తమిళనాడులో జయంత్యుత్సవాలు ఎంత బాగా సెలబ్రేట్ చేస్తారో, ఎంతమంది మంచి కళాకారులు అక్కడకు వెళ్లి త్యాగరాజు కీర్తనలు పాడతారో. కాని తాళ్లపాకలో జరిగే కార్యక్రమాలు ఎంత పేలవంగా జరుగుతాయంటే అంత పేలవంగా జరుగుతాయి. వాటిని ఒక పద్ధతి ప్రకారంగా జరిపించవలసిన బాధ్యత మన మీద వుంది. ఎందుకని మనం రీ-నోన్డ్ సింగర్స్‌ను పిలిపించే ఏర్పాటు చేయకూడదు ? మంత్రిగారు చెప్పినవన్నీ ఎప్పటిలోగా మొదలు పెడతారు, ఎప్పటిలోగా పూర్తి చేస్తారు అనేది చెప్పాలి.

డా. జె.గీతారెడ్డి : అధ్యక్షా, ఇందాక గౌరవ సభ్యులకు చెప్పాను. మనకు నిధులు తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి రావాలి. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ ఇప్పుడే కాన్‌స్టిట్యూట్ అయింది. వారు మీట్ అయిన తరువాత మన ప్రపోజల్ పాస్ అయిన తరువాత తీసుకుంటాము. సభ్యులు త్యాగరాజ స్వామి ఉత్సవాల గురించి చెప్పారు. నిజంగానే నా మనసులో వున్న మాటను వారు చెప్పారు. అన్నమయ్య గారు పుట్టిన స్థలమైన తాళ్లపాకలో కూడా ఆ మాదిరిగా మనమూ చేయాలని అనుకున్నాము. కాని అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా మనం క్రియేట్ చేయాలి. పెద్ద పెద్ద ఆర్టిస్ట్‌లతో పెద్ద పెద్ద సభలను నిర్వహించేటంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అక్కడ డవలప్ కాలేదు. గౌరవనీయులైన చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు 1990 లలో జరిగింది. పెద్దఎత్తున ఫెస్టివల్స్‌ను నిర్వహించాలంటే, ఎంతో మంది ఆర్టిస్ట్‌లను రప్పించాలంటే, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ముఖ్యం కాబట్టి, ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేనంత వరకూ దానిని ఎక్కడైనా నిర్వహించవచ్చు. చిన్న హామ్లెట్‌లో పెద్ద ఫెస్టివల్‌ను నిర్వహించడం సులభం కాదు. మేము కూడా కృత నిశ్చయంతో వున్నాము, నిధులు రాగానే తాళ్లపాకను అన్నమయ్య పుణ్య క్షేత్రంగా తీర్చిదిద్దాలని మా ప్రభుత్వం అనుకుంటోంది కాబట్టి మేము తప్పకుండా చేస్తామని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

## మహబూబాబాద్ నుండి వరంగల్‌కు ఇంజనీరింగ్ కళాశాల తరలింపు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 70-బి (79-జి)

శ్రీ వి.నరేందర్ రెడ్డి (మహబూబాబాద్)– గౌరవనీయులైన సాంకేతిక విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) ఇంజనీరింగ్ కళాశాలను మహబూబాబాద్ నుండి వరంగల్‌కు తరలించేందుకు ప్రభుత్వం అనుమతించిందా ?

బి) అయితే, అందుకు గల కారణాలేమిటి ?

**సాంకేతిక విద్యాశాఖ మంత్రి ( శ్రీ నాయిని నర్సింహా రెడ్డి ):**

ఎ) లేదండీ

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

MR.SPEAKER: Before we go to Zero Hour, I have an announcement to make.

## ప్రకటన

MR.SPEAKER: I am to announce to the House that working Lunch has been arranged for the members in the inner lobbies of Assembly Building at 2.00 p.m. today. Members are requested to participate in the Lunch.

Press is also requested to participate in the Lunch arranged behind the Committee Hall No.1 in the Assembly building.

Paper included in the agenda is deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

A copy of the 27th Annual Report of Andhra Pradesh Forest Development Corporation Limited for the year 2001-2002, as required under Section 619-A(2) of the Companies Act, 1956.

## జీరో అవర్

డా. నాగం జనార్ధన రెడ్డి (నాగర్ కర్నూల్): అధ్యక్షా, ఈనాడు తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులం అందరం ఎంతో ఆందోళనతో, ఆవేదనతోవున్నాము. ఈ క్వశ్చన్ అవర్‌లో, ఆ బాధ వల్లనే, మేము పార్టిసిపేట్ చేయలేదు. గత 45 రోజులుగా ఈ రాష్ట్రంలో మా తెలుగుదేశం పార్టీ నాయకులపై, కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయి. దాదాపు 15 మంది హత్య గావించబడినారు, ఆస్థులు ధ్వంసమయ్యాయి, దాదాపు 100

సంఘటనలు జరిగాయి ఈ రాష్ట్రంలో. మొన్న ఈ విషయాలను ఇక్కడ ప్రస్తావించాము. వాటిని ఆపమని మేము మొర పెట్టుకుంటూ న్యాయం చేయమని కోరుతున్నాము. అయితే ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందనా లేదు. మా అందరి ఆవేదనా, రోదనా, అరణ్య రోదనగానే మిగిలిపోయింది. కాని మాకు ఎటువంటి న్యాయమూ జరగలేదు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

చూడండి సర్, మా కార్యకర్తలను రక్షించుకునేందుకు మేము నోరు విప్పితే కూడా వారు భరించలేకపోతున్నారు. వారు ఈ విధంగా అవహేళన చేయడం మంచి పద్ధ తి కాదు. నిన్న ఒక వైపున మేము ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ప్రస్తావిస్తుండగానే, మా నాయకులు, లీడర్ ఆఫ్ ది అపోజిషన్, చేతులెత్తి 'ఈ హత్యలను ఆపండి, ఈ హింసను ఆపండి, మా కార్యకర్తలను చంపవద్దని' చేతులెత్తి మొర పెట్టుకుంటూ వుంటే, మరొక వైపున అదే సమయంలో, ఉదయం 10.30 గంటలకు గద్వాల నియోజక వర్గంలోని కేటిదొడ్డి గ్రామంలో, మా పార్టీకి సంబంధించిన ఆ గ్రామ అధ్యక్షుడిని కిరాతకంగా హత్య చేయడం జరిగింది. ఆయన 'నన్ను ఎందుకు చంపుతున్నారని' అడిగినా కూడా వారు ఆయనకు ఎటువంటి సమాధానం ఇవ్వకుండా, పది మందీ చూస్తుండగానే హత్య చేయడం జరిగింది.

చాకలి చిన రాములు అనే మా పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఒక పేద కుటుంబానికి చెందిన వాడు. అతను చంపబడ్డాడు. శాసన సభ ముగియగానే నేను నేరుగా అక్కడకు వెళ్లాను. ఆయన భార్య మమ్మల్ని అడిగారు, కేవలం తెలుగుదేశం పార్టీ జెండా మోసినందుకేనా నా భర్తను చంపారని అడిగారు. ఆమె అట్లా అడుగుతుంటే, మాకు కళ్లల్లో నీరు రాకుండా ఆగలేదు. అదే నియోజక వర్గంలో రంగస్వామి అనే మరొక వ్యక్తిని చంపడం జరిగింది. ఈ హృదయ విదారకమైన సంఘటనలకు బాధ్యులైన వ్యక్తులను అరెస్ట్ చేయలేదు.

మేము ఈ ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నాము. ఇన్ని సంఘటనలు జరుగుతూ వుంటే ప్రభుత్వానికైతే కనీసం చీమ కుట్టినట్లుగా కూడా లేదు. హత్యలను ఆపడానికి ఎటువంటి ప్రయత్నమూ కూడా చేయలేదు. నేను ముఖ్యమంత్రిగారితో మనవి చేస్తున్నాను. ఈ చంపడాలు ఆపమని వారి కార్యకర్తలకు ఆదేశాలు ఇవ్వమని చెప్పండి. వారి కార్యకర్తలు ఆ హింసను ఆపకపోతే ఇంకెవరు మమ్మల్ని, మా కార్యకర్తలనూ రక్షించగలిగేది ? ఈ రాష్ట్రంలో ప్రభుత్వం వుందా, ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం వుందా, ఈ వ్యవస్థ ఏమి చేస్తోందని నేను ప్రశ్నిస్తున్నాను.

**మ.1.00**

తమ ద్వారా ముఖ్యమంత్రిగారికి ఒక్కటే మనవి చేయదలచాను. ఇటువంటి సంఘటన జరగడం మొదటిది కాదు. ఇప్పటివరకూ 15 మందిని ఈ కాంగ్రెస్‌వారు పొట్టన పెట్టుకున్నారు. వీరి వెనకంతా పెద్దవారు ఉన్నారు. వారిని అరెస్ట్ చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. అంతే కాకుండా, వీరు చేస్తున్న ఆస్తుల ధ్వంసం మొదలైన కార్యక్రమాలను ఆపనట్లయితే లాభం లేదు. వీరంతా ఇందిరమ్మ రాజ్యం వస్తుందని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం అంటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఈ రాజ్యంలో బ్రతికి ఉండకూడదా, అందరిని చంపుతారా? మంచి పరిపాలనను ఇవ్వమనండి. ప్రజలు వారికిప్పుడు అవకాశం ఇచ్చారు. దాడులను, హత్యలను ఆపవలసిందిగా తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని సవినయంగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఇది జీరో అవర్.

శ్రీ కె. రోశయ్యః జీరో అవర్‌లో ఒక విషయం ప్రస్తావన చేయడం, దాని మీద రెండు, మూడు రోజులకు జవాబు చెప్పడం పద్ధతి. ఈ రోజు వారు ఆ పద్ధతి కాకుండా, తమ అనుమతితో ఇప్పటివరకూ జరిగిన సమస్యలపైన తీవ్ర ఆందోళన వ్యక్తపరచారు. మేము అందుకు నూటికి నూరు పాళ్లూ ఏకీభవిస్తున్నాము. తమరి ద్వారా వారిని కోరేదేమంటే, కాంగ్రెస్‌వారు హత్య చేశారు, కాంగ్రెస్‌వారు హత్య చేశారుఅని పదే పదే అనడం సబబు కాదు. చనిపోయిన వారు....

( శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి కాంగ్రెస్‌వారే హత్య చేశారు, హత్య చేశారుఅని మాట్లాడసాగారు )

అధ్యక్షా, తమరే చూడాలి. వారు మాట్లాడేటప్పుడు ఒక్క మాట కూడా మేము తిరిగి మాట్లాడలేదు. అయితే ఇప్పుడు నేను లేచి జవాబు చెప్పడానికి ఆస్కారం లేదా?

( శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి మా కార్యకర్తలు చనిపోతున్నారు, మేము మాట్లాడకపోతే ఎలా, కాంగ్రెస్ పార్టీ వారు ఎవరయినా ఇలా చనిపోయారాఅని అనసాగారు )

మిస్టర్ స్పీకర్ః ఇది జీరో అవర్

శ్రీ కె. రోశయ్యః సభను ప్రశాంతంగా నడుపుకుందామనే ఉద్దేశ్యం ఉంటే వారు ఆవేశంతో, రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతూ, రెచ్చిపోతున్నారు ఎందుకు. కాంగ్రెస్ పార్టీ విధానం హత్యారాజకీయం నడిపేది కాదు. చనిపోయిన వారు తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం కలిగిఅయినా ఉండవచ్చు, లేదా అభిమాని అయినా ఉండవచ్చు. చంపిన వారు కాంగ్రెస్‌పార్టీ పట్ల అభిమానం ఉండయినా లేదా కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం అయినా ఉండవచ్చు. కాంగ్రెస్‌పార్టీవారి విధానం తెలుగుదేశం పార్టీ వారిని నరకడం, చంపడం కాదు. ఇదవరకటి అంకెలమెట్ల జోలికి వెళితే 1983 నుండి 1989 వరకూ అంకెలతోసహా హోమ్ మినిస్టర్‌గారు సభలో చదవడం జరిగింది. 1989 నుండి 1994 వరకూ కాంగ్రెస్‌పార్టీ పరిపాలన చేసింది. అయితే తరువాత కాంగ్రెస్‌పార్టీకి చెందినవారి హత్యలు అన్నీ కూడా తెలుగుదేశం పార్టీ వారు కాంగ్రెస్‌పార్టీవారిని హత్య చేశారని చెప్పవచ్చు. ఎక్కువగా మా కాంగ్రెస్‌పార్టీకి చెందిన వారు చనిపోతే దానికి బాధ్యులు ఎవరు?

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః ఇటీజ్ జీరో అవర్. మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన ఒక స్పెసిఫిక్ ఇన్సిడెంట్ గురించి చెప్పారు. సదరు సమాచారాన్ని తెప్పించి మెంబర్‌కి పాస్ చేయండి. జీరో అవర్‌లో అంతా రాదు. ఐదు రోజుల లోపల సమాచారాన్ని పంపించండి.

( రెచ్చగొట్టే విధానం రోశయ్యగారు చేస్తున్నారుఅని శ్రీ ఇ. దయాకరరావు అనసాగారు )

శ్రీ కె. రోశయ్య: వారు మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన ఇన్సిడెంట్ గురించే మాట్లాడితే సమాధానం ఇంత చెప్పవలసిన అవసరం లేదు. నేను నోట్ చేసుకున్నానుఅంటే సరిపోయేది. కానీ వారలా మాట్లాడలేదు. నేను ఉద్రేకపడడం లేదు. కాంగ్రెస్‌పార్టీ విధానం హత్యా రాజకీయం కాదు. ఇది కాంగ్రెస్‌పార్టీకి ఆపాదించడం భావ్యం కాదు. స్థానికంగా కక్షల మూలంగా జరుగుతున్నవి. అయినప్పటికీ ప్రభుత్వ పరంగా పరిశీలన చేస్తున్న మేము ఈ హత్యలను అరికట్టడానికి చిత్తశుద్ధితోఎవరి ఇన్‌వాల్వ్‌మెంట్ ఉన్నా నిర్ధాక్షిణ్యంగా చర్యలు తీసుకుంటున్నాము. ఇంతవరకూ జరిగిన అరెస్ట్‌ల గురించి వివరాలు ఇదవరకే చెప్పాము. ఇంకా మిగతా వారిని అరెస్ట్ చేయడానికి వెంటనే చర్యలు తీసుకుంటాము. ఆలసత్వం ఉండదు.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్: ఇది జీరో అవర్‌లో రైజ్ చేయబడిన ఇష్యూ. మీరు స్పెసిఫిక్‌గా మహబూబ్‌నగర్ ఇష్యూ గురించి చెప్పారు. I have directed the Government. They will come back to you within three days time.

( అంతరాయం )

వెంకటరెడ్డిగారూ మాట్లాడండి...

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి: నేను అక్కడ డి.ఎస్.పి., పోలీసు అధికారులతో మాట్లాడాను. ఇతని మీద ఏమయినా కేసులు ఉన్నాయాఅని అడిగాను. ఏదయినా ఫ్యాక్షన్స్‌లో ఏమయినా ఇన్‌వాల్వ్ అయినారా అని అడిగాను. ఏమీ లేదని వారంతా చెప్పారు. ఈ రోజు పేపర్లో చనిపోయిన అతని గురించి చదవమనండి. క్లియర్‌గా వ్రాశారు. నన్ను ఎందుకు చంపుతున్నారని అతను అడిగాడు. ఈ విషయం గురించి ప్రభుత్వమే ఆలోచించాలి. ఈనాడు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారినే చంపుతూ ఉన్నారు. కాంగ్రెస్‌పార్టీకి చెందిన వారిని చంపడం లేదు. అదేదో ఫ్యాక్షన్స్‌అని చెప్పి డైరెక్ట్ చేస్తున్నారు. కానీ ఇది కేవలం తెలుగుదేశంపార్టీ వారిని పథకం ప్రకారంగా హత్య చేయడం, అలాగే చేయిస్తున్నారు. వాటిని ఆపవలసిన బాధ్యత ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఉందని మనవిచేస్తున్నాను. వెంటనే సంబంధించిన వారిని అరెస్ట్ చేయాలి. ఈ రోజు వారందరూ ఉన్నారు. ఇలా జరిగినవి, ఇకమీదట జరగకుండా ఆపమనండి. ముఖ్యమంత్రిగారిని రమ్మనమనండి, రోశయ్యగారు చెప్పేది కాదు. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి. రోశయ్యగారు సమాధానం చెప్పొద్దు.

మిస్టర్ స్పీకర్: మహబూబ్‌నగర్‌లో జరిగిన ఇన్సిడెంట్‌ని రైజ్ చేశారు. ప్రభుత్వం నుండి రిప్లయి వచ్చింది. Within three days time, they will come back to you.

( అంతరాయం )

జీరోఅవర్‌లో ఇష్యూ రైజ్ చేశారు. జీరో అవర్‌లో సమాధానం ఇంతకన్నా ఎక్కువగా రాదు. మీరు రైజ్ చేశారు. గవర్నమెంట విల్ come back to you with relevant answer. మూడు రోజులని చెప్పాను. సమాచారం ఎక్కువని అనుకుంటే వారం రోజుల్లో వస్తుంది. నేను ఇప్పుడు వెంకటరెడ్డిగారిని పిలిచాను.

( అంతరాయం )

దయాకర్‌రావుగారు, దేవేందర్‌గౌడ్‌గారూ జీరో అవర్‌లో ... we can not demand such things. Government has noted down the thing and they have responded. Again, they will come back to you within three days.

మ.1.10

(అంతరాయం)

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి :- అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక....

మిస్టర్ స్పీకర్ :- జనార్ధనరెడ్డి గారు మహబూబ్‌నగర్ లో జరిగిన సంఘటన గురించి చెప్పారు. దీని విషయమై ప్రభుత్వం మూడు రోజుల్లో సమాధానం ఇస్తుంది. The Government has already replied on that. I am once again reiterating that they (Government) will come back to you with an answer within three days time.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి :- అధ్యక్షా,అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ :- జీరోఅవర్ లో జనార్ధనరెడ్డి గారు చెప్పారు. మిగతా సభ్యులు కూడా జీరో అవర్‌ని వినియోగించుకోనీయండి. Procedure cannot be deviated. You have to follow certain guidelines. ప్రతి విషయంలోనూ, మీరు గానీ, ఎవరైనా ప్రొసీజరు డీవియేట్ అయినా It will not go on record. మీరు మహబూబ్‌నగర్ లో జరిగిన సంఘటన గురించి అడిగారు. మంత్రి గారు సమాధానం చెప్పారు. మూడు రోజులో సమాధానం వస్తుంది. మిగతా సభ్యులకు అవకాశం రావాలా, వద్దా? దయచేసి కూర్చోండి. I will not allow any more. He has made it very categorically clear. I will not allow. మీరు జీరో అవర్‌లో అవకాశం అడిగారు. నేను ఇచ్చాను. అనవసరమైన ఇష్యూల్లోకి మీరు వెళ్లారు. వారు సమాధానం చెప్పారు. Please Zero Hour is very Important. సభ్యులందరరకు అవకాశం రావాలి. I am extremely జనార్ధనరెడ్డి గారు మహబూబ్‌నగర్ లో జరిగిన సంఘటన గురించి చెప్పారు. దీని విషయమై ప్రభుత్వం మూడు రోజుల్లో సమాధానం ఇస్తుంది. జీరో అవర్‌లో ఒకే ఇష్యూ రెయిజ్ చేయాలి. గతంలో జరిగిన సంఘటనల గురించి మీరు చెప్పారు. దానికి వారు రియాక్ట్ అయ్యారు. మీరు చెప్పినా, వారు చెప్పినా Nothing will go on record. జీరో అవర్‌లో ప్రతి పార్టీకి ఇమీడియట్‌గా జరిగిన సంఘటనలను తెలపడానికి అవ కాశం ఉంది. You are senior Member. You can understand that. The Government have noted down what you have said. They have given their reply. Again they will come back with an answer within three days time.

(అంతరాయం )

జీరో అవర్‌లో ప్రొటెస్టులు ఉండవు. We have to follow certain guidelines. We have certain guidelines laid down for conducting Zero Hour and they should not get deviated. There is no protest. Government is not మీకు రూల్స్ తెలుసు. I have made it మీరు చెప్పినా, వారు చెప్పిన Nothing will go on record. దివాకరరావు గారు, వివేకానందరెడ్డి గారు దయచేసి కూర్చోండి. ఇది జీరో అవర్. నిన్న జరిగిన సంఘటన సభ ముందుకు తీసుకురావడానికి అవకాశం ఉంది.

మహబూబ్‌నగర్ సంఘటన సభ దృష్టికి తీసుకువచ్చారు. Government will get back to you within three days. This is Zero hour. I am sorry to say

( But repeated interruptions continued from Telugu Desam Party Members)

MR. SPEAKER : ప్రభుత్వం నోట్ చేసుకొంది.. మీకు ఏమైనా అభ్యంతరం ఉంటే జరీ అవర్ తరువాత రండి. You cannot dictate things to the Chair. In Zero hour you have raised Mahaboobnagar issue. మనకు రూల్స్ అండ్ ప్రొసీజర్స్ ఉంటాయి. మనమే నిర్ణయం తీసుకొన్నాము. జిరో అవర్‌లో ఇస్యూ రైజ్ చేస్తారు. ప్రభుత్వం దగ్గర సమాచారం ఉంటే, వెంటనే చెపుతారు. సమాచారం లేకపోతే మూడు రోజులో ఇవ్వాలని డైరెక్షన్ ఇచ్చాను. దీనిపైన మీరేమైన అబ్జక్షన్ రెయిజ్ చేయాలంటే జీరో అవర్ అయ్యాక మాట్లాడండి. మిగతా సభ్యులు జీరో అవర్‌లో మాట్లాడాల్సి ఉంది. Kindly allow other Members to also speak in the Zero Hour. జీరో అవర్‌లో ఒక్కో మెంబర్‌కి అవకాశం ఇస్తున్నాము. ఆ తరువాత మీకేమైన అభ్యంతరం ఉంటే, మీరు అవకాశం తీసుకొని చెప్పండి. జీరో అవర్‌లోనే చెప్పాలంటే It is not proper. The Government is not compelled to answer in Zero Hour. But they have answered. They would come answer within three days. సభలో చాలా మంది కొత్త సభ్యులు వచ్చారు. వారు వివిధ అంశాలపై రెయిజ్ చేస్తారు. జనార్ధనరెడ్డి గారు మీరు ఒక ఇస్యూ రెయిజ్ చేశారు. దానిపై మూడు రోజుల్లో సమాధానం వస్తుంది. I request the Leader of the Opposition to control his party Members.

(Interruptions)

After completion of Zero Hour, I will come back to you. After Zero Hour, you can raise the issue. I will certainly allow you.

(Interruptions from Telugu Desam Party Members)

I am not allowing anybody. I am only allowing the Minister who have taken note of the incident. Except that nobody is allowed. After completion of Zero Hour, I will come back to you. If you have any objection or protest, you can raise such things. I have no objection for that.
మ. 1.20

MR. SPEAKER: That is not the procedure. The procedures have to be followed. The Leader of the Opposition can take it up after the completion of zero hour. I have to take every body into confidence. This is not the way. You have to cooperate with the chair. In zero hour you have raised the issue that has occurred in Mehabubnagar. The government has been directed to get back to the member in three days time. ఎందుకంటే జీరో అవర్‌లో ఒక ఇష్యూ వచ్చింది. మీకు నేను అవకాశం ఇస్తాను. నన్ను జీరో అవర్ ను పూర్తి చేయనీయండి. తర్వాత మిగతా పార్టీల వారికి అందరికి అవకాశం ఇచ్చి, వారు పూర్తి చేసుకున్న తర్వాత మీరు మీకేమైనా అభ్యంతరాలు ఉంటే చెప్పండి . అది పద్ధతి మిగతా వారికి అవకాశం ఇవ్వాలి కదా? I am again reiterating that there are ten political parties. ఇక్కడ సైడ్ అక్కడ సైడ్ అంటే ఎలా? Let all

the parties complete their zero hour. Let the issue be taken up. తప్పకుండా మీరు చెప్పండి . You come in the right form, definitely you will be allowed. Definitely, you are entitled to express but there is a procedure to be followed. Kindly bear with me. This is not done. జనార్దన రెడ్డి గారు ఈ విషయం చెప్పారు. తర్వాతే నేను వెంకట రెడ్డి గారిని మాట్లాడవలసిందిగా చెప్పాను. There are so many political parties in the House and they need to be given opportunity. మీరు గానీ వారు గానీ జీరో అవర్‌లో ఒక ఇష్యూ రెయిజ్ చేయాలి . మీరు చేశారు. Other than the subject, nothing will go on record. I have directed the government to get back to you in three days time. I have to follow certain procedures. Let me complete the zero hour, definitely I will allow you. మీకు అభ్యంతరాలుంటే, అబ్జెక్షన్స్ ఉంటే .....

(INTERRUPTIONS)

In zero hour, you cannot expect answer from the government. I have directed the government to come back to you in three days time..

(INTERRUPTIONS)

I cannot deviate from the procedures. Chandrababu Naidu garu, I will give you an opportunity. ప్రొసీజర్స్ అన్నీ కూడా అందరు సభ్యులూ కూర్చుని ఒక అభిప్రాయానికి వచ్చిన తర్వాతనే, ఒక నిర్ణయం తీసుకున్న తర్వాతనే మనం ఈ ప్రొసీజర్‌ను ఫాలో అవుతున్నాము. ఈ ప్రొసీజర్స్ నేను సెట్ చేసినవి కాదు. సభా సంప్రదాయం ప్రకారం సభలో ఉన్న అందరు ఫ్లోర్ లీడర్స్ జీరో అవర్ ఈ విధంగా నడవాలని నిర్ణయం తీసుకున్న తర్వాతనే దీనిని అడాప్ట్ చేయడం జరిగింది. మొదటి నుంచి ఈ విధంగానే నడుస్తున్నది. మీకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తప్పనిసరిగా మీకు అవకాశం ఇస్తాను. Let me complete the zero hour. Then I will come back to you. ప్రొసీజర్స్‌ను ఫాలో అయి మీరు అభ్యంతరాలను తెలియజేయండి. ప్రొసీజర్స్‌ను డీవియేట్ కాకండా మాకు మైక్ ఇవ్వండి అంటే I am sorry, I cannot allow you. ఇంత స్పష్టంగా, ఇంత క్లియర్‌గా నేను చెబుతున్నాను. నన్ను జీరో అవర్‌ను పూర్తి చేయనీయండి. చంద్ర బాబు నాయుడు గారూ మీరు జీరో అవర్ పైన , అది ఏ విధంగా ఉంటుందో, ప్రొసీజర్ ఏవిధంగా ఉంటుందన్న విషయాల పైన చెప్పండి . Please don't go into the subject. Please enlighten me about the procedures.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, వినండి . ఇదే హౌస్‌లో , ఇదే సెషన్‌లో జీరో అవర్‌లో మాట్లాడిన తర్వాత జీరో అవర్ పద్ధతిని డీవియేట్ చేసి మీరు దానిని స్పెషల్ మెన్షన్‌గా కన్వర్ట్ చేసిన సందర్భం ఇదే సెషన్‌లో మొన్న జరిగింది. మాకు సజెషన్స్ ఇవ్వడానికి కనీసం మైకు అన్నా ఇవ్వమని అడిగితే మీరు ఇవ్వడం లేదు. అపోజిషన్ పార్టీ లీడర్‌గా నేను ఈ హౌస్‌కు ఎందుకు రావాలి? ఆ మాత్రం అధికారం నాకు లేదా? నాకు అవకాశం ఇవ్వరా? మైకు ఎందుకు ఇవ్వకండా ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ : మీకు మైకు ఇవ్వడం జరిగింది. ఇవ్వలేదు అంటే ఎలా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : ఇది ఒక సమస్య . మూడు రోజుల క్రితం జరిగింది. మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. నిన్న హౌస్ జరగలేదు. మేము ఆవేదనతో వెళ్లిపోవడం జరిగింది. మేమందరం ఉదయం కూడా డిబేట్‌లో , క్వశ్చనవర్‌లో ఎక్కడా పార్టిసిపేట్ చేయలేదు. నిరశన తెలియజేశాము. ఆ సందర్భంగా మళ్లీ నిన్న ఒక హత్య జరిగింది. ఆ విధంగా హత్య జరిగినప్పుడు అది

సీరియస్ ఇష్యూ కాదా? మరి దానికి ఈ హౌస్‌లో సమాధానం చెప్పకపోతే ఎక్కడ చెప్పిస్తారు? మళ్లీ రెచ్చగొట్టే విధంగా మినిష్టరు గారు మాట్లాడారు. దానిని ఆసరాగా తీసుకుని మళ్లీ రెచ్చిపోయి రేపు ఇంకో హత్య అయ్యే అవకాశాలు ఉన్నాయి. కానీ మీరు ఇంత కన్నా తక్కువ ఇంపార్టెన్స్ ఉన్న ఇష్యూను ఆరోజు కన్వర్ట్ చేసి డిబేట్ పెట్టారు. ఏదో ఒక విధంగా మీరు సొల్యూషన్ ఇవ్వకపోతే ఎలాగండీ. మీరు కావాలని మాకు అవకాశం ఇవ్వమని అంటే మాకు వేరే మార్గం ఎక్కడుంది చెప్పండి.

నేను ప్రొసీజర్ పైన డీవియేట్ కావడం లేదు. 304 మాకు రాదు. ఇంతవరకూ ఒక్కటి కూడా రాలేదు. రూలింగ్ పార్టీకి, మాకు చూసినట్లయితే క్వశ్చనవర్‌లో వాళ్లకు 6 ప్రశ్నలు వస్తే మాకు రెండు వస్తున్నాయి. స్పెషల్ మెన్షన్, జీరో అవర్, అడ్జోర్న్‌మెంట్ మోషన్ దేనిలోనూ ఎక్కడా మాకు అవకాశం ఇవ్వడం లేదు. ఇక మేము మా గోడు ఎవరికి చెప్పుకోవాలి ? ఒకసారి మీరు ఆలోచించండి.

మిష్టర్ స్పీకర్ : ప్లీజ్ మీరు కూర్చోండి. మొన్న జరిగిన ఇష్యూ మీకు తెలిసిందే. The government is not compelled to give reply in zero hour. జీరో అవర్‌కు సంబంధించి ప్రభుత్వం దగ్గర ఏదైనా సమాచారం ఉంటే తప్పకుండా ఇస్తుంది. Definitely, the government is free to pass on the information in zero hour, provided that they have knowledge about it. జీరో అవర్ ఎందుకంటే కొన్ని ఇష్యూలను రైజ్ ఏ విధంగా చేయాలి అన్నదానికి మనం దీనిని ఉపయోగించుకుంటున్నాము. కాబట్టి ప్రభుత్వం వద్ద సమాచారం ఉంటే ఇస్తుంది. In case, the government does not have information --

(Interruptions)

I have directed the government -- ఒక వేళ లేక పోతే మూడు రోజులలోపు సభ్యులు లేవదీసిన విషయానికి సంబంధించిన సమాచారాన్ని సభకు పంపించాలి. ఆ విధంగా జరగకపోతే , ఔటర్ లిమిట్ ఒక వారం రోజులు ఉంటుంది. వారడిగారు దానికి అంగీకరించాము. వారికి ఔటర్ లిమిట్ వారం రోజులని చెప్పాము.

విజయవాడలో ర్యాగింగ్‌కు సంబంధించి జరిగిన హత్య కేసు విషయాన్ని మొన్న ఉమా మహేశ్వర రావు గారు హౌస్‌లో రెయిజ్ చేశారు. The government has the information and they passed on the same to the House. ఫర్దర్ ఇన్ఫర్మేషన్ వారు, వీరు అడిగారు. It continued for a while and then it was treated as a special mention. ఈ రోజు జనార్దన్ రెడ్డి గారు మహబూబ్ నగర్‌లో ఈ విధంగా జరిగిందని చెప్పారు. అలా చెబుతూ అంతకు ముందు జరిగిన ఇష్యూలను కూడా వారు సభా దృష్టికి తెచ్చారు. మీకు తెలుసు . జీరో అవర్‌లో -- one issue has to be raised. If that is clubbed with so many other issues then it is for the government to react. కానీ మహబూబ్ నగర్ ఇన్సిడెంట్‌పై ప్రత్యేకంగా మంత్రి గారు మాట్లాడుతూ, they have taken note of it అని వారు చెప్పారు. దానికి వారు రియాక్ట్ అయ్యారు. యాక్షన్, రియాక్షన్ రెండూ జరుగుతున్నాయి. దానివలన సభ పొరపాటు పడే అవకాశం వుందని I made myself very clear that nothing will go on record other than what N.Janardhan Reddy has mentioned about the Mehabubnagar incident. The government has been directed to get back to the concerned Member in three days time. మూడు రోజుల తర్వాత మీరు అభ్యంతరాలు ఉంటే చెప్పండి. జనార్దన్ రెడ్డి గారు అడిగారు . నేను చెప్పాను. ఇది జీరో

అవర్‌కు సంబంధించిన ఇష్యూ . I have to take all the Members into confidence. There are ten political parties, there are so many new Members. Definitely, I will come back to the Leader of the Opposition. I made my stand very clear. జీరో అవర్ తర్వాత మీకు అభ్యంతరాలుంటే తెలుపండి. In zero hour, we have to give ample opportunity to the new Members. We have to accommodate most of the political parties. తప్పకుండా సంఖ్య ఉన్నా ,లేక పోయినా ఫ్లెక్సిబిలిటీని దృష్టిలో పెట్టుకుని నేను ఆపర్చ్యూనిటీని ఇస్తున్నాను.

మ.1.30

మిస్టర్ స్పీకర్: వారికి కూడా we are going to accommodate because most of them are registered national parties. As far as the issue is concerned, which you are trying to raise about the killings, you can definitely come in some other form. ఈ జీరో అవర్‌ను స్పెషల్ మెన్షన్ క్రింద కనవర్షన్ చేయాలంటే – if the government had any information on the Mehbubnagar incident -- అక్కడ జరిగిన ఇన్సిడెంట్‌కి ఏదన్నా రిలీఫ్ వచ్చే అవకాశం వుంటే and if you have any queries -- ఇంకా ఏదన్నా అడగాలనుకున్నప్పుడు మీరు వేరే రూపంలో రండి అది నేను ఎలౌ చేస్తాను. But the government said they will pass on the information to the concerned Member in three days time.

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం): అధ్యక్షా, నేను సబ్జెక్టులోకి పోవడం లేదు. మనం హౌస్‌ని ఏవిధంగా కండక్టు చేసుకోవాలనేది నేను మాట్లాడుతున్నాను. మొన్న విజయవాడ విషయం వచ్చినప్పుడు మా మెంబరు రైజ్ చేస్తే ప్రభుత్వం ముందుకు వచ్చి సమాధానం చెప్పడం డిబేట్ జరగడం తరువాత అందరం కండెంమ్ చేయడం, అపీలు చేయడం ...........

**MR. SPEAKER:** There was unanimity in the House.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, వినండి, ఆ రోజు అందరం కలిసి కండెంమ్ చేయడం, మెసేజ్ కూడా ఇచ్చాము, ఆ రోజు మనం ఇచ్చింది..........................

మిస్టర్ స్పీకర్: ఇన్ఫర్మేషన్ వున్నది.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇన్ఫర్మేషన్ వుంది, మీరు అవకాశం ఇచ్చారు బాగానే వున్నది. ఆ రోజు మేము అడిగింది 3 రోజుల నుంచి తెలుగుదేశం పార్టీకార్యకర్తలపైన, నాయకులపైన హత్యలు జరుగుతున్నాయి. కాంగ్రేస్ పార్టీ వారు దాడులు చేస్తున్నారని చెప్పాము. డిస్కషన్ జరుగుతావుంటే మొన్న అనంతపూర్‌లో జరిగి

(అంతరాయం)

వినండి, నేను ఇన్సిడెంటులోకి పోవడంలేదు కాంటెస్టులోకి వెళుతున్నాను. మీరు అర్థం చేసుకోవాలి స్పిరిట్ ఆఫ్ ద హౌస్ కాంటెస్టులోకి వెళుతున్నాను. మేము నిన్న ప్రొటస్టు చేస్తావుంటే మహబూబ్‌నగర్‌లో మళ్లీ ఒక

మర్డర్ జరిగితే కనీసం ప్రభుత్వ బాధ్యత కాదా? ఇన్ఫర్మేషన్ తెప్పించుకొని, హత్యలు ఆపాలని గట్టిగా చర్య తీసుకోవాలనేది ప్రభుత్వ బాధ్యత కాదా? ఇన్ఫర్మేషన్ కూడా తెప్పించుకోకుండా ఉండడం ఒకటి. మీరు ఇన్ఫర్మేషన్ లేదనే నెపంతో, ప్రభుత్వం వారికి అవసరమైన వాటికి సమాధానం చెబుతున్నారు. ఒక కాంటెస్టు, స్పిర్టు, మీరు తీసుకున్నప్పుడు ఇది ముఖ్యం కాదా అని నేను మిమ్ములను అడుగుతున్నాను. మీరు అవసరమైతే స్పెషల్ మెన్షన్ క్రింద కనవర్టు చేసివుండవచ్చు. ఎవరు హత్యలు చేసినా ఖండించాలని నిన్న మంత్రి, సత్యనారాయణరావుగారు చెప్పారు. నిన్న మీకు చెప్పాను మళ్లీ హత్య జరిగింది. మీరు అందరు హత్యా రాజకీయాలు ప్రోత్సహిస్తున్నారని చెప్పడం లేదు.

మిష్టర్ స్పీకర్: డోంట్ డివియేట్

(అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఫ్లోర్ లీడర్సు ఇక్కడ ఉన్నారు, మీరు ఆలోచించండి, ఇదే హౌస్‌లో మీరు ఉన్నారు.

(అంతరాయం)

**MR. SPEAKER:** All the mikes are withdrawn. Please sit down. I have to bring the House into order. I have made my stand clear to the Leader of the Opposition. If you want to discuss the issue, you come in different form, definitely I will allow you. వెంకటరెడ్డిగారు, సి.పి.ఐ., జిరో అవర్లో మాట్లాడండి.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి: అధ్యక్షా, కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత శాంతిభద్రతలు నెలకొల్పడానికి.................................

(అంతరాయం)

**MR. SPEAKER:** You want discussion on this. మీ ఇష్యూపైన ప్రభుత్వం మీకు జవాబు పంపుతుంది. మీకు 3 **రోజులో.** జిరో అవర్లో ప్రొటస్టు ఏమిటి? You cannot force the government for debate in zero hour. మీరు ఇష్యూ రైజ్ చేశారు. I have directed the government to come back to you in three days time. ఇంకా ఏమి ప్రొటస్టు అండీ, ఈ 3 రోజులు అనేది మనందరం కూర్చొని నిర్ణయం తీసుకున్నాము. ఆ నిర్ణయాన్ని ఫైనల్ చేశాము. నోముల నరసింహయ్యగారు జిరో అవర్ పైన మీకు తెలుసు.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకుల వారిని, శాసనసభా మంత్రివర్యులని కోరేది ఏమంటే పెద్దలు నాగం జనార్దనరెడ్డిగారు ఒక సమస్యను లేవతీసినారు. నేను తమరిని కోరేది ఏమంటే మీరు హౌస్‌ని ఎంత సజావుగా నడపాలన్నా మా హక్కులు హరించబడుతున్నాయి, మేము ఇబ్బందులకు గురౌతున్నాము. ఇక్కడ ఉన్న వామ పక్షాలు కాని ఇతర పార్టీలు కాని ఇబ్బందులు పడుతున్నాము. దయచేసి మీరు ఈ విషయంలో ఒక రూలింగ్ ఇవ్వవలసిన అవసరం వుంది. ఆ రూలింగ్‌కు అందరం కూడా ఎబైడ్

కావలసిన అవసరం వుంది. నేను మీ ద్వారా గౌరవ ప్రతిపక్షనాయకులను కోరేది ఏమంటే మేము కూడా జీరో అవర్లో ముఖమైన అంశాలు లేవనెత్తేది వుంది. దీనికి సంబంధించిన చర్చలు విషయంలో మరొకసారి మనం కూర్చొని పూర్వపరాలు, ఆ రకంగా ప్రివెంటు చేయడానికి ఏమి చర్యలు తీసుకోవాలి, ప్రభుత్వం వైపు నుంచి ఒత్తిడి చేద్దాము. దయచేసి మిగిలిన సభ్యులు జీరో అవర్ని కర్బు చేయవద్దని కోరుతున్నాను.

**MR. SPEAKER:** Zero hour has been very clearly defined. Zero hour has been very well established. We cannot deviate.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇదే హౌస్‌లో మీరు ప్రతిపక్షంలో ఉన్నారు. మేము అధికార పక్షంలో ఉన్నాము. జీరో అవర్లో ఏ విధంగా చేశారో మీకు బాగా తెలుసు. ఈరోజు జీరో అవర్ రూల్సు ఫ్రేమ్ చేశారు. ప్రధాన ప్రతిపక్షం లేకుండా ఒకటే కోయలేషన్‌తో ఎన్నికల్లో పోటిచేసిన కమ్యూనిస్టులు, టిఆర్‌ఎస్., కాంగ్రెస్, కూర్చొని ఒక ప్రొసీజర్ మీరు ఎస్టాబ్లిష్ చేశారు. మాసెత్తిన రుద్దుతుంటే ఇదా ప్రజాస్వామ్యమా అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్: గతంలో జరిగిన ప్రొసీజర్,ఇది ఇప్పుడు లెడ్‌అవుట్ ప్రొసీజర్ కాదు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మీరు గతంలో ఉన్న కన్వెన్షన్సు చూడండి, ప్రొసీజర్ చూడండి.

మిస్టర్ స్పీకర్: ఈ ప్రొసీజర్ అనేది లెడ్ అవుట్ ప్రొసీజర్‌కాదు, ఇదే ప్రొసీజర్ గతంలో నుంచి కంటిన్యూ అవుతున్నాయి. The same procedure has been reiterated. I am setting the record straight. For the last ten years the same procedure has been adopted. కొత్త ప్రొసీజర్‌కాదు ఇది గత 10 సంవత్సరాలుగా -- The same procedure is being followed. మొన్న జరిగింది. The procedures have been reiterated.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈ హౌస్‌కి నేను కాని, మీరు కాని, సభానాయకుడు కొత్తకాదు. ఇప్పుడు రోల్సు మారాయి తప్ప మనం కొత్త కాదు.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు కూడా రూల్సు మారలేదు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, రూల్సు కాదు, రోల్సు మారాయి, నేను ప్రతిపక్షానికి వచ్చాను, ఆయన అధికార పక్షానికి వచ్చారు, మీరు స్పీకర్‌గా వచ్చారు. 10 సంవత్సరాలలో కన్వెన్షన్సు ఏమి ఉన్నాయి, ప్రాక్టీసెస్ ఏమి ఉన్నాయి, రికార్డ్సు అన్నీ తీయండి, మనం చూద్దాం, రికార్డ్సు ప్రకారంగా ఏ కన్వెన్షన్సు ఉన్నాయో ఆ విధంగా పోతే మాకు అబ్జక్షన్ లేదు, కాని మేము లేనప్పుడు రూల్సు రీయిటరేట్ చేశామని కొత్తగా పెట్టారు. నేను ఈ హౌస్‌లో ముఖ్యమంత్రిగా 9 సంవత్సరాలు ఉన్నప్పుడు జీరో అవర్లో ఎన్నో సమాధానలు చెప్పాము.

మిస్టర్ స్పీకర్: రియిటరేట్ అంటే పాటిస్తున్నాము అన్న మాట. గతంలో ఉన్నవి అన్ని పాటిస్తున్నాము.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇంతకుమునుపు కన్వెన్షన్సు ఉన్నాయి, ప్రాక్టీసెస్ ఉన్నాయి కాదనలేము, అవి కూడా మీరు ఒకసారి వినాలి. మిమ్ములందరిని ఒకటి కోరుతున్నాను. ఈ ఇస్యూ చాలా ఇంపార్టెంటు కాబట్టి ఇప్పుడే స్పెషల్ మెన్షన్ మాకు ఇవ్వండి మాట్లాడుతాము. తరువాత మీరు తీసుకోండి మా ఉద్దేశ్యం కూడా మీకు సహకరించాలని కాని మా ప్రొటెస్టు, మా ఆవేదన కూడా ప్రజలకు తెలియాలి అనుకుంటున్నాము. ఇప్పుడు నోముల నరసింహయ్యగారు ప్రతిపక్షనాయకులు చెప్పారు, ఇది మీ బాధ్యత కాదా? మిమ్ములను అడుగుతున్నాము. ఈ బాధ్యత నుంచి తప్పించుకుంటున్నారని మిమ్ములను అడుగుతున్నాను. హత్యా రాజకీయాలు జరుగుతున్నాయి, హింసను కండెమ్ చేద్దాము, స్పెషల్ మెన్షన్ తీసుకోండి, రేపటి నుంచి ఫుల్‌స్టాప్ పెడుదాము, అప్పటి నుంచి ముందుకుపోదాము, అందుకని చెప్పండి.

మ.1.40

MR. SPEAKER: Contd., : Try to understand this. Zero Hour is a kind of flexibility which this House has adopted to make up the issues which occured recently. ఒక గంట, అరగంట క్రితమో లేక అర్ధరాత్రో జరిగిన సంఘటనలను ఈ సభ దృష్టికి తీసుకువచ్చి, ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేయాలనే ఉద్దేశ్యంతో దీనిని తీసుకోవటం జరిగింది. ఇప్పుడు మీరు ఒక ఇస్యూ రెయిజ్ చేశారు. You are asking me to convert it into Special Mention. Even if it is converted into Special Mention, there will be no discussion on Special Mention. మీరంతా సీనియర్ సభ్యులు. ఈ ఇస్యూ ఇంకా మీరు రెయిజ్ చేయాలని భావించినట్లయితే there are different forms to raise an issue. I have clarified what Zero Hour is, and I have clarified what a Special Mention is. There cannot be a ruling on the rules established. They have to be followed in their true spirit.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, మేము సభలో జరుగుతున్న ఈ విషయాలపట్ల తీవ్రమైన విచారాన్ని వ్యక్తంచేశాము. ఎవరైనా దీనిని రెక్టిఫై చేసుకోవాలని చెప్పాము. జరిగిన హింసను తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇవన్నీ మర్చిపోయి, అధికారం కోల్పోయి, సహనం కోల్పోయి ప్రతిపక్ష నాయకులుగారు సహస్రం మాట్లాడితే ఎట్లా? హింసను వ్యతిరేకించేదాంట్లో మేము ఎప్పుడూ ఉంటాము. వ్యక్తిగత హింసను మానుకోవాలని కోరుతున్నాము. దయచేసి అర్ధంచేసుకోవాలి.

మిస్టర్ స్పీకర్: ఈ ఇస్యూను షార్ట్ డిస్కషన్‌లో టేకప్ చేశాము. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ ఉద్దేశ్యం ఏమంటే ఈ చర్చను కంప్లీట్ చేయాలని, ఒక మెస్సేజ్ పంపించాలని వారు అడుగుతున్నారు. దీనిపై నా ఛేంబర్స్‌లో ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెడతానని నేను చెప్పాను. వారు హౌస్‌లో చర్చ కావాలంటున్నారు. What is your opinion on this?

శ్రీ నోముల నరసింహయ్య: దీనికి సంబంధించి రోల్ మారిందని వారు చెబుతున్నారు. రోల్ మారిందో లేకపోతే అర్ధాలే మారాయో నాకు తెలియదుగాని హింసకు సంబంధించినంతవరకు పోలీసులకు సంబంధించిన విషయాలను పూర్తిగా మనం ఇక్కడ చర్చించలేము. అన్ని విషయాలను హోంమినిస్టర్‌గారు కూడా డిస్‌క్లోజ్ చేయలేరు. అందువల్ల మీ ఛేంబర్‌కు అపోజిషన్ లీడర్‌గారిని, ముఖ్యమంత్రిగారిని, మిగిలిన ఫ్లోర్ లీడర్స్ అందరినీ పిలవండి. పిలిచి జరుగుతోన్న సంఘటనలకు ఫుల్‌స్టాప్ పెట్టే పనిచేయాలి. ఇక్కడ చర్చించాలంటే ఎట్లా సాధ్యపడుతుంది? నిన్న చర్చించాము, అయినదా? నాలుగు గంటలు చర్చించాము, అయినదా? ఇది చర్చించబడాలి, ఖచ్చితంగా ఇది కర్బ్ చేయబడాలి. కాని ఈరకంగా ఒక కన్‌క్లూజన్‌కు రాలేము. దయచేసి

అర్దంచేసుకుని తమరి ఛేంబర్‌లో పెట్టండి. అందరినీ పిలవండి. కేటగారికల్‌గా చర్చిద్దాము. హింసను ఆపటానికి అన్ని విధాలుగా ప్రయత్నిద్దాం.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి: నిన్న మాపార్టీ వైఖరి స్పష్టంగా తెలియపరచాము. హత్యలను ఎవరూ సహించరు, హత్యా రాజకీయాలు వద్దని మేము చెప్పాము. కమ్యూనిస్ట్‌లు ఎప్పుడైనా హింసను ఖండించటమే ధ్యేయంగా పెట్టుకున్నారు. హత్యా రాజకీయంవల్ల ఏ సమస్యా పరిష్కారం కాదు. హౌస్‌లో నిన్నా, మొన్నా మూడు, నాలుగు గంటలపాటు చర్చించాము. దీనివల్ల ఫలితాలు రావు. ఫ్లోర్ లీడర్స్ అందరినీ పిలి ప్రధాన ప్రతిపక్ష నాయకులు, ముఖ్యమంత్రిగారు అందరి సమక్షంలో ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృ తం కాకుండా చూడాలి. ఈనాడు తెలుగుదేశం పార్టీవారికిగాని, మరొక పార్టీ వారికిగాని జరగవచ్చు. ఈ విధానం పోవాలి. దీనిపై స్పష్టంగా చర్చించుకుందాము, కూలంకషంగా సమావేశంలో చర్చించుకుందాము.

MR. SPEAKER: Now, Zero Hour. Venkat Reddygaru.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి: అధ్యక్షా, ............... (అంతరాయం)

శ్రీ ఇ. దయాకరరావు(వర్ధన్నపేట): మీ అభిప్రాయం ఏమిటో చెప్పలేదు.

మిష్టర్ స్పీకర్ : మీరు వేరే రూపంలో రండి, అప్పుడు మీకు అవకాశం ఇస్తాను. ఆవిధంగా చేస్తే మీకు చర్చించే అవకాశం వస్తుంది. అప్పుడు ఆ అవకాశాన్ని మీరు ఉపయోగించుకోవచ్చు. లేదంటే నా ఛేంబర్‌లో ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెడతాను, అక్కడకు రండి.

శ్రీ పి. కేశవ్: వారు చెప్పిన దానిపైన మీ రియాక్షన్ కావాలి.

MR. SPEAKER: Further discussion on this subject will not be allowed at all. You come in a different form. Then you will be given an opportunity. I made myself very clear. There are two issues. ఒకటేమిటంటే ఫ్లోర్ లీడర్స్ అందరితో నా ఛేంబర్‌లో సమావేశం పెడతాను. అప్పుడు మీ, మీ అభిప్రాయాలను తెలియచేయండి. రెండవ విషయం ఏమంటే, మీరు ఇక్కడే చర్చ జరగాలని భావించినట్లయితే వేరే ఫామ్‌లో రండి. డెఫినెట్‌గా నేను ఎలౌ చేస్తాను. For that, you have to come in a different. Then we will take up discussion. శాసనసభ గత సమావేశాల్లోనూ, ఈ సమావేశాల్లోనూ ఇదే సబ్జక్ట్ డిస్కషన్‌కు వచ్చింది. చాలాసేపు చర్చ జరిగింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మీరు సి.పి.ఐ., సి.పి.ఎమ్. వారిని అడిగారు. అదేవిధంగా బి.జె.పి. వారిని, మిగిలిన ఫ్లోర్ లీడర్స్ అందరినీ అడిగితే వారు కూడా వారి అభిప్రాయాలను చెబుతారు. అప్పుడు ఒక ఐడియా వస్తుంది. మేము కూడా మా అభిప్రాయం చెబుతాను.

మిష్టర్ స్పీకర్: మీ అభిప్రాయం చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: వారు చెప్పిన తరువాత చెబుతాము. ఇప్పుడు మేము బాధితులం. కాబట్టి మేము ముందు మా అభిప్రాయం చెప్పేకంటే మిగిలిన వారి అభిప్రాయాలను ముందుగా తీసుకోండి. మేము కూడా ఒప్పుకుంటాము.

మిస్టర్ స్పీకర్: దీంట్లో రెండు ఆప్షన్స్ ఉన్నాయని చెప్పాను. కావాలంటే ఫ్లోర్ లీడర్స్ డిస్కషన్ నా ఛేంబర్‌లో పెడతాను. దీనిపై 2 గంటలపైన డిస్కషన్ అయిపోయింది కాబట్టి ఫర్‌దర్‌గా ఈ ఇష్యూని ఓపెన్ చేయటానికి వీలులేదు. You have to come in a different form, I will allow you.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: సి.ఎమ్.గారిని రమ్మనండి, మేము కూడా వస్తాము. కూర్చుని మాట్లాడుకుని ఈ సమస్యకు ఫుల్ స్టాప్ పెట్టాలి.

MR. SPEAKER: I will call you to my Chambers.

SRI N. CHANDRABABU NAIDU: Including C.M. మీ ఛేంబర్‌లో మీటింగ్ పెట్టినప్పుడు ముఖ్యమంత్రిగారు రాకుండా రోశయ్యగారు వస్తే ఉపయోగం ఏమిటండీ? ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ ఏదో ఒక పేరు కోసం కాదు, ఒక పర్పస్ కోసం పెట్టాలి. ముఖ్యమంత్రిగారిని కూడా మీటింగ్‌కు పిలిపిస్తారా, చెప్పండి.

MR. SPEAKER: I will fix a convenient time for all of you.

SRI N. CHANDRABABU NAIDU: Including C.M.

MR. SPEAKER: When I said Floor Leaders, what does it mean?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: వారు హౌస్‌లోకి రారు, సమాధానం చెప్పరు. ఫ్లోర్ లీడర్స్ అని ఎవరినో పిలిస్తే అది కరెక్ట్ కాదు. సి.ఎమ్.గారిని పిలుస్తారో, లేదో క్లియర్‌గా చెప్పండి..

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ప్రతి సమస్యకు ఏదో ఒకచోట పరిష్కారం కావాలి. సబబా, కాదా అనేది కూడా రావటంలేదు.

మిస్టర్ స్పీకర్: ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ నా ఛేంబర్‌లో పెడతానని రెండు రోజులనుండి చెబుతూ వస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య: ముఖ్యమంత్రిగారు రావాలని అడిగారు. ముఖ్యమంత్రిగారు రావటానికి అభ్యంతరం లేదు, వస్తారు. ముఖ్యమంత్రిగారు రావాలని కోరటం వరకు అయితే ఫర్వాలేదు. ''ఆయన సభకు రాడు, ఆయన ఎక్కడ ఉన్నాడో తెలియదు'' అని అనటం చాలా అన్యాయం. ఈరోజు ప్రధానమంత్రిగారు మన రాష్ట్రానికి వచ్చారని మీకు తెలిసి ఉండి కూడా ఆ రకమైన వ్యాఖ్య చేయటం సబబా? వారు బి.ఎ.సి.కి వచ్చారు. వారు ఇక్కడే ఉన్నారు, ఖాళీగా ఉన్నారు. అయినప్పటికీ బి.ఎ.సి.కి వచ్చారా? రోశయ్యగారు వస్తే ఎట్లా, దేవేందర్‌గౌడ్‌గారు వస్తే ఎట్లా అనే మాట మేము అంటున్నామా? కేకలు పెట్టటం కాదు, సభా సాంప్రదాయాల ప్రకారం నడుచుకుందాము. మీ ఛేంబర్‌లో మీటింగ్ పెట్టండి. ముఖ్యమంత్రిగారు కూడా హాజరవుతారు. సమస్య పరిష్కారం కావాలని కోరుకుంటున్నాము. వారు పదేపదే 'మేము నష్టపోతున్నాము'' అని

అంటున్నారు. వారు కాదు, రాష్ట్రం నష్టపోతోంది. రాష్ట్రంలో ఈ నెత్తుటి ప్రవాహం అక్కర్లేదు. మేము దీనికి వ్యతిరేకం. ఎక్కడ ఇటువంటి సంఘటనలు జరిగినా తీవ్రమైన చర్యలు తీసుకోవటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన సంఘటనపై వివరాలు కనుగొని దోషులను శిక్షించటం జరుగుతుంది. అదేవిధంగా ఈస్ట్ గోదావరి జిల్లాలో జగ్గిరెడ్డిగారి నియోజకవర్గంలో ఒక కాంగ్రెస్ కార్యకర్తను కూడా హత్య చేశారు. ఎవరు, ఏమిటనే విషయాల్లో నేను ఆరోపణలు చేయదలచుకోలేదు, కాని జరుగుతున్నాయి. వీటిని అదుపు చేయాలి. అటువైపుగాని, ఇటువైపుగాని అందరూ కలిసి ఆలోచన చేయాలి. స్పీకర్‌గారు వారి ఛేంబర్‌లో పిలుస్తామన్నారు. తప్పనిసరిగా కూర్చుని సమస్యలు పరిష్కారమయ్యే దిశలో చర్చిస్తే బాగుంటుంది.

MR. SPEAKER: I will fix a convenient date for all the Floor Leaders to meet in my Chambers.

మ. 1.50

( ZERO HOUR )

శ్రీ సిహెచ్ వెంకట రెడ్డిః అధ్యక్షా, ఇది హోమ్ శాఖామాత్యులకు సంబంధించిన విషయం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో శాంతి భద్రతల ను నెలకొల్పాలన్న ఉద్దేశంతో నక్సలైట్లతో సామరస్య పూర్వకమైన వాతావరణంలో చర్చలు జరపడానికి ఇరు వర్గాలు ముందుకొచ్చి వాళ్ల వైపు నుంచి ప్రతినిధులు, ప్రభుత్వం వైపు నుంచి ప్రతినిధులు ఎవరెవరు చర్చల్లో పాల్గొనాలన్న పేర్లను కూడా ప్రకటించడం జరిగింది. అయితే ఇటువంటి తరుణంలో మూడు రోజుల క్రితం నంబూద్రిపాద్ అనే మా టీవీ రిపోర్టర్‌ను ప్రతిఘటన దళానికి చెందిన నక్సలైట్లను ఇంటర్వ్యూ చేశాడన్న నెపంతో నర్సంపేట పోలీసులు అరెస్ట్ చేసి వేధింపులు చేస్తున్నట్లుగా మాకు సమాచారం అందింది. ప్రభుత్వం మధ్య నక్సలైట్ల మధ్య సామరస్య పూర్వక వాతావరణంలో చర్చలు జరిగి సుహృద్భావ వాతావరణం నెలకొనబోతున్న పరిస్థితుల్లో పోలీసులు ఈ విధంగా చేయడం చూస్తుంటే వాళ్లుఇది తెలిసి చేశారా, తెలియక చేశారా లేక పేరలల్ ప్రభుత్వాన్ని నడుపుతున్నారా అన్న అనుమానం కలిగే అవకాశముంది. కాబట్టి పోలీసులు ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సదరు మాటీవీ రిపోర్టర్‌ను అన్యాయంగా అరెస్ట్ చేసి వేధిస్తున్న పోలీసులపై తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. జానా రెడ్డిః అధ్యక్షా, విషయం గురించి పూర్తి సమాచారం తెలుసుకొని, పరిశీలించి తగు న్యాయం చేస్తాను

శ్రీ కె. వెంకట నరసయ్యః అధ్యక్షా,ఖమ్మం జిల్లాలో నాగార్జున సాగర్‌కు మూడేళ్లుగా నీరు రాని పరిస్థితుల్లో సాగర్ క్రింద మెట్ట పంటలు వేయడం జరుగుతున్నది. అందులో భాగంగా మిర్చి పండించడానికి రైతాంగం చర్యలు తీసుకుంటున్నది. అందుకు గాను ఖమ్మం జిల్లా రైతాంగం బోర్లు, బావులు వేసుకొని మిర్చి పండించడం జరిగింది. ప్రారంభదశలో మిర్చి కొనుగోలు కోసం ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ తరుణంలో జిల్లా కలెక్టర్ చొరవతో మార్క్‌ఫెడ్ మిర్చి రైతుల నుండి మిర్చి కొనుగోలు కోసం రైతులకు కూపన్లను ఇవ్వడం ద్వారా కొనుగోలు చేయడం సాగించింది. ఆ విధంగా జిల్లా కలెక్టర్ చొరవతో జిల్లాలోని 8300 మంది రైతులకు మిర్చి కొనుగోలు కూపన్లను ఇవ్వడం జరిగింది. అయితే వారి దగ్గర నుండి మిర్చి కొనుగోలుకు ఏర్పాటు చేయవలసిన అవసరముంది. అది కాక జిల్లాలో ఇంకా మిగిలిపోయిన రైతులు దాదాపు నాలుగు వేల మందికి కూపన్లను అందించవలసిన అవసరముంది. ఇలాంటి పరిస్థితుల్లో

ప్రభుత్వం నుండి మిర్చి కొనుగోలును ఆపుచేయవలసిందిగామార్క్‌ఫెడ్‌కు ఉత్తర్వులందినట్లుగా తెలిసింది. దీనితో మిర్చి రైతులు ఆందోళన చెందుతున్నారు.దీనిని ఆసరాగా చేసుకొని మధ్య దళారులు మార్కెట్‌లో రంగప్రవేశంచేసి రైతుల నుండి తక్కువ ధరకే మిర్చి కొనుగోలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. దానితో మిర్చి రైతుల పరిస్థితి దారుణంగా తయారైంది. దీనిని దృష్టిలో పెట్టుకొని మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలును కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి ఒక రిపోర్ట్ కూడా పంపించినట్లు తెలిసింది. జిల్లా కలెక్టర్ రిపోర్ట్ మేరకు ఖమ్మంజిల్లాలో మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలని కోరుతున్నాను.లేకపోతే మిర్చి రైతులు కూడా పత్తి రైతుల వలే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని, దీనిని నివారించడానికి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం, తగిన చర్యలు తీసుకుంటాం .

శ్రీ కొమిరెడ్డి రాములుః అధ్యక్షా, ఇది ట్రాన్స్‌పోర్టు మినిస్టర్‌గార్కి సంబంధించినది. కరీంనగర్, నిజాంబాద్ రైల్వే లైన్‌కు సంబంధించిన విషయం . కరీంనగర్, నిజాంబాద్ వయా మెట్‌పల్లి, కమ్మరపల్లి రైల్వే లైను దాదాపు 70 ఏళ్ల క్రితం నిజాం ప్రభువుల పాలనలో వేసినది. ఇది ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నది. దీన్ని రూ. 250 కోట్లతో నిర్మించడానికి ప్రతిపాదనలున్నాయి. ఈ సంవత్సరం రైల్వే బడ్జెటులో దీనిని చేర్చించడానికి మన రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాను. బీహార్‌లో లాలూప్రసాద్ యాదవ్ గారు తమ రాష్ట్రానికి ప్రకటించుకున్న ప్రత్యేక ప్యాకేజీ లాగా దీనికి కూడా ఒక ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, ఇది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయం . అయినప్పటికీ సభ్యుల కోరిక మేరకు దీనిని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకపోవడం జరుగుతుంది.

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఇది కూడా మిర్చి రైతులకు సంబంధించిన సమస్యే. మిర్చి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని వారు కోరుతున్నారు. గత సంవత్సరం క్వింటల్‌కు రు.3500/- నుండి రు.4.000/-ల వరకు మార్క్‌ఫెడ్ మిర్చి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన తరువాత ఆ ధర ఈ సంవత్సరం కేవలం రు.2700 /- వరకు మాత్రమే కొనడం జరుగుతున్నది. ఇంతకు ముందు గౌ.సభ్యులు చెప్పినట్లు ఒక్క ఖమ్మం జిల్లాలోనే వేలాది బస్తాల మిర్చి సరియైన ధర రానందు వల్లనూ, మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలను ఎత్తివేసినందుననూ మిర్చి కొనుగోళ్లు ఆగిపోయాయి. ఈ కొనుగోళ్లు ఆగిపోయినందువల్ల రైతుల విన్నపం మేరకు కొనుగోళ్లను జూలై ఆఖరు వరకు మాత్రమే కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. గతంలో కొనుగోళ్లు జరిపిన రైతులకు ఇప్పటి వరకు దాదాపు నెలా పది హేను రోజులైనప్పటికీడబ్బు చెల్లించలేదు. కారణమడిగితే నాఫెడ్ నుండి డబ్బు రానందువల్ల ఆ డబ్బు చెల్లించలేకపోయామని మార్క్‌ఫెడ్ వారు చెబుతున్నారు. కాబట్టి మిర్చి రైతులకు చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా మార్క్‌ఫెడ్ మిర్చి రైతుల నుంచి కొనుగోళ్లు ఆపేసిన తరువాత మధ్యదళారులు రంగప్రవేశం చేసి క్వింటాల్‌కు కేవలం రు.500 చొప్పున చెల్లిస్తామంటున్నారు. ఇటువంటి పరిస్థితులలో మిర్చి రైతులు కూడా పత్తి రైతుల లాగా ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదముంది. కాబట్టి మిర్చి

రైతులకు తగిన గిట్టుబాటు ధర కల్పించడానికి, వాళ్ల దగ్గర మిగిలిపోయిన మిర్చిని కొనుగోలు చేయడానికి ఒక ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మి నారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. దీనిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎ. గోవింద నాయక్ః స్పీకర్ సార్, ఇది గిరిజనులకు సంబంధించిన చాలా బాధాకరమైన విషయం. మీద్వారా దీన్ని హోం మినిష్టర్‌గారి దృష్టికి తీసుకెళ్లదలుచుకున్నాను.
మ.2.00

పంచాయతీరాజ్ ఎలక్షన్స్ అయిన తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం గిరిజనులను పెట్టిన బాధలు అన్నీ ఇన్నీ కావు. చోడీఘర్ తేరీమేరీ మండల్, చోర్‌పల్లి, సిర్పూర్, జైనూర్ మండలాలలో బ్లాస్టింగ్‌ల పేరు మీద, నక్స లైట్లకు భోజనం పెట్టారని వందల మంది గిరిజనులను, గిరిజన నాయకులను, గిరిజన సోదరులను తీసుకెళ్లి పోలీసు స్టేషన్‌లో పెట్టి, నెలల తరబడి అక్కడ పెట్టి వారిని నానా హింసలు పెట్టి, దెబ్బలు కొట్టి ఇబ్బందులు పెడుతున్నారు. నెల రోజుల తర్వాత కోర్టునుంచి బెయిల్ తీసుకొచ్చిన అనంతరం కూడా రోజూ వందల మంది గిరిజనులు పోలీసు స్టేషన్‌లో అటెండెన్స్ ఇస్తున్నారు, ఇది చాలా బాధాకరమైన విషయం . వాళ్ల పంట లను పిట్టలు, జంతులు, పశువులు తినిపోతున్నాయి. సర్వం కోల్పోయి తిండిలేక బాధలు పడుతున్న గిరిజను లను రోజూ పోలీసు స్టేషన్‌లో నానా బాధలు, ఇబ్బందులు పెడుతున్నారు. టిఆర్ఎస్‌కు ఓటు వేశారని అక్కడి సర్పంచులను, మండల పరిషత్ అధ్యక్షులను, ఎంపిటిసి ల చేత ఆంధ్రా ప్రాంతం నుంచి అక్కడ ఎపాయింట్ అయిన ఎస్. ఐ. లు రాజీనామా చేయించి వాళ్లంతా తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయినట్లు అడ్వర్ట యిజ్‌మెంట్స్ ఇస్తున్నారు. నానా హింసలు పెడుతున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంఎల్ఏ రాథోడ్ రమేష్ గతంలో ఒక గిరిజనునికి పురుంపూర్ గ్రామంలో స్వయంగా తన సొంత కారుతో టక్కరిచ్చి చంపేశారు. చచ్చిపోయి వారు ఏడుస్తుంటే, 18 మంది గిరిజనులపైన ఉల్టా కేసులు పెట్టి కడెం పోలీసు స్టేషన్‌లో పెట్టి నానా బాధలు, హింసలు పెడుతున్నారు, వాళ్లను రోజూ కోర్టుకు నడిపిస్తున్నారు, ఇది చాలా బాధాకర మైన విషయం . కావున వాళ్లపై ఉన్న కేసులను ఎత్తేసి గిరిజనులను ఆదుకోవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. ఈ విషయాన్ని పరిశీలించి తగిన సమాధానం ఇస్తాను.

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు)ః అధ్యక్షా, మా ప్రాంతంలో మార్కెటింగ్ సదుపాయం లేదు. పైగా పాడేరు నియోజకవర్గంలో అదేవిధంగా 11 మండలాలలో గిరిజన ప్రాంతం వుంది. ఈ ఏరియాలో పనస అనే ఫలసాయం వుంది. ఏజన్సీ ఏరియాలో పనస తోటలన్నీ కూడా పట్టా భూముల్లోనే వున్నాయి. ఈ తోటల నుంచి వచ్చిన ఫలసాయాన్ని(పనస కాయలు,పనస ఫలాలు, పనస పిక్కలు) గిరిజనులు మార్కెటింగు సదు పాయం ఉన్న మైదాన ప్రాంతానికి వాహనాల ద్వారా తీసుకెళుతున్నపుడు ఫారెస్ట్ డిపార్టుమెంటు వారు వాహనా లను పట్టుకుని ఒక్కొక్క వాహనం దగ్గర సీనరేజి పేరుతో రూ. 5 వేల నుంచి రూ. 6వేల వరకు వసూలు చేస్తు న్నారు. ఆ ట్రైబల్ ఏరియాలో మార్కెటింగ్ సదుపాయం లేదు, గిరిజన కార్పోరేషన్ కొనడం లేదు, అలాగే

ఫారెస్ట్ డిపార్టుమెంటు కొనడం లేదు. మైదాన ప్రాంతంలో కూడా ఆ ఫలసాయాన్ని అమ్ముకోవడానికి అవకాశం లేకుండా చేస్తున్నారు. ఆవిధంగా ఫారెస్ట్ డిపార్టుమెంటు వాళ్లు ఎందుకు వసూలు చేస్తున్నారు? పట్టా భూముల్లో పండిన ఫలసాయం మీద ఫారెస్ట్ డిపార్టుమెంటుకు ఏమి హక్కు వుంది? జిసిసి కు వున్న రైట్ ఏమిటి? తమ తోటల నుంచి వచ్చిన ఫలసాయాన్ని తమకు నచ్చిన చోట అమ్ముకోవడానికి గిరిజనులకు హక్కు వుందా, లేదా? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు: అధ్యక్షా, పాడేరు నియోజకవర్గ శాసనసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. వారికి తగిన సమయంలో రిప్లై ఇస్తాను.

శ్రీ సిహెచ్. జగ్గిరెడ్డి (కొత్తపేట): అధ్యక్షా, చాలా మంది పెద్దలు మాట్లాడుతూ తమతమ నియోజకవర్గాల గురించి చెప్పడం జరిగింది. అనంతపురం జిల్లాలో జరిగిన విషయాలను కూడా వారు ప్రస్తావించడం జరిగింది. అందులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను కేవలం కాంగ్రెస్ పార్టీ వాళ్లే చంపుతున్నారని ప్రతిపక్షం వారు ఆరోపించారు. అధ్యక్షా, కొత్తగా ఈ చట్టసభకు వచ్చిన మేమంతా బాధ పడుతున్నాం . మంచి కార్యక్రమాలు చేద్దామని మొట్టమొదటిసారిగా ఈ సభకు వచ్చిన మమ్ములను ఈవిధంగా అవమానించడం తగదని ప్రతిపక్ష నాయకులకు మనవి చేస్తున్నాను. మొన్న మా నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల సమయంలో కొంత ఉద్రిక్తత చోటు చేసుకోవడం సహజమే . ఇరు వర్గాలైన తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తల మధ్య గొడవ జరిగితే అక్కడ వున్న పోలీసు స్టేషన్లో తెలుగుదేశం వాళ్లు కాంప్లెయింట్ చేస్తే కేసు రిజిస్టర్ కావడం జరిగింది. ఆరోజు అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలను నిర్దాక్షిణ్యంగా కొట్టడం జరిగింది. అక్కడ వున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చాలా క్లియర్‌గా చెప్పారు, వారం రోజుల్లో మీలో (కాంగ్రెస్) ఐదుగురిని హతమారుస్తామని చెప్పారు. ఆవిధంగానే ఆరోజున్నటువంటి వారిలో ఒకరిని చంపి అక్కడ వున్న గోదావరిలో పడేసిన సన్నివేశాన్ని మీముందు పెడదామనుకుంటే, కొత్తగా వచ్చిన శాసనసభ్యులకు మాట్లాడే అవకాశం లేకుండా చేస్తున్నారు ప్రతిపక్ష నాయకులు . జరిగిన సంఘటన మీద తక్షణమే ప్రభుత్వం స్పందించాలి. తెలుగుదేశం వాళ్లను కోరుతున్నాను, మీరు ఈ మారణకాండను ఆపండి, మేము చంపడం లేదు, అలాగే ఇక్కడ వున్న వారెవరూ కూడా దాన్ని ప్రోత్సహించడం లేదు. అటుగాని, ఇటుగాని జరిగిన ఎలక్షన్సను దృష్టిలో పెట్టుకుని కొన్ని సంఘటనలు జరుగుతున్నాయి . వాటిని హోంమినిస్టర్ గారి దృష్టికి తీసుకొద్దాం . తెలుగుదేశం పార్టీ వారు గాని, కాంగ్రెస్ వాళ్లు గాని ఎవరైనా సరే న్యాయం అడుగుదామని ఈ సభాముఖంగా మనవి చేస్తున్నాను. ఇప్పటి వరకు అక్కడ పోస్ట్‌మార్టం రిపోర్టు కూడా బయటకు రాలేదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: వారి నియోజకవర్గంలో జరిగిన ఇన్సిడెంటు గురించి చెప్పారు.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ఆ కేసు విషయం నాదృష్టికి వచ్చింది. దాన్ని నేను పరిశీలిస్తున్నాను.
మ.2.10

శ్రీ పి.సత్యనారాయణ(పెనుగొండ): అధ్యక్షా, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లా రైతాంగానికి మరియు పరిసర ప్రాంత రైతులకు సంబందించి సర్ ఆర్థర్‌కాటన్ గారు ధవళేశ్వరం దగ్గర కట్టిన ప్రధాన ఆనకట్టకు బ్రీచ్

ఏర్పడ్డ తరువాత దాని బాగోగులు చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నప్పటికి, గత ప్రభుత్వం సరైన పద్ధతిలో స్పందించకపోవడం వల్ల రబీ సీజన్‌లో వ్యవసాయదారులు, వ్యవసాయకూలీలు ఇబ్బందిపడ్డ విషయం మీకందరకు తెలుసు. గతంలో కాంగ్రెసు పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది.

గోదావరియొక్క ఆనకట్ట పై భాగాన మేట వేయడం వల్ల నీటి స్టోరేజ్ నిల్వలు తగ్గిపోవడం వల్ల రబీ సీజన్‌లో రైతులు, రైతు కూలీలు చాలా కష్టాలు పడ్డారు. రబీ సీజన్‌లో మేటలు తీయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. గత ప్రభుత్వానికి ప్లానింగ్ లేకపోవడం వల్ల ఆ విధంగా జరిగింది. ఈసారి వచ్చే రబీ సీజన్‌లో తిరిగి కరవు, కాటకాలు రాకుండా చూడాలంటే గోదావరి ధవళేశ్వరం వద్ద ఉన్న ఇసుక మేటలను తీయాలి. కాంగ్రెసు ప్రభుత్వంలో ట్రెచ్చర్లను ఉపయోగించి మేటలను తీయడం జరిగింది. పది సంవత్సరాల నుండి ఆ మేటలను తీయలేదని తెలియచేస్తున్నాను. అందువల్ల రిజర్వాయర్ పరిమాణం తగ్గిపోవడం వల్ల రైతుల యొక్క విధానానికి దెబ్బతగిలేలా ఉంది. ప్రభుత్వం ఈ ఆనకట్టల పై భాగాన ఉన్న ఇసుకను ట్రెచ్చర్లను ఉపయోగించి మేటలను తీసి, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల రైతు కూలీలను ఆదుకోవాలని కోరుతున్నాను. వర్షాకాలంలో ఈ చర్యలు తీసుకుని ఇసుక మేటలను తీసి రైతులను, రైతు కూలీలను ఆదుకోవాలని కోరుతున్నాను. అత్యవసర ప్రణాళిక ద్వారా దీనిని అమలు చేయవలసిందిగా కోరుతున్నాను. 1986 లో పశ్చిమ గోదావరి జిల్లాలో ఉన్న పెనుగొండ నియోజక వర్గం వద్ద ఉన్న బ్రీచ్ పడింది. ఆనకట్టలను గట్టిగా చేయాలని ఆలోచన చేసినప్పటికి పటిష్టకరంగా కాంక్రీట్ చేయకపోవడం వల్ల మరల బ్రీచ్ ఏర్పడింది. పశ్చిమ గోదావరి జిల్లాలోని నా నియోజక వర్గంలో ఎక్కువ భాగం ఉంది. పశ్చిమ భాగాన ఉన్న ఏటి గట్టున కాంక్రీట్ పటిష్టంగా చేయవలసిన అవసరం రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం మీద కూడా ఉంది. ఆనకట్టలు పటిష్టం చేసి , రోడ్లు వేయడానికి గత ప్రభుత్వం ఆలోచన చేసింది. వాటిని పూర్తి చేయాలని కోరుతున్నాను. ధవళేశ్వరం నుండి నర్సాపూర్ గోదావరి ఆనకట్ట వరకు కాంక్రీట్ వర్క్ చేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. వారికి రిప్లై ఇస్తాము.

## 2004-2005వ సంవత్సరానికిగాను ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) పై చర్చ

శ్రీ గాదె వెంకట రెడ్డిః అధ్యక్షా, 2004-05 సంవత్సరానికిగాను రోశయ్యగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను బలపరుస్తూ కొన్ని విషయాలు సభ ముందుకు తీసుకురావాలనుకున్నాను. గత ప్రభుత్వం నుండి సంక్రమించిన అప్రయోజనకరమైన, అనుత్పాదకమైన పనులు చేపట్టడం వల్ల రుణ భారం విపరీతంగా పెరిగింది. దానిని దృష్టిలొ పెట్టుకొని ఆర్థిక ఇబ్బందులున్నప్పటికి కూడా రోశయ్యగారు బడ్జెట్‌ను చక్కగా ప్రవేశపెట్టడం జరిగింది. ఆర్థిక వ్యవస్థలో ప్రతిభ గల ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది. అది మీకు తెలుసు. రాజశేఖరరెడ్డిగారు పాద యాత్ర, నాయకులందరూ బస్సు యాత్రలు, ప్రజాహిత యాత్రలు, ప్రజా చైతన్య యాత్రలు చేశారు. ఆ సమయంలో చాలా వాగ్దానాలు చేశారు. నాయకులు కొన్ని విషయాలు మనవి చేయడం జరిగింది. సమస్యలను, వారు చేసిన వాగ్దానాలను, ప్రణాళికలను మేళవించి రూపొందించిన బడ్జెట్ ఇది అని మనవి చేస్తున్నాను. రైతుల సంక్షేమం, బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రవేశ పెట్టారు. పన్ను పోటు లేని బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు వారిని హృదయపూర్వకంగా

అభినందిస్తున్నాను. ఇది వరకు చేసిన బడ్జెట్‌ల లాగా కాకుండా చాలా వివరణగా ఇచ్చారు. గత ప్రభుత్వం చేసిన విధానాలను తెలుపుతూ అవి ఏ విధంగా పద్ధతి ప్రకారం లేవో తెలుపుతూ, వాస్తవానికి అవి ఎలా ఉండాలో చెబుతూ, ప్రభుత్వం చేయబోయే కార్యక్రమాలను వివరించడం జరిగింది. నేను గతంలో నాలుగైదు బడ్జెట్‌లు చూశాను. వాటన్నింటికంటే ఇది చాలా వివరంగా ఉంది. ఓరియంటెడ్ బడ్జెట్ అని చెప్పక తప్పదు. దాని గురించి తరువాత చెబుతాను. రాజశేఖర్ రెడ్డిగారు ఎప్పుడు చెప్పినా ఇందిరమ్మ రాజ్యం వస్తుంది, మా పార్టీని గెలిపించండని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే 1971లో జరిగిన ఎన్నికలలో బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించారు. అమ్మ అమ్మ అని పేరు తెచ్చుకున్నరామె. ఇందిరమ్మగారు 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని 1972-73లో ప్రవేశ పెట్టారు. ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం ప్రప్రథమంగా ప్రవేశపెట్టి, వేగవంతం చేశారు. దళితులు, వెనుకబడిన వర్గాల వారున్నారు. కనీసం ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే బాగుండదని మొదలు పెట్టిన కార్యక్రమం ఇందిరమ్మ కార్యక్రమం . ఇళ్ల స్థలాలు ఇచ్చాము. వారికి ఇళ్లు కట్టించే కార్యక్రమం చేయాలని నిర్ణయం చేశారు. సమాజంలో బలహీన వర్గాలు, పేదలు, గిరిజనులు, దళితులు ఉన్నారు . వారికి ఆర్థికంగా సహాయం చేయలేకపోయామని, వారిని కూడా ఆర్థికంగా బలోపేతం చేసి సమాజంలో వారికి గుర్తింపు తేవాలని, వారి ఆత్మగౌరవాన్ని పెంచాలని ఇందిరాగాంధీగారు ఆ కార్యక్రమం కూడా చేశారు. చిన్నకారు, సన్నకారు రైతులకు సకల సౌకర్యాలు కలుగచేయాలని భావించి , అటువంటి కార్యక్రమాలు కూడా ఇందిరమ్మగారు చేశారు. బ్యాంకులను జాతీయం చేశారు. సమాజంలోని సంపద కొద్దిమంది పారిశ్రామిక వర్గాలకే కాకుండా అందరికి అందాలని, వ్యవసాయ కార్మికులు, వ్యవసాయదారులు, బలహీన వర్గాల వారిని ఆదుకోవాలని ఆలోచించారు. ఆ విధంగా వారికోసం 20 సూత్రాల కార్యక్రమం ప్రవేశ పెట్టారు. అది ప్రధానమైనది. అందుకే దళితులు, పేద, బలహీన వర్గాల వారికి న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో రాజశేఖర్ రెడ్డిగారు ఇందిరమ్మ రాజ్యం, ఇందిరమ్మ రాజ్యం అని చెబుతూ వచ్చారు. ఈ బడ్జెట్‌లో ప్రధానమైన అంశాలు ప్రస్తావిస్తాను. 1978లో మొట్టమొదటిసారిగా ఇందిరా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అప్పుడు మన పాత ముఖ్యమంత్రిగారు లేరు. వారు కాంగ్రెసు పార్టీ నుండి గెలిచారు. 1983లో కీర్తి శేషులు ఎన్‌టి.రామారావుగారు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. అప్పుడు వారి అల్లుడు చంద్రబాబు నాయుడుగారు, ఎన్‌టి.రామారావుగారు ఎక్కడి నుండి పోటీ చేస్తే నేను కూడా అక్కడి నుండే పోటీ చేస్తానని అన్నారు. ఎన్నికలలో భారీ మెజారిటీతో తెలుగుదేశం పార్టీ గెలిచింది.

మ.2.20

కనీసం ఒక్క సంవత్సరం దాటగానే యన్.టి. రామారావు గారి పార్టీలో చేరాడు. పార్టీలో చేరడం గురించి నేను తప్పుగా మాట్లాడడం లేదు. పార్టీలో చేరి చక్రం తిప్పాడనే మాట మాత్రం మనవి చేస్తున్నాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ డి. నరేంద్రకుమార్ : స్పీకర్ సర్, వెంకట రెడ్డి గారు మాట్లాడే ముందు మా సభ్యులందరికీ కూడా మీరు ఒక మాట చెప్పారు. గాదె వెంకటరెడ్డి గారు సీనియర్ శాసనసభ్యులు. వారి అనుభవం సభకు, సభ్యులకు అవసరం కాబట్టి మీరందరూ దయచేసి కూర్చోండి, వారి ప్రసంగంపై కాన్‌సెన్‌ట్రేషన్ చేయండి అని చెప్పారు. వారు బడ్జెట్ మీద ఏవిధంగా మాట్లాడుతారో అని మేమంతా ఆసక్తిగా కూర్చుంటే ఆయన రాజకీయాల గురించి, లేకపోతే గతంలో ఎవరు ఎక్కడున్నారు, ఏ పార్టీలో నుండి ఎవరెటుపోయారు, ఏవరు ఏ రకంగా చేశారు అనే విషయాలపై మాట్లాడుతున్నారు. ఈ విషయాలన్నీ ప్రజలకు తెలుసు. ఇక్కడ బడ్జెట్ గురించి

మాట్లాడితే వారి అనుభవం మాకు బాగా ఉపయోగపడుతుంది కాని ఎప్పుడో జరిగిన అప్రస్తుతమైన విషయాల గురించి మాట్లాడకుండా వుంటే బాగుంటుంది.

MR.SPEAKER: He is just warming up. It is o.k.

శ్రీ గాదె వెంకటరెడ్డి : అధ్యక్షా, అందువలన చంద్రబాబు నాయుడు గారు పార్టీలో చేరి, చక్రం తిప్పాడు. దాని గురించి మేము ఏమీ అనడం లేదు. అతని శక్తిసామర్థ్యాల గురించి మేము ప్రశంసిస్తున్నాము. 1985 ఎన్నికలలో పోటీ చెయ్యలేదు కాని 1989 ఎన్నికలలో పోటీ చేసి గెలిచాడు. దానిని గురించి వదిలిపెట్టండి. 1994 ఎన్నికలలో ఎవరి సహకారంతోనైనా గాని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిచి 259 సీట్లు యన్.టి. రామారావు గారికి రావడం జరిగింది. ఆ మెజారిటీ ఎవరి పేరున, ఎట్లా వచ్చాయంటే యన్.టి. రామారావు గారి వలన వచ్చాయి. దానిని తెలుగుదేశం పార్టీ సభ్యులు మర్చిపోకూడదని మనవి చేస్తున్నాను. ఆ రోజున ఈ ఓట్లన్నీ చంద్రబాబు నాయుడి పేరు చెబితే రాలేదు. యన్.టి. రామారావు గారి పేరు చెబితేనే వచ్చాయి. 1994లో ఎన్నికలు జరిగాయి. కాని పాపం ఆయనకు .....

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

రాజకీయ విశ్లేషణ చెయ్యనివ్వండి. I am yileding for everybody. I am not distorting any facts at all.

శ్రీ గాదె వెంకటరెడ్డి : అధ్యక్షా, ఈ సందర్భంగా ఒక్క మాట చెప్పదలచుకున్నాను. ఆయనను నమ్మి యన్.టి. రామారావు గారు ఆర్థిక శాఖ, రెవిన్యూ శాఖ అప్పగించారు. రాజకీయ విశ్లేషణ వుండాలి గాని గత చరిత్ర మరచిపోకూడదు. ఈ విషయంలో మిమ్ములను తప్పు పట్టలేదు కాని ఆ విషయాలను ఒకసారి సంహావలోకనం చేసుకోమని మనవి చేస్తున్నాను. తరువాత రాజకీయాల వలన యన్.టి. రామారావు గారు ఏ విధంగా పోయారో మీకందరికీ తెలిసిన విషయమే. మేమంతా అప్పుడు అపోజిషన్ పార్టీలో వున్నప్పుడు ఇక్కడే వెంకట రెడ్డి గారి సీట్లో కూర్చున్నాడు. అయ్యా, నన్ను పదవీచ్యుతిడిని చేశారు, తీసివేశారు, నేను ఎందుకు దిగిపోవలసి వచ్చిందో, కారణాలు ఏమిటో చెప్పుకోడానికి కనీసం అవకాశం కూడా ఇవ్వలేదని బాధతో కన్నీరు పెట్టుకొని యన్.టి. రామారావు గారు మా ప్రక్కనుండే నడచివెళ్లారు. ఈ విషయాలన్నీ ఎందుకు చెబుతున్నానంటే వీటన్నింటిని కూడా మీరు జ్ఞాపకం పెట్టుకోవలసిన అవసరమున్నది. అధ్యక్షా, 1999లో జరిగిన ఎన్నికలలో గాని ........

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

I am not yielding. 2004లో జరిగిన ఎన్నికలలో గాని యన్.టి. రామారావు గారి బొమ్మ పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారంటే వారిని మనం ఏమనాలి. యన్.టి. రామాగారిని పదవీచ్యుతిడిని చేసింది వారు. పాపం కాలం కలిసిరాక పోయాడు. వారు మళ్లీ యన్.టి. రామారావుగారి బొమ్మ పెట్టుకొని వారి ఆశయాలకు కట్టుబడి వుంటాము, వారి రాజ్యాన్ని తీసుకువస్తామని ఎన్నికలలో చెప్పారు. వారి రాజ్యం ఎప్పుడో పోయింది. వారు చెప్పిన కార్యక్రమాలు ఎప్పుడో పోయినవి కాబట్టి వారి పేరు చెప్పుకొని ఓట్లు రాబట్టడం అనేది ధర్మం కాదని మనవి చేస్తున్నాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR.SPEAKER: He is not yiedling. Please sit down.

శ్రీ గాదె వెంకటరెడ్డి : ఇటువంటి రాజకీయ చరిత్ర వున్న మీరు, దీని గురించి ఒకసారి అవగాహన చేసుకోండి. సింహావలోకనం చేసుకోండి. తెలుగుదేశం పార్టీ యన్.టి. రామారావు గారి ఆశయాల కొరకు పెట్టినదేగాని ఇంకొకటి కాదని మనవి చేస్తున్నాను. చంద్రబాబునాయుడి గారు బడ్జెట్‌ను ఇనీషియేట్ చేశారు. వారు అనేకమైన వాగ్దానాలను చేశారు. దీని గురించి నేను ఒక్కమాటను మనవిచేస్తాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి. మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు కూడా మాట్లాడండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి : అధ్యక్షా, 1999లో ఎన్నికలు అయినవి. 1995వ సంవత్సరం మొదలుకొని పాత ముఖ్యమంత్రి గారు అధికారం ఏలారు. 9 సంవత్సరముల పాటు రాజ్యాన్ని పరిపాలించారు. వారు మొన్న మాట్లాడేటప్పుడు ఈ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఎన్నికలలో చేసిన వాగ్దానాలు బడ్జెట్‌లో కనబడడం లేదని ఒక మాట అన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల వాగ్దానాలను తప్పక నెరవేరుస్తుంది. ఎన్నికల సందర్భంగా మాటలు చెప్పుకుని, తప్పుకొనే పద్ధతి మాది కాదు. ఈ సందర్భంగా ఒక మాట చెప్పదలచుకున్నాను. 1994లో చంద్రబాబునాయుడు గారు ఆర్థిక శాఖామాత్యులుగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోని మాటలను ఒకసారి జ్ఞాపకం చేస్తున్నాను. మద్యనిషేదం గురించి ఏవిధంగా చెప్పారో ఒకసారి చదివి వినిపిస్తాను. మీరు కోప్పడవద్దు, ఆవేశపడవద్దు. మానవీయతకు, ఆర్థిక సంస్కరణలకు ఈ బడ్జెట్ ప్రేరేపణ ఇస్తుందని చెప్పారు. నాకు చాలా సంతోషం కలిగించిన విషయం ఏమిటంటే ఈ సిద్ధాంతాలు రాజకీయ పరిధిలను దాటి దేశమంతటా పర్యటించడం. కాని ఆకలితో అలమటించే బడుగు జీవులకు కావలసినది ఏమిటి? పెరుగుతున్న విదేశీమారక నిల్వలా? తగ్గిపోతున్న ఆర్థిక లోటా? కానే కాదు. అది వారికి అవసరం లేదు. వారికి తెలిసిన భాష ఒక్కటే. కాలే కడుపుకు తిండి, కట్టుకోడానికి మూరెడు గుడ్డ, తలదాచుకోడానికి నీడ మొదలైన కనీస అవసరాలు కలుగజేయడం ఈ ప్రభుత్వయొ యొక్క ప్రథమ కర్తవ్యం.

మ. 2.30

ప్రజల కనీస అవసరాలు తీర్చాలనేది ప్రభుత్వ ఆలోచన, మా ప్రభుత్వం యొక్క పవిత్ర లక్ష్యం, అకుంఠిత దీక్ష అని చెప్పారు చంద్రబాబునాయుడు గారు. ఈ సందర్భంగా మరొక విషయం కూడా చెప్పాలి. ఈ రాష్ట్రంలో మద్యపాన నిషేధాన్ని ప్రవేశపెట్టారు. ఇది దేశమంతటా ప్రచారం చేయాలని, ఇది పేద ప్రజానీకానికి సంబంధించిన అంశమని చెప్పిన చంద్రబాబు నాయుడు 1995 సెప్టెంబర్‌లో మరలా ముఖ్యమంత్రి అయినారు. ఆ తరువాత రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం, మద్యపాన నిషేధం పోయాయి. ఈనాడు బెల్ట్ షాప్స్ ద్వారా దేశమంతటా విచ్చలవిడిగా సారాయి, బ్రాందీ అమ్ముడవుతున్నాయి. ఈ విషయాలు ఎందుకు చెబుతున్నానంటే వారి ఎన్నికల వాగ్దానాలకు, బడ్జెట్‌లో చెప్పిన విషయాలకు ఎక్కడా పొంతన లేదు. మీ ప్రభుత్వ కార్యక్రమాలు అవి. మా ప్రభుత్వం అలా కాదు. ఎన్నికల ప్రణాళిక అంటే ఐదు సంవత్సరాల్లో ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమాలను గురించి చెప్పేది. ఐదు సంవత్సరాల్లో అమలుపర్చవలసి వుంటుంది. బల్బు విషయమో మరొకటో బడ్జెట్‌లో మాట్లాడలేదనడం పొరబాటు. రైతాంగానికి, పేద బడుకు

వర్గాలకు ఏదయితే చెప్పామో ఆ విషయాలను నెరవేర్చడానికి కట్టుబడి వుంటాము. అధ్యక్షా, మరొక విషయం దృష్టిలో వుంచుకోవాలి. చంద్రబాబునాయుడు బ్రహ్మాండంగా మాటలు చెప్పే వ్యక్తి. చక్కగా ఫ్యాక్ట్స్ చెప్పగలిగిన వ్యక్తి. ఆయన ఇటువైపు – అధికార పక్షంలో– కూర్చున్నప్పుడు చెప్పిన మాటల ధోరణి యింకా మారలేదు. ఇంకా వారిది అదే ధోరణి. ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. అధికారం పోయిన పాత ముఖ్యమంత్రిగారు సహనం కోల్పోతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. నిన్న నేను లేను, టివిలో చూశాను. కళ్లవెంట నీరు పెట్టుకొని ఆత్మహత్యలకు సంబంధించి, అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను చంపుతున్నారని ఆవేదనపడ్డారు. ఆవేదనపడి ప్రయోజనం ఏమిటి? బ్రహ్మాండమైన అభివృద్ధి కార్యక్రమాలు చేయడం తమ ధ్యేయమని ఆయన అన్నారు. ఆవిధంగా చెప్పీ, చెప్పీ చివరకు 47 సీట్లకు వచ్చారు. ఇదీ కథా కార్యక్రమం . వారిలో మార్పు రావాలి.

( ఇంటరప్షన్స్ )

నేను చెప్పేది వినవయ్యా బాబు. చర్చ సందర్భంగా చంద్రబాబు శాసనసభలో ఉపన్యాసం యిస్తే ఒక ఆర్థిక శాస్త్రవేత్తకు ఒక అనుమానం వచ్చింది. '' నేను కళ్లు నులుముకొని మరీ చూశా. నా కళ్లు నన్ను మోసం చేయడం లేదు కదా అనుకున్నా. చంద్రబాబు గారు ప్రతిపక్ష ంంనాయకుడి స్థానంలో వున్నారు. కానీ ముఖ్యమంత్రిగారి లాగా మాట్లాడుతున్నారేమిటి?'' అనుకున్నారు. ఆయన బడ్జెట్ ప్రసంగం గురించి చెబుతున్నాను. గత తొమ్మిది సంవత్సరాలుగా గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి చెప్పారు. రాజ్య భీమా సంస్థకు సంబంధించి కూడా ' నేను చేశాను. అమలుచేస్తున్నాను' అని చెప్పారు. వారి మంచి కార్యక్రమాలను మా ప్రభుత్వం అమలుపర్చకుండా వుండదు. ఆయన The king can do no wrong అనే మనస్తత్వం కలిగిన మనిషి.

( ఇంటరప్షన్స్)

ఇలా అవుతే ఎలా బాబు? The king can do no wrong అనే మనస్తత్వం వున్న ఆ మనిషికి యింకా అహం చావలేదని మనవి చేస్తున్నాను.

( ఇంటరప్షన్స్)

మిష్టర్ స్పీకర్: వారిని కంప్లీట్ చేయనీయండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి: చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వుండి ఇతర మంత్రులను జీరోలను చేసి , నిముష నిముషానికి లేచి సమాధానం చెప్పే వాడు. ఆ రకంగా యిప్పుడు యిక్కడ కూడా చంద్రబాబు ప్రధానపాత్ర వహిస్తానంటే ఎలా? మనం ఏమి మాట్లాడాలి? తక్కిన శాసనసభ్యులు కూడా చాలామంది వున్నారు. ఆయన అక్కడ వున్నా, యిక్కడ వున్నా ఒకే మాట. ఆవిధమైన ఆధిపత్యం సంపాదించే ఆలోచన ఆయనకు వుంది. మరొక విషయం, రోశయ్య గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద, బడుగువర్గాల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని తయారు చేసిన బడ్జెట్. గవర్నర్‌గారి ప్రసంగంలో కానివ్వండి, ఆర్థికమంత్రిగారి ప్రసంగంలో కానివ్వండి ప్రధాన విషయాలను చెప్పడం జరిగింది. వ్యవసాయ రంగంలో ఆరు శాతం వార్షిక పెరుగుదల

ప్రధాన విషయం . తెలుగుదేశం ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని దిగజార్చి వేసింది. వ్యవసాయ రంగానికి ఎక్కువ కేటాయింపులు జరగాలి. రైతాంగాన్ని ఆదుకోవాలి. వ్యవసాయోత్పత్తులను పెంచాలనే ఆలోచన వుంది. వర్షపాతం తక్కువ వున్న ప్రాంతాలను గురించి ప్రభుత్వం బడ్జెట్‌లో చెప్పడం జరిగింది. ఇరిగేషన్ విషయానికి వచ్చినప్పుడు ఒక విషయం చెప్పాలి. ఇరిగేషన్ చరిత్రను గమనించినట్లయితే మొదటి, రెండవ పంచవర్ష ప్రణాళికల విషయం, యివన్నీ చూసినప్పుడు , తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటి నుండి ఎట్లా నిర్లక్ష్యం చేసిందో ఒకసారి అవగాహన చేసుకోవలసిన అవసరం వుంది. 1956- 1961 కాలంలో, అంటే మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో యిరిగేషన్ కొరకు ఆంధ్రప్రదేశ్‌లో 34.75 శాతం, 3వ పంచవర్ష ప్రణాళికా కాలంలో 35.24 శాతం, నాలుగవ పంచవర్ష ప్రణాళికా కాలంలో31.24 శాతం , 5వ పంచవర్ష ప్రణాళికా కాలంలో 31.24 శాతం ఖర్చుచేయడం జరిగింది. 1983 నాటికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆతరువాత 25.9 శాతం, ఈ రకంగా ఖర్చు చేయడం జరిగింది. 1985 నుండి 91 వరకు తెలుగుదేశం అధికారంలో వుంది. అప్పుడు 25.50 శాతం ఖర్చు చేశారు. ఎనర్జీ సెక్టార్‌లో మొదటి పంచవర్ష ప్రణాళికలో, కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో వుండగా ఏరకంగా ఎక్కువగా ఎలాట్‌మెంట్ జరిగిందో అవగాహన చేసుకోవలసిన అవసరం వుంది. 1951-56 సంవత్సరాల్లో 21.42 శాతం, నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో 42. 45 శాతం, ఐదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో 37.8 శాతం కాగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 28.04 శాతం. 1990 నాటికి 17.47 శాతం. పవర్ సెక్టార్‌కు, యిరిగేషన్ సెక్టార్‌కు తక్కువ కే టాయింపులు చేయబట్టే యిరిగేషన్, పవర్ సెక్టార్‌లు తిరోగమనం బాట పట్టాయనే విషయం అవగాహన చేసుకోండి. అధ్యక్షా, ప్లాన్ ఔట్‌లే ఫిగర్స్‌ను కూడా చదివి వినిపిస్తాను. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్లాన్ ఔట్‌లే కంటే ఖర్చు చేసింది తక్కువగా వుంది. అధ్యక్షా, ఫిగర్స్ చదువుతాను.

మ.2.40

మొట్టమొదట తెలుగుదేశం పార్టీ 1983లో అధికారంలోకి వచ్చింది. ప్లాన్ అప్రూవ్డ్ ఔట్‌లే రు. 2029 కోట్ల 7 లక్షలు మాత్రమే. టోటల్‌గా అన్ని సెక్టార్స్‌కు కలిపి రు. 773.79 కోట్లు ప్లాన్ ఔట్‌లే . ఎక్స్‌పెండిచర్ రు. 769.12 కోట్లు. 1984-85లో కూడా తక్కువే వుంది. ఈ విధంగా లెక్కలు తీస్తే ప్లాన్ ఔట్‌లే కంటే ఖర్చులు తక్కువగా వుంటూ వున్నాయి. 1988-89లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 1989-90లో ప్లాన్ ఔట్‌లే రు. 1300 కోట్లు. రు. 1300 కోట్లకంటే రు. 44 లక్షలు అదనంగా ఖర్చు చేశాము. ఏడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో, 1990-91లో ప్లాన్ ఔట్‌లే రు. 1383 కోట్లు, ఖర్చు రు. 1465.12 కోట్లు. 1991-92 సంవత్సరంలో ప్లాన్ ఔట్‌లే రు. 1410 కోట్లు కాగా రు. 1567 కోట్ల 86 లక్షల 4 వేలు ఖర్చు చేశాము. 1992-93 సంవత్సరంలో ప్లాన్ ఔట్‌లే రు. 1675 కోట్లు కాగా ఖర్చు రు. 2364 కోట్ల 3 లక్షల 87 వేలు. 94 సంవత్సరంలో మేము ఓడిపోయినాము. 1994లో కూడా ప్లాన్ ఔట్‌లే ప్రకారం ఖర్చు చేయడం జరిగింది. 1995-96లో తెలుగుదేశం పార్టీ ఫస్ట్ బడ్జెట్‌లో 48 శాతం యింప్రూవ్‌మెంట్‌తో పెట్టినట్లుగా బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖ మంత్రిగా వున్న చంద్రబాబునాయుడు గారు బ్రహ్మాండంగా చెప్పారు. ప్లాన్ ఔట్‌లే రు. 3159 కోట్లు, ఖర్చు రు. 2869.37 కోట్లు. 1996-97 సంవత్సరంలో ప్లాన్ ఔట్‌లే రు. 2990 కోట్లు, ఖర్చు రు. 3052.26 లక్షలు. ఆనాడు సైక్లోన్ వచ్చింది. సైక్లోన్ గ్రాంట్స్ కూడా రావడం వల్ల వన్ ఆర్ టు క్రోర్స్ ఎక్కువగా యివ్వడం జరిగింది. 1999లో కూడా సేమ్ ప్రిన్సిపల్ అప్లయ్ అయింది. 1999- 2000 సంవత్సరంలో ప్లాన్ ఔట్‌లే రు. 5491.51 లక్షలు, ఖర్చు చేసింది రు. 4525 కోట్ల 52 లక్షల 81 వేలు. 2000-01లో ప్లాన్ ఔట్‌లే రు. 7708 కోట్లు, ఖర్చు రు.6717 కోట్ల 11 లక్షల 53 వేలు అని మనవి

చేస్తున్నాను. 2002- 03 సంవత్సరంలో ప్లాన్ ఔట్‌లే రు.10,100 కోట్లు, ఖర్చు రు. 8314.86 కోట్లు. 2003-04 సంవత్సరంలో ప్లాన్ ఔట్‌లే రు. 10,970.45 కోట్లు కాగా ఖర్చు రు. 9685.5 కోట్లు. ఎందుకు చెబుతున్నానంటే వాగ్దానాలు ఎక్కువ చేశారు. ఎక్కువ ప్రొవిజన్ చూపించి ఖర్చు చాలా తక్కువ చేసిన విషయం మనవిచేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చెప్పిన దాన్ని ఖచ్చితంగా అమలుచేశాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండగా ప్లాన్ ఔట్‌లే కంటే ఎక్కువగా ఖర్చు చేశాయి. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చెప్పేది ఒకటి, జీవో తీసేది మరొకటి, ఎక్స్‌పెండిచర్ మరొకటి. చివరకు వచ్చే వరకు ఎత్తివేయడం అనేది తెలుగుదేశం ప్రభుత్వాలలో జరిగిందనే విషయం అవగాహన చేసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. ఇవి ఫిగర్స్ చెప్పే విషయాలు. నాకు వేరే అభిప్రాయం లేదు. ప్లాన్ ఔట్ లే ఎగ్రికల్చర్‌కు సంబంధించి 2003-04 సంవత్సరంలో 4.62 శాతం మాత్రమే. ఈనాడు ఎగ్రికల్చర్ విషయంలో 5.60 శాతం ప్రొవైడ్ చేశాము. ఇరిగేషన్ విషయంలో 2003-04కి సంబంధించి ప్లాన్ ఔట్‌లే రు. 4223కోట్ల 60 లక్షలు, అంటే 31.76 శాతం. పవర్ సెక్టార్ విషయంలో మేము ఈనాడు రు. 2283 కోట్లు పెట్టాము. ఇది 17.18 శాతం . సోషల్ సర్వీసెస్‌కు సంబంధించి గవర్నమెంట్ ఈనాడు రు. 3633.43 కోట్లు ఖర్చు చేస్తోంది. ఇది 27.33 శాతం . మైనారిటీస్‌కు సంబంధించి బ్రహ్మాండంగా చేసినట్లుగా వారు చెబుతున్నారు. మేము కూడా రు. 891.53 కోట్లు కేటాయించాము, అంటే 24.5 శాతం అని మనవి చేస్తున్నాను. ఎగ్రికల్చర్, స్పోర్ట్స్, ఆర్ట్స్, కల్చర్, వీటన్నింటికి ప్రణాళికాబద్ధంగా ప్రాధాన్యత యిచ్చాము. బ్యాక్‌వార్డ్ క్లాసెస్‌కు ప్రాధాన్యత యిచ్చాము. మేము బ్యాక్‌వార్డ్ క్లాసెస్‌కు ప్రాధాన్యత యివ్వలేదని వారు మాట్లాడారు. బ్యాక్‌వార్డ్ క్లాసెస్‌కు 1969లో బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా సర్వీసెస్‌లో కానివ్వండి, స్కాలర్‌షిప్స్ విషయంలో కానివ్వండి బెనిఫిట్ చేశారు. బ్యాక్‌వార్డ్ క్లాసెస్‌వారికి 25 శాతం రిజర్వేషన్ యిచ్చింది 1969లో బ్రహ్మానందరెడ్డి గారి ప్రభుత్వమే. Reservation was first of its kind in the country. బ్యాక్‌వార్డ్ క్లాసెస్ వారి సర్వీసెస్‌కు సంబంధించి ఆ విధంగా బెనిఫిట్ చేసిన విషయం మనవి చేస్తున్నాను. విజయభాస్కరరెడ్డిగారి ప్రభుత్వంలో కాపులకు, మైనారిటీస్‌కు రిజర్వేషన్ యివ్వాలని, మహమ్మదీయులకు యివ్వాలని జీవో యిస్యూ చేయడం జరిగింది . దానిపై హైకోర్టుకు పోవడం జరిగింది. అంతలో కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోయింది. అంతటితో మెదలకుండా వూరుకున్నారు. బ్రహ్మాండంగా మైనారిటీస్‌కు, బలహీనవర్గాలకు చేశామని చెబుతున్న తెలుగుదేశం పార్టీ ఏమి చేసిందని అడుగుతున్నాను. మేము ఆనాడు 14 శాతం రిజర్వేషన్ యిచ్చాము. దానిపై హైకోర్టుకు వెడితే దాని మీద ఏమి చేశారు? 9 సంవత్సరాల పరిపాలనా కాలంలో మైనారిటీస్ విషయంలో, బ్యాక్‌వార్డ్ క్లాసెస్ విషయంలో, కాపుల విషయంలో జీవో ఎందుకు యిస్యూ చేయలేదు? ఈనాడు కొత్తగా రాజశేఖర రెడ్డి ప్రభుత్వం 5 శాతం రిజర్వేషన్ ఫర్ ముస్లిమ్స్, జాబ్స్ విషయంలో ప్రామిస్ చేసిన విషయం మనవి చేస్తున్నాను. ఇది మేము చేసిన కార్యక్రమం అని తెలియజేస్తున్నాను. మహిళల విషయంలో 1993లో పి.వి. నరసింహారావు గారు ప్రధానమంత్రిగా వుండగా పొదుపు లక్ష్మి పథకం ప్రవేశపెట్టిన విషయం జ్ఞాపకం చేస్తున్నాను. పొదుపు లక్ష్మి పథకమే ఈనాడి డ్వాక్రా. కొత్తగా పెట్టిందేమీ లేదు. 4 లక్షల 68 వేల డ్వాక్రా గ్రూప్స్ వున్నాయి. సబ్సిడీ కానివ్వండి, రివాల్వింగ్ ఫండ్ కానివ్వండి చాలా లిమిటెడ్‌గా 30 వేల సంఘాలకు మాత్రమే యిచ్చారు అనే విషయం జ్ఞాపకం చేస్తున్నాను. బ్యాంకులలో డిపాజిట్ చేసిన డబ్బుకు 4 శాతం వడ్డీ యిస్తూ వుండగా, బ్యాంకుల నుండి వీరు తీసుకున్న డబ్బుకు వడ్డీ, పెనాల్టీతో కలిపి 15 శాతం వరకు వసూలు చేస్తున్నారు. ఈనాడు రాజశేఖరరెడ్డి గారి మంత్రివర్గం ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగానే 4 శాతం వడ్డీకే బ్యాంకుల ద్వారా రుణాలను యిప్పిస్తున్నది. దాన్ని కాంపెన్‌జేయడానికి తాము డబ్బు యిస్తామని వాగ్దానం కూడా చేశారు. గత తొమ్మిది సంవత్సరాలుగా మహిళలు మా పక్కనే వున్నారని చెబుతున్న మీరు మహిళలకు ఏమి చేశారని అడుగుతున్నాను. చౌకధరల దుకాణాలు వచ్చాయి. చౌకధరల దుకాణాలను

మహిళలకు యివ్వాలని జీవో జారీ చేసింది 1993 ఏప్రిల్ 13 వ తేదీన విజయభాస్కర రెడ్డి గారి ప్రభుత్వం అనే మాట మనవి చేస్తున్నాను.

మ 2.50

ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలంటే వారి పేరు మీద ఇవ్వాలని నిర్ణయం చేశారు. ఇళ్లు కట్టించే కార్యక్రమం వస్తే వారికే ఇవ్వాలని అన్నారు. మహిళా కమిషన్ కావాలి అన్నారు. మహిళల మీద అత్యాచారాలు పెరిగిపోయాయి. కమిషన్ వేసి సత్వరమే పరిష్కారం చేయాలని చెప్పిన మాట ఒకసారి మనవి చేస్తున్నాను. మీరు ఏమి చేశారు అంటే మహిళల అభ్యుదయం కోసం చేశాము అన్నారు. మీరు చేసిందల్లా ట్రాన్స్‌పోర్ట్ పెట్టి వారిని మీటింగులకు తీసుకురావడంతోనే సరిపోయింది. దానికి ఎంత డబ్బు ఖర్చు పెట్టారు? నాకు బాగా గుర్తు. ప్రకాశం జిల్లాలో ముఖ్యమంత్రి గారు వచ్చినప్పుడు డ్వాక్రా మహిళలను మండల ఆఫీసుల్లో ఉండే వారు పోగు చేస్తారు. ఫ్రీ ట్రాన్స్‌పోర్ట్ పెడతారు. ఆనాడు 30.30 లక్షల చీరలు చీరాలలో రోశయ్య గారి కాన్‌స్టిట్యుయన్సీ నుంచి చేనేత కార్మికుల దగ్గర కొన్నారు. ఈ విధమైన ప్రోత్సాహం చేసి మహిళలను మీటింగులకు తెచ్చి ఆ విధంగా మెయిన్‌టెయిన్ చేశారు తప్ప ఇంకేమీ లేదు. ఏది చేసినా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి చేసింది. కాంగ్రెస్ పార్టీ అప్పుడూ చేసింది. ఇప్పుడు చేస్తుంది. ఎప్పటికీ చేస్తూనే ఉంటుంది. అందుకని మహిళలు బాగా అర్థం చేసుకున్నారు. ఈ 9 సంవత్సరాలలో మీరు చెప్పిన మాటలు, మీరు అనుసరించిన విధానాలు వారు బాగా అర్థం చేసుకుని వారు వోట్లు మాకే వేస్తారు, మాకే వేస్తారు, మేమే గెలుస్తాము అన్నారు. సర్వేలు తప్పు చెప్పాయి అన్నారు. ఆఖరికి మహిళలు ఏమి చేశారో మీకే తెలుసు. మహిళలు మీరు చెప్పిన మాటలు నమ్మలేదు. కర్షకులు, కార్మికులు నమ్మలేదు. ఉద్యోగస్థులు, పెన్షనర్స్ నమ్మలేదు. విద్యార్థులు నమ్మలేదు. ఎవరూ నమ్మలేదు. కానీ వారు మమ్ములను నమ్మారు. అందుకే ఈ రోజు బ్రహ్మాండమైన మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ గెలిచింది అనే మాట మనవి చేస్తున్నాను.

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల నుంచి చప్పట్లు)

అధ్యక్షా, అగ్రికల్చర్ విషయం కూడా ఈ ప్రభుత్వం ఏమి చేయబోతున్నదో రఘువీరా రెడ్డి గారు చక్కని స్టేట్‌మెంట్ ఇచ్చారు. రైతుల ఆత్మహత్యలు దృష్టిలో పెట్టుకుని అగ్రికల్చర్ ఓరియెంటెడ్ బడ్జెట్ అనుకుంటున్నాము, రైతాంగం ఓరియెంటెడ్ బడ్జెట్ అనుకుంటున్నాము కాబట్టి మీరు ఏమి చేశారో మీకు అన్ని విషయాలు తెలుసు. నేను చెప్పవలసిన అవసరం లేదు. కాబట్టి ఒక మాట మాత్రం మనవి చేస్తాను. I would like to make some more suggestions for the Agriculture Department. మనం ఆలోచించాలని మనవి చేస్తున్నాను. అగ్రికల్చర్ కమొడిటీస్‌కు ఎప్పుడైతే ధరలు రాలేదో, అప్పుడు మినిమమ్ సపోర్ట్ ప్రైస్ చేయడానికి గాను రాష్ట్రంలో కార్పస్ ఫండ్ రు.5 లేక 10 కోట్లు పెట్టి ఈ రాష్ట్రంలోని రైతాంగాన్ని ఆదుకోవలసిన అవసరం ఉంది. తరువాత ఇంకొక విషయం కూడా మనవి చేస్తున్నాను. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు, నకిలీ పురుగు మందులు చాలా జరిగాయి. లాస్ట్ టైమ్ కూడా మన శాసన సభ్యులు చెప్పారు. 1993-94 లో చెప్పారు. నకిలీ విత్తనాలు, పురుగుమందులు, ఫెర్టిలైజర్స్ వస్తున్నాయి కనుక వారిని నలుగురినో, ఐదుగురినో బుక్ చేయండి, జైలుకు పంపించండి, గుణపాఠంగా ఉంటుందీ అంటే ఎవరినీ జైలుకు పంపించినట్లు కనిపించ లేదు. కాబట్టి అటువారిని కఠినంగా శిక్షించవలసిన అవసరం ఉంది. Whoever they may be, stern action should be taken against them. ఐ.పి.సి సెక్షన్ ఇన్‌కార్పొరేట్ చేసి, పోలీసు కేసు రిజిస్టర్ చేసి వారిపైన సక్రమమైన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

ఇంకొకటి కూడా ఉంది. రెగ్యులేషన్ కమిషన్. మీకు తెలుసు. ధరలు తగ్గుతూ ఉంటాయి. ఎక్కుతూ ఉంటాయి. రైతుల దగ్గర స్టాక్ ఉన్నప్పుడు ధరలు తక్కువ ఉంటాయి. వ్యాపారస్థుల దగ్గర సరుకు ఉన్నప్పుడు ఆర్టిఫిషియల్ స్కేర్సిటీ చూపించి ధరలు పెంచుతూ ఉంటారు. దీనిని రెగ్యులేట్ చేయాలి. నా ఉద్దేశ్యం నేను మనవి చేస్తున్నాను. అవసరం అనుకుంటే మనం చేయలేకపోతే we will recommend to the Government of India requesting them to appoint a Regulatory Commission to ensure remunerative price and minimum support price for all the agricultural commodities--అన్నది ఒకటి ఆలోచించుకోవాలని మనవి చేస్తున్నాను. తరువాత ఇంకొకటి కూడా అధ్యక్షా, కొంతవరకు అమలు చేస్తున్నారు. అగ్రికల్చర్ ప్రైస్ కమిషన్ ఉంది. సీజన్ బిగిన్ కాకముందు నెలా, రెండు నెలల ముందు minimum support price for this commodity is this అని ప్రైసెస్ అంతా ముందే ఎనౌన్స్ చేయవలసిన బాధ్యత ఉంది. ఆ విధంగా ఎనౌన్స్ చేయమని అడుగుతున్నాను.

రైతు బంధు పథకం ఉంది. మార్కెట్ కమిటీస్ ద్వారా ఇచ్చే కార్యక్రమం. ఈ రైతు బంధు, పథకంలో మొట్టమొదట రు.5 వేలు తెలుగు దేశం ప్రభుత్వంలో ఉండేది. తరువాత విజయభాస్కర రెడ్డి గారు వచ్చిన తరువాత రు.50 వేలు చేశారు. నా విజ్ఞప్తి రైతు బంధు పథకం రు.2.00 లక్షలకు పెంచమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవరైతే క్లిష్ట పరిస్థితులలో ఉన్నారో వారు తట్టుకోవడానికి వీలుగా వారికి సౌకర్యం కలిగించే విధంగా రైతు బంధు పథకం ఎక్కువ చేయవలసిన అవసరం ఉంది. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ ఉంది. మనకు తెలుసు. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్లో free zone for everybody. దానిలో 600 వస్తువులు ఏవైతే ఉన్నాయో ఇతర దేశాల నుంచి మన దేశానికి మన దేశం నుంచి ఇతర దేశాలకు ఫ్రీ జోన్ ఏర్పాటు చేయడం జరిగింది. దానిని మనం వ్యతిరేకిస్తున్నాము. ఇతర దేశాలలో ఉన్నటువంటి అగ్రికల్చర్ కమొడిటీస్‌ను మన రాష్ట్రానికి దిగుమతి చేసుకోవాలంటే tax is about 250 to 300 percent వారు ఇంపోర్ట్ డ్యూటీ వేస్తారు. వర్ధమాన దేశాలు అన్నీ కూడా అవే చేస్తున్నాయి. మన దేశంలో 35 పర్సెంట్ ఉంది. కాబట్టి దీనిని కూడా 250 నుంచి 300 శాతనికి పెంచే కార్యక్రమం కావాలి. అవసరం అయితే కేంద్ర ప్రభుత్వానికి రికమెండ్ చేసి ఈ విషయం కూడా మనం చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. నాకు తెలిసినంతవరకు అమెరికాలో ఉన్న పద్ధతి ఏమంటే ఏవైతే ముడి వస్తువులు ఉన్నాయో, ఫినిష్డ్ గూడ్స్ ఉన్నాయో – ఫినిష్డ్ గూడ్స్ ఎంత రేటు పెరుగుతాయో రా గూడ్స్‌కు కూడా ప్రపోర్షనేట్‌గా ధరలు పెంచాలనే ఆలోచన ఉంది. దానిని కూడా మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. వెంటనే చేయలేకపోయినా ఎప్పటికైనా సరే రైతు సంక్షేమం కోరాలంటే ఇది చేయాలి.

ఈనాడు మిర్చి పంట సంక్షోభంలో ఉంది. పొగాకుకు ధర లేదు. మీరు ఏమి చేయబోతున్నారు? మార్కెట్ యార్డ్‌కు పోతే వందల బస్తాలు, వేల బస్తాలు ఉన్నాయి. కొనే నాథుడు లేడు. వ్యాపారస్థులు కొనడానికి సిద్ధంగా లేరు. ధర తగ్గుతుంది అంటున్నారు.

(అంతరాయం)

(టిడిపి శాసనసభ్యుల నుద్దేశించి) మన చరిత్ర తీసుకుంటే చాలా ఉంది. ఇప్పుడు అది వద్దు. పొగాకు రైతుల మీద కాల్పులు జరిపారు. మీకు చాలా చరిత్ర ఉంది అది మర్చిపోవద్దు. పొగాకు కంట్రోలు బోర్డు ఉంది. పొగాకు కంట్రోలు బోర్డుకు సంబంధించి ఫైనాన్షియల్ యాస్పెక్ట్స్ తీసుకున్నారు. నిర్ణయించిన ధరకు

కొనకపోతే రైతులు మగ్గిపోతున్నారు. వ్యాపారస్థులు ముందుకు రావడం లేదు. రైతులకు ఈనాడు ధర లేదు. మార్కెట్ కమిటీస్ ఉన్నాయి. మార్కెట్ కమిటీలకు వెళ్లినప్పుడు సరైన ధర రానప్పుడు మనం కొనే పరిస్థితి ఉండాలి. ధర వ్యాపారస్థులు ఇవ్వలేనప్పుడు మనం కొనాలి. 1993-94 విషయం జ్ఞాపకం చేస్తున్నాను. మిర్చి ధర పడిపోయినప్పుడు రైతాంగం తీవ్రమైన సంక్షోభంలో ఉంది. ఆరోజు నాఫెడ్‌ని అడిగాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాని అడిగాము. రు.1500 లు మీరు భరించండి. రు1500 లు మేము భరిస్తాము. లాభనష్టాలు చెరిసగం భరిద్దాము అని రిక్వెస్ట్ చేశాము. ఆనాడు రైతాంగానికి ఎంతో చేశాము. ఆనాడు పొగాకు కొనకపోతే రు.100 కోట్లు భారతదేశ ప్రభుత్వం రష్యా ప్రభుత్వానికి ఇచ్చి కొనుగోలు చేయించిన ఇన్సిడెంట్ ఉంది. ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు మనం చేయకపోతే రైతాంగానికి మనం చేసే సేవ ఏముంది? రఘువీరా రెడ్డి గారు అగ్రికల్చర్ మినిస్టర్‌గా ఉండి మంచి బ్రహ్మాండమైన ప్యాకేజీ ప్రకటించారు. బాగా కష్టపడి అన్ని కార్యక్రమాలు చేశారు. జనార్థన రెడ్డి గారి హయాములో రైతులు ఎంతమంది ఆత్మహత్యలు చేసుకున్నారో మనకు తెలుసు. నేను మీకు చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ ఇ. దయాకర రావు:- చెప్పండి. చెప్పండి.

(అంతరాయం)

ఆత్మహత్యల గురించి చెప్పమంటే చెబుతాను. అయ్యా భారత దేశంలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అని పార్లమెంట్‌లో స్టేట్‌మెంట్ ఇచ్చినప్పుడు - మీకు గుర్తు ఉన్నదా, లేదా? ఎక్కడయ్యా ఆత్మహత్యలు ఎక్కువ జరిగాయి అంటే ఈ దేశంలో ఆంధ్రప్రదేశ్‌లోనే అని, ఎవరయ్యా ప్రభుత్వంలో ఉందీ అంటే తెలుగు దేశం ప్రభుత్వం అని చెప్పింది ఔనా, కాదా? అందువల్ల 500 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు అంటే - నేను ఆ పేర్లు చెప్పదలచుకోలేదు. ఎవరు ఏమి చెప్పారో? నేను జనార్థన రెడ్డి గారికి జ్ఞాపకం చేస్తున్నాను విషయాల గురించి. నేను దాని మీద ఎక్కువ మాట్లాడదలచుకోలేదు. బిజెపి వారు ఏమి మాట్లాడారో, ఎవరు ఏమి చేశారో నేను చెప్పను. మళ్లీ కాంట్రవర్సీ ఎందుకు? అందరికీ తెలిసిన విషయమే.

(అంతరాయం)

అయ్యా నేను జనార్థన రెడ్డి గారి గురించి ఏమీ చెప్పలేదు. ఆ మాట వద్దు. రైతుల ఆత్మహత్యలకు కారణం మీరు అనుసరించిన రైతు వ్యతిరేక విధానాలు. రైతులకు చేస్తున్న వ్యతిరేక విధానాలు. రైతుల ఆత్మహత్యల పరంపర గురించి మాట్లాడుతున్నాను. వారిని ఆదుకోవడానికి నేను మనవి చేస్తున్నాను. 9 సంవత్సరాల పరిపాలనలో ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే - ఏమి చేద్దాము, కారణం ఏమిటి, వారిని ఏ విధంగా ఆదుకోవాలి అని ఆలోచించారా? ఆలోచించకుండా ఇక్కడకు వచ్చి ఈ గవర్నమెంటులో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు 500, 600 లు అని ఫిగర్స్ చెబుతున్నారు. ఈ ఫిగర్స్ ఎక్కడివి? మీకు ఎక్కడి నుంచి వచ్చాయి? ఇది రైతాంగాన్ని మోసం చేయడం కాదా? తప్పుదారి పట్టించడం కాదా? అని అడుగుతున్నాను. రాష్ట్ర ప్రజానీకాన్ని మోసం చేయడం కాదా?

శ్రీ ఎన్. జనార్థన రెడ్డి:- అధ్యక్షా, నా పేరు తీశారు. నాకు అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

చైర్మన్:- అయిపోవచ్చింది. కూర్చోండి. మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు చెప్పండి.

శ్రీ గాదె. వెంకట రెడ్డి:- నేను ఎవరినీ ఏమీ అనలేదు. కాంట్రవర్సీగా చెప్పలేదు.

(అంతరాయం)

మ.3.00

శ్రీ గాదె వెంకట్ రెడ్డి: అధ్యక్షా, 1983లో మేము అధికారంలోకి వచ్చాము. ఆనాడు ప్రాజెక్టులు తక్కువ అయినప్పుడు మేము అనేక ప్రాజెక్టులు కట్టాము. 47 నుండి 57 కోట్ల రూపాయలు తెచ్చి తెలుగుదేశం ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులు ఏమిటి? పెద్ద ప్రాజెక్టులు ఏమి కాట్టారు? ఏ ప్రాజెక్టులు కట్టినా ఉదాహరణకి శ్రీశైలం కానివ్వండి, సాగర్ కాని, పోచంపాడు కాని మేమే కట్టాము. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ఏవి పెట్టినా మేమే పెట్టాము. 1983లో అధికారం కోల్పోయిన తరువాత తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వారు అధికారంలోకి వచ్చినతరువాత 87 యూనిట్ల పవర్ సర్ప్లస్‌లో పెట్టారు. They have not taken any steps. థర్మల్ ప్రాజెక్టుకు సంబంధించి వారు ఏమి చేయలేదు, ఈనాడు రాష్ట్రానికి ఈ దుర్గతి పట్టడానికి కారణం తెలుగుదేశం ప్రభుత్వమని నేను మనవి చేస్తున్నాను. థర్మల్ ప్రాజెక్టును వారు ఏ మాత్రం పట్టించుకోలేదు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినతరువాత దానిని అభివృద్ధి చేశాము. అందువల్ల ఇరిగేషన్ ప్రాజెక్టులలో కాని, థర్మల్ పవర్ ప్రాజెక్టులలో కాని వాళ్లు అనుసరించిన విధానం వల్ల ఆంధ్రదేశానికి ఇటువంటి దుర్గతి పట్టింది. అప్పటి ముఖ్యమంత్రి గారు అమెరికా, జపాన్, కొరియా, మలేసియా దేశాలు నాలుగు సార్లు పర్యటించారు. అక్కడ ఎన్నో సమావేశాలు చేసారు, 37 వేల కోట్లు వస్తాయని వారు ఆశించారు, కాని వచ్చింది మూడు వేల కోట్లు. ఇది వారు వ్యవహరించిన తీరు. అందువల్ల లోపాలకి వెళితే చాలా ఉన్నాయి కాబట్టి వాటి జోలికి వెళ్లను.

అధ్యక్షా, సంస్కరణలకు మేము ఆలోచించే విధానాన్ని గురించి రోశయ్య గారు చెప్పారు. 1996లో ఒక కమిటీ వచ్చింది. 1996లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ని ముందు అమెరికా వాళ్లకు చూపించి ప్రవేశపెట్టారు. It is a fact. I can prove it.

(అంతరాయం)

అధ్యక్షా, ఆర్థిక సంస్కరణలంటే ఎలక్ట్రిసిటీని .........

(అంతరాయం)

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు(సిరిసిల్ల): అధ్యక్షా, మీరు అనుమతి ఇస్తేనే మాట్లాడతాను. గౌరవసభ్యులు వెంకట రెడ్డి గారు మాట్లాడుతూ, బడ్జెట్ ప్రసంగంలో చాలా విషయాల పైన అభిప్రాయాలను చాలా వివరంగా చెప్పారు. చివరికి 96 సంవత్సర బడ్జెటును కూడా ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం అమెరికాకు పంపించి వాళ్ల అనుమతిని పొందిన తరువాతే ప్రవేశపెట్టారని అన్నారు, మాటవరసకు అంగీకరిస్తాము. బడ్జెటుకు

సంబంధించిన చరిత్ర, అమెరికాకు పంపించిన కాగితాలు, అమెరికా వాళ్లు అడిగిన విధానం, మన ప్రభుత్వ విధానం అన్నీ రికార్డ్సులో ఉన్నాయి. దయచేసి సభా వేదికపైన పెట్టమని కోరుతున్నాను. ఏ బడ్జెట్, ఏ సమస్యల పైన అమెరికాకు పంపించారు, వాళ్లు ఏ విధంగా ఆమోదం తెలిపారు అనే విషయాలు మీ దగ్గర ఉన్నాయి, నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఇది కేవలం అప్పులు ఇచ్చినటువంటి సంస్థల వాళ్లు, వాళ్లు ఇచ్చిన అప్పులకు సంబంధించిన వివరాలు, ఎంత ఖర్చుపెట్టారు, ఎక్కడ ఖర్చుపెట్టారు, వడ్డీ ఎప్పుడు ఇస్తారు అని అడిగిన ఉత్తరాలే తప్ప బడ్జెట్ పంపించడం అంటే దేశానికి సార్వభౌమాధికారాన్ని ఖండించే పద్ధతిలో ఉంది. ఇది సహించరానిది. ఆ వివరాలు మా ముందు పెట్టండి, దానికి మేము సమాధానం చెబుతాము.

శ్రీ గాదె వెంకట రెడ్డి: అధ్యక్షా, రాజేశ్వర రావు గారు నేను చెప్పింది సరిగ్గా అర్థం చేసుకోలేదు. అమెరికా ప్రభుత్వానికి పంపించారని నేను అన లేదు. కన్సల్‌టెన్సీ అప్రూవల్ తీసుకొని వాళ్లకు చూపించి పెట్టారని మనవి చేస్తున్నాను. నేను ఈ విషయంపై ఛాలెంజ్ చేస్తున్నాను. వాళ్లను ఛాలెంజ్ చెయ్యొద్దని చెప్పండి. ఆనాడు ప్రస్తావన కూడా చేశాము, రాజేశ్వర రావు గారు కూడా ఉన్నారు. నేను స్పెసిఫిక్‌గా చెప్పాను, అప్రాప్రియేషన్ మీద కూడా చెప్పాను. తెలుగుదేశం ప్రభుత్వం సాధించింది ఏమిటి, నేను పర్సంటేజ్ చెబితే చాలా టైం పడుతుంది. నిరుద్యోగాన్ని పెంచారు, 1.9 శాతం జాబ్స్ తగ్గించాలని వారు నిర్ణయం తీసుకున్నారు. అందువల్ల చాలా వేకెన్సీలు వచ్చాయి, అవి ఫిలప్ కాలేదు. 40 ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయి, దాదాపు 70 కోపరేటీవ్ ఇన్స్‌టిట్యూషన్స్ సంస్కరణల పేరుతో ఉన్నాయి, ఇవన్నీ మూత పడే స్థితికి వారు తీసుకొచ్చారు. కోపరేటీవ్ సంస్థలను నష్టాల ఊబిలోకి నెట్టేసారు, వాటిని ప్రైవేట్ పరం చేయాలని నిర్ణయించారు. ఈనాడు 18 సుగర్ ఫ్యాక్టరీలు, 11 స్పిన్నింగ్ మిల్స్ ఉన్నాయి, ఏ స్పిన్నింగ్ మిల్ ఈనాడు ప్రభుత్వ ఆధీనంలో నడుస్తుందో వారిని చెప్పమనండి. All are for sale, Sugar Factories are for sale, any land available is for sale ఆ విధంగా వారు చేసారు.

(అంతరాయం)

అధ్యక్షా, ఇరిగేషన్ సెక్టార్‌పై ఆనాడు చంద్రబాబు నాయుడు గారు తీర్మానం కూడా పెట్టారు. 17.7.96లో యం.ఎస్.రెడ్డి గారు సెక్రటరీ గా ఉన్నారు, పి.వి. నరసింహా రావు గారు ప్రధాన మంత్రిగా ఉన్నారు, పి.వి. రంగయ్య నాయడు గారు ఇరిగేషన్ మినిస్టర్‌గా ఉన్నారు అప్పుడు వీరు చేసినదేమిటి? ఈ మహానుభావులు చేసింది ఏమి లేదని నేను మనవి చేస్తున్నాను. 1996 ఏప్రిల్ మూడవ తేదీన భీమా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు అనుమతి వచ్చింది., పులిచింతల, ఫ్లడ్ ఫ్లో కెనాల్, శ్రీశైలం ఇవన్నీ వచ్చిన తరువాత వారు ఏమి చేశారని అడుగుతున్నాను. పాత ముఖ్యమంత్రి గారు తొమ్మిది సంవత్సరాలు ఉండి ఏమి చేయలేదని మీకు మనవిచేస్తున్నాను. 1996లో వెలుగొండ ప్రాజెక్టు ప్రకాశం జిల్లాలో శంకుస్థాపన చేసారు దానికి 48 లక్షలు ఖర్చు పెట్టినతరువాత చివరకు ఏమి మిగిలిందంటే, బోర్డ్ మిగిలింది.

(అంతరాయం)

అధ్యక్షా, 1999 ఎన్నికల ముందు వెలుగొండ ప్రాజెక్టుకు 139 కోట్లకు ఒక జి.ఒ ఇష్యూ చేసారు. ఎలక్షన్స్ అయిన తరువాత ఆ జి.ఒను మరచిపోయారు. అట్లాగే గండికోట రిజర్వాయర్‌కు, ఫ్లడ్‌ఫ్లో

కనాల్‌కు, శ్రీశైలం సాగర్‌కు ఫౌండేషన్ వేసారు కాని అభివృద్ధ కార్యక్రమాలు జరగలేదని చెప్పక తప్పదు. వారు కాదని అంటారా?
మ.3.10

అందువల్ల ఈ ఇరిగేషన్ సెక్టార్ ఇట్లా వచ్చింది.

ఇంకొక మాట కూడా మీరు చెప్పారు. విద్యుత్ సంక్షోభం ఉంది. పెద్దలు సుబ్బారాయుడుగారు అప్పుడు పవర్ మినిస్టర్‌గా ఉన్నారు. ఆనాడు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న వారందరూ ఏమిటయ్యా ఈ కోత, గృహాలకు కోత, పంపుసెట్లకు కోత, రైతులకు సరిగా రావడం లేదు అని అంటే ఆనాడు 24 గంటలూ రైతులకు కరెంట్ ఇస్తామని చెప్పారు. మీకు గుర్తు ఉందో లేదో

(శ్రీ కె.సుబ్బారాయుడు నుండి అంతరాయం )

24 గంటలూ కరెంట్ ఇవ్వడానికి ఆలోచిస్తామన్నారు. ఏమి చేశారో తెలుసు. శ్రీశైలం పవర్ ప్రాజెక్టు దగ్గర విద్యుత్ ఉత్పత్తి చేయాలి. నాగార్జునసాగర్ ప్రాజెక్టు దగ్గర కూడా ఇరిగేషన్ ప్లస్ పవర్ ఉత్పత్తి చేయాలి. మీరు చేసిన ఘనకార్యం ఏమిటంటే అన్‌సీజన్‌లో ఎక్కడయితే పొలాలకు నీరు ఇవ్వవలసిన అవసరం లేదో, కాలువలకు నీరు ఇవ్వవలసిన అవసరం లేదో అటువంటి అన్‌సీజన్‌లో శ్రీశైలం ప్రాజెక్టు దగ్గర విద్యుత్ ఉత్పత్తి చేశారు. దాని వల్ల అక్కడి నుండి నీరు సాగర్‌లోకి వచ్చింది. అక్కడ కూడా విద్యుత్ ఉత్పత్తి చేసి, నీటిని కిందికి వదిలారు. ఆ నీరంతా ఎక్కడికి పోయింది? కృష్ణా నది ద్వారా వరకు సముద్రంలోకి వెళ్లింది. దానివల్ల వచ్చిన ప్రమాదం ఏమిటయ్యా అంటే 885 అడుగులు నీరు ఉండవలసిన శ్రీశైలం డ్యామ్‌లో 760 అడుగులకు పడిపోయింది. అట్లాగే 510 అడుగుల వరకు నీరు ఉండవలసిన నాగార్జునసాగర్‌లో 490 అడుగులకు అంటే డెడ్ స్టోరేజ్‌కు పడిపోయింది. దురదృష్టం ఏమిటంటే మనకు కరవు వచ్చింది. ఏదయితే డెడ్ స్టోరేజ్‌కు వచ్చిన తరువాత, వర్షాలు పడకపోగా .........

(శ్రీమతి పి. అరుణ, డా.ఎన్. జనార్దనరెడ్డిల నుండి అంతరాయం )

తెలుసుకోమ్మా ! డెడ్ స్టోరేజ్‌కు వచ్చిన తరువాత వర్షాలు పడలేదు. 150 సంవత్సరాల కిందట కాటన్ దొర పుణ్యమా అంటూ బెజవాడ దగ్గర ఆనకట్ట కట్టారు, ఈ 150 ఏళ్లలో ఎప్పుడు నీళ్లకు అవస్థ పడలేదు, ఇబ్బంది పడలేదు. దురదృష్టం ఏమిటంటే మొన్నటి ప్రభుత్వ హయాంలో రెండు సంవత్సరాలు నీళ్లు లేవు రైతాంగానికి . అదే విధంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు వచ్చి 35 సంవత్సరాలైంది.... ....

(డా.ఎన్.జనార్దనరెడ్డి నుండి అంతరాయం )

తొందరపడద్దయ్యా ! 35 సంవత్సరాలయింది నాగార్జునసాగర్ ప్రాజెక్టు వచ్చి. రెండు సంవత్సరాల పాటు నీళ్లు లేవు. ప్రకాశం జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలు, గుంటూరు జిల్లాలో ఆరు లక్షల ఎకరాలు ఆయకట్టు ఉంది. కాని పోయిన సంవత్సరం ప్రకాశం జిల్లాకు ఒక చుక్క నీరు కూడా ఇవ్వలేదు.....

(డా.ఎన్. జనార్ధనరెడ్డి అంతరాయం )

నీకేమి తెలుసు. నువ్వు సివిల్ సప్లయిస్ మినిస్టర్‌గా ఉన్నావు. ఊరుకో. అందువల్ల నేను మనవి చేసేదేమిటంటే, నీళ్లు లేకుండా పోయింది. ఇది ఎందుకు అంటున్నాను అంటే ....

(అంతరాయం )

ఎందుకు బ్రదర్ తొందర పడతావు? నేను సివిల్ సప్లయిస్ గురించి మాట్లాడితే దాని మీద మాట్లాడినా ఒప్పుకుంటాను . కాబట్టి మాట్లాడకు. నిన్ను చూస్తుంటే నాకు నవ్వు కూడా వస్తున్నది.

నేనేమి మనవి చేస్తున్నాను అంటే గత ప్రభుత్వానికి దూరదృష్టి లేకుండా పోయింది. ఆ ప్రభుత్వం చేసింది తప్పు అనడం లేదు. అయితే ఆనాటి ప్రభుత్వానికి వాటర్ మేనేజ్‌మెంట్ గురించి తెలియలేదు. రైతాంగానికి నీళ్లు ఏ విధంగా ఇవ్వాలి, ఎలా వారిని ఆదుకోవాలి అనే ఆలోచన లేకుండా పోవడం వల్లే ఈ దుర్గతి, ఈ దుస్థితి పట్టించారు తెలుగుదేశం ప్రభుత్వం వారు అని చెప్పకతప్పదు. దానిని సెట్ రైట్ చేయాలి. వర్షాలు పడి కూడా నీళ్లు ఇవ్వడం మీకు చేత కాలేదు. అందువల్ల నేను మనవి చేస్తున్నాను ఈ కార్యక్రమాలన్నీ బ్రహ్మాండంగా ఉన్నాయి, బ్రహ్మాండంగా పరిపాలన చేశామని చెప్పుకోవడం సరికాదు......

(అంతరాయం )

ఉండవయ్యా, మా మంత్రిగారు మీటింగ్‌కు పిలిచారు. అయిదవ తారీఖున కృష్ణా డెల్టా పరిధిలోని ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రిగారు మీటింగ్ ఏర్పాటు చేశారు. రైతాంగానికి సేవ చేయాలనే చిత్తశుద్ధి ఉన్నవాళ్లం, రైతాంగం అభివృద్ధి కోరుకునే వాళ్లం, రైతులకు సౌకర్యాలు కలుగచేయాలని కోరుకునే వాళ్లం, రైతుల సంక్షేమం కోరుకునే వాళ్లం . మీలాగా అగ్రికల్చర్ ఎందుకు దండగ, వ్యవసాయం మానుకోండని చెప్పే ప్రభుత్వం మాది కాదు.....

(అంతరాయం )

కదిలిస్తే చాలా చెపుతాను. మీ గురించి చాలా చెప్పవచ్చు. అందువల్ల నేను మనవి చేసేదేమిటంటే, అయిదవ తారీఖున మీటింగ్ ఏర్పాటు చేశారు ముఖ్యమంత్రిగారు. నాగార్జునసాగర్ విషయంలో అయితేనేమి, డెల్టా విషయంలో అయితేనేమి ఏ విధంగా చేయాలి, రైతాంగాన్ని ఏ విధంగా ఆదుకోవాలి, మంచి నీటి సౌకర్యం ఏ విధంగా కలుగచేయాలి నీళ్లు వదిలి అనే దాని గురించి చర్చించబోతున్నాము. రైతాంగం ఇబ్బంది పడకూడదనే ఆలోచన చేస్తున్నాము. మీరు ఏమి చేయబోతున్నారని మమ్మల్ని అడిగారు. We are taking steps. That is the intention of the Government. మనుస్సు ఉంటే మార్గం ఉండకపోదు. మీకు మనస్సు లేదు రైతాంగానికి సేవ చేయడానికి. మాకు ఉంది. అందువల్ల ఈ కార్యక్రమాలన్నీ చేపట్టడం జరిగింది.

అయ్యా, ఇక పంచాయితీరాజ్ విషయం ఉంది. ఒకసారి పెద్దలందరికీ జ్ఞాపకం చేస్తున్నాను. 73, 74 రాజ్యాంగ సవరణలు వచ్చాయి. 73వ రాజ్యాంగ సవరణ యొక్క ప్రధాన అంశం ఏమిటంటే, అయిదు

సంవత్సరాలకు ఒకసారి స్థానిక సంస్థలకు తప్పనిసరిగా ఎన్నికలు జరపాలి. అదే విధంగా ఈ ఎన్నికలు నిర్వహించడానికి స్వతంత్ర ప్రతిపత్తి గల ఎలక్షన్ కమీషన్ ఏర్పాటు చేయాలి ....

(అంతరాయం )

జనార్ధనరెడ్డిగారూ మీకు ఓపిక లేదు. దేశం మొత్తం మీద ఏ విధంగా అయితే ఫైనాన్స్ కమీషన్ ఉంటుందో, అదే విధంగా రాష్ట్రాల్లో కూడా ఫైనాన్స్ కమీషన్ ఏర్పాటు చేయాలి. దానిని మేము చేశాము, 1994 డిసెంబర్‌లో మేము దిగిపోయే ముందు. నరసింహాస్వామి అధ్యక్షతన ఫైనాన్స్ కమీషన్ వేశాము. కాబట్టి మేము అన్నీ చేశాము, ఏమి చేయలేదు అని కాదు. కె.సి.పంత్ ఆధ్వర్యంలో టెన్త్ ఫైనాన్స్ కమీషన్ ఏర్పడింది. గ్రామ పంచాయితీలను బాగా పటిష్టం చేయాలి, గ్రామ స్వరాజ్యం రావాలంటే, గ్రామాలు అభివృద్ధి చెందాలని ఏ విధంగా అయితే గాంధీజీ కలలు కన్నారో, ఆ కలలను నిజం చేయాలనే అభిప్రాయంతో 420 కోట్ల రూ.ల స్పెషల్ గ్రాంటు ఇవ్వడం జరిగింది. ఈ 420 కోట్ల రూ.లను అయిదు ఇన్‌స్టాల్‌మెంట్స్‌గా డివైడ్ చేయాలి. అయితే దురదృష్టం ఈ రాష్ట్రానికి పట్టిన గతి ఏమిటంటే, ఎన్ని ఇన్‌స్టాల్‌మెంట్స్ రిలీజ్ చేశారు మీరు అని అడుగుతున్నాను. అయిదు ఇన్‌స్టాల్‌మెంట్స్‌కు గాను రెండు ఇన్‌స్టాల్‌మెంట్స్ మాత్రమే రిలీజ్ చేసి మిగతా నిధులన్నీ మీ దగ్గరే పెట్టుకున్నారు. వాటిని ప్రజాహిత కార్యక్రమాలకు కాకుండా, అనుత్పాదక కార్యక్రమాలకు ఖర్చు పెట్టారు. కాదంటారా దానిని? నరసింహా కమిటీ రిపోర్టు ప్రకారం 39.2 శాతం నిధులు ఏవయితే ఉన్నాయో వాటిని లోకల్ బాడీస్‌కు, మున్సిపాల్టీలకు ఇవ్వాలని సిఫారసు చేశారు. Did you give a single paisa. ఇవ్వలేదు. అటువంటప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారు లోకల్ బాడీస్ గురించి అని అడుగుతున్నాను. 2000, ఏప్రెల్ ఫస్ట్ నుండి లెవెన్త్ ఫైనాన్స్ కమీషన్ వచ్చింది. 1100, 1200 కోట్ల రూ.లు గ్రామ పంచాయితీలకు అయిదు ఇన్‌స్టాల్‌మెంట్స్‌ల్లో ఇవ్వాలని చెప్పారు. ఎన్ని ఇన్‌స్టాల్‌మెంట్స్ ఇచ్చారయ్యా? నాలుగు సంవత్సరాలైపోయింది. జనార్ధరెడ్డిగారూ, మీరు పంచాయితీరాజ్ మినిస్టర్‌గా ఉన్నారు కదా ! నిజంగా మీకు ప్రేమ ఉంటే ఎందుకు ఇవ్వలేదని అడుగుతున్నాను. ఆర్థిక సంఘం సూచించిన విధంగా నిధులు ఇవ్వలేదు.

(అంతరాయం )

ఎన్ని ఇచ్చావు నువ్వు? ఊరికే దబాయిస్తే ఎట్లా? నేను మనవి చేస్తున్నాను, 11వ షెడ్యూల్‌లోని 29 అధికారాలు స్థానిక సంస్థలకులు ఇవ్వాలని ఉంది. ఎన్ని అధికారాలు ఇచ్చావయ్యా నువ్వు? 18 అధికారాలు ఇచ్చి, మిగతావి ఇంకా అట్టే పెట్టుకున్నావు. అందుకే మా పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పింది 29 అధికారాలు సంపూర్ణంగా ఇవ్వడానికి ఆలోచన చేస్తాము, రాజ్యాంగం ద్వారా సంక్రమింపచేయవలసిన అధికారాలు సక్రమింపచేస్తాము, స్థానిక సంస్థలను బలపరుస్తాము, గ్రామ రాజ్యాన్ని తీసుకొని వస్తాము అని చెప్పాం . అదే విధంగా ఫైనాన్స్ కమీషన్ ఉంది. రెండవ ఫైనాన్స్ కమీషన్ వచ్చింది. అదేమైనా రిపోర్టు ఇచ్చిందా? ఇంతవరకు రాలేదు. ప్రతి అయిదు సంవత్సరాలకు రావాలి. మొన్ననే మన్మోహన్ సింగ్‌గారు చెప్పారు, ఏ విధంగా అయితే దేశంలో ఫైనాన్స్ కమీషన్ రికమండేషన్స్‌ను ఇన్ టోటోగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్సెప్ట్ చేస్తున్నదో, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా యాక్సెప్ట్ చేస్తే గాని రాదు అనే పద్ధతిలో మాట్లాడారు. మాకు ఆ చిత్తశుద్ధి ఉంది, ఆలోచన ఉంది. మీరు మాత్రం మాటలు చెప్పారు. కబుర్లు చెప్పారు. కబుర్లు చెప్పి ఓట్లు దండుకున్నారు, తొమ్మిది సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని పాలించారు. అయితే ప్రజలు ఈ రాజ్యం మాకు

అక్కర్లేదనుకున్నారు, తీర్పు ఇచ్చారు. మీరు అక్కడ కూర్చొన్నారు, మేము ఇక్కడ కూర్చొన్నాము. అందువల్ల నేను మనవి చేసేది పంచాయితీరాజ్ వరకు ఇదీ విషయం .

ఇక హౌజింగ్ విషయానికి వస్తే, 1995-96 సంవత్సరాల నుండి ఇప్పటి వరకు బడ్జెట్ పుస్తకాలు తీసుకుని వచ్చాను. ప్రతి సంవత్సరం అయిదు లక్షల ఇళ్లు అన్నారు. ఆరు లక్షలు అన్నారు, ఏడు లక్షలు, ఎనిమిది లక్షలు అన్నారు. ఈ విధంగా నాలుగు సంవత్సరాల్లో 21 లక్షల ఇళ్లు ఇస్తామన్నారు. ఇంకొకసారి జ్ఞాపకం చేస్తున్నాను పెద్దలందరికీ --1995-96 సంవత్సరంలో 2 లక్షల 55 వేల ఇళ్లు అన్నారు. 1996-97లో ఇచ్చారు. కాని డిసెంబర్‌లో దానిని సస్పెన్షన్‌లో పెట్టారు. అంటే ఏమిటి అన్న మాట? 1996-97లో ఇళ్లు లేవు. 1997-98 లో లేవు. మళ్లీ 1998-99 సంవత్సరం వచ్చేటప్పటికీ ఎలక్షన్స్ వస్తున్నాయని చెప్పి 10 లక్షల ఇళ్లు ఇస్తామన్నారు. ఇదే కార్యక్రమం జరుగుతూ పోయింది. కాబట్టి బలహీన వర్గాల మీద మీకు ఎక్కడ ఉంది ప్రేమ అని అడుగుతున్నాను. ఎక్కడ అమలుపరిచారని అడుగుతున్నాను. 1999 సంవత్సరం తరువాత మళ్లీ అధికారంలోకి వచ్చి అయిదు సంవత్సరాలు పరిపాలించారు. ఈ అయిదు సంవత్సరాల్లో ఎన్ని ఇళ్లు ఇచ్చారు? ఇవ్వలేదు. రెండు సంవత్సరాలు ఇచ్చారు, తక్కినవన్నీ సస్పెన్షన్‌లో పెట్టారు. బడ్జెట్‌లో మాత్రం బ్రహ్మాండంగా అలాట్‌మెంట్ చూపించారు. అయిదు లక్షలు, నాలుగు లక్షలు, మూడు లక్షలు, ఎనిమిది లక్షలు ఇలా మాటలు చెప్పుకుంటూ పోయారు.

మ. 3.20

ఎక్కడిచ్చారని అడుగుతున్నాను నేను. అధ్యక్షా, ఇంకొకటి మనవి చేస్తున్నాను. గోల చేస్తున్నారు అసెంబ్లీలో. ఏమయ్యా, మీ ప్రభుత్వంలో చేసిన విధానా లేమిటో, మా ప్రభుత్వంలో చేసిన విధానాలేమిటో చెబుతున్నాను. మేము అసెంబ్లీ లెజిస్లేటర్సుకి 50 శాతం, మినిస్టరుకి 30 శాతం, ముఖ్యమంత్రికి 20 శాతం కోటా ఇచ్చాం. కాంగ్రెసు పార్టీయా, తెలుగుదేశం పార్టీయా అనే విచక్షణ లేకుండా అందరికీ సమానంగా పంచాం. కాంగ్రెసు పార్టీ అధికారంలో లేనపుడు మీరు ఇన్‌ఛార్జీలను పెట్టి, వాళ్లు చెప్పిన వారికి ఇళ్లు ఇచ్చారు. ముఖ్యమంత్రి కోటాలో రెండు లక్షలో మూడు లక్షలో పెట్టుకుని, ఆయన ఇష్టం వచ్చినట్లు ఇచ్చారు. ఎలక్షను వస్తే బలహీన వర్గాలు జ్ఞాపకం వస్తారు. మీకు ఇళ్లు వస్తాయని, మీ వాళ్లు ఒక్కొక్క శాసనసభ్యునికి 1500, రెండు వేలు ఇళ్లు ఇచ్చిన సందర్భా లున్నాయి. ఎలక్షను ముందు ఓట్లు వేయమని చెబుతారు. ఈనాడు నిబంధనలు లేకపోతే మీరు కేకలు వేస్తారు. మీరు చేయలేదా ఈ పని? 1994లో అధికారంలోకి వచ్చినపుడు, 99లో అధికారంలోకి వచ్చినపుడు ఏం చేస్తున్నారు? అసలు కాంగ్రెసు శాసనసభ్యులకు ఇళ్లు ఇచ్చారా? 300 లేక 400 ఇచ్చేవారు. మీరు 1500 తీసుకునేవారు.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ ఒక మాటన్నారు. ఇన్ని ప్రాజెక్టులంటున్నారు, ఈ నిధులన్నీ మీరెక్కడ నుంచి తెస్తారని అడిగేరు. ఏ విధంగా నిధులు సమకూర్చుకోవాలన్నది ప్రభుత్వం శ్రద్ధతో ఆలోచించి, 8-10 ప్రాజెక్టులు 2 సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పాము. మిగిలిన 21 ప్రాజెక్టులను 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పాము. 8 మాసాలలో 4 మాసాలు మీరే ఉన్నారు. ఈ డబ్బు తప్పక తీసుకు వస్తాము. వాగ్దానం చేసి బడ్జెటులో పెట్టినవి కాంగ్రెసు పార్టీ అమలు చేసి తీరుతుంది.

ఇక పవర్‌సెక్టారుంది. రిఫారమ్సు పేరుతో రూ.3600 కోట్లు ప్రపంచ బ్యాంకు నుంచి తెచ్చారు. ఏం సాధించారు? డిస్కమ్ పేరు పెట్టి, డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్‌మిషన్ పేరు పెట్టి రూ.40 వేల కోట్లు ఖరీదు చేసే

లైన్సు, సబ్ స్టేషన్సును ప్రైవేటు పార్టీలకు అమ్మివేయాలని ప్రపంచ బ్యాంకు చెప్పిందనే అభిప్రాయంతో దీనిని 2003 నాటికి బిగిన్ చేసి ప్రైవేటీకరణ చేయాలనే అభిప్రాయంతో చేశారు. ఈ డిస్ట్రిబ్యూషన్‌తో మొత్తం కలుపుకుంటే, రూ.3,200 నుంచి రూ.3,300 కోట్లు ఎసెస్ చేసి, బేరం పెట్టారు. ఈ విధంగా సంస్కరణలు ప్రవేశపెట్టి, కాంగ్రెసు ప్రభుత్వం సంపాదించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ గాని, ఫ్యాక్టరీస్ గాని, పరిశ్రమలు గాని, కోఆపరేటివ్, పవర్ సెక్టార్లు గాని చాలా తప్పు అంచనా వేసి తక్కువ ధరకు, అవసరాన్ని బట్టి మీ పార్టీ వారికి అమ్ముకోడానికి ప్రయత్నం చేశారు. నేను కాదనడం లేదు. అట్లా చేశారు. అందువల్ల ఎన్ని పోయాయి? రోశయ్య గారు చెప్పారు ఎసెట్స్, లయబిలిటీస్ గురించి. రూపాయికి 63 పైసలు. అంటే, అప్పులు ఒక రూపాయి అయితే, ఆస్తులు 63 పైసలు. రెవెన్యూ ఋణభారం గురించి, డెఫిసిట్ గురించి చెప్పారు.

నేను వ్యక్తుల గురించి మాట్లాడితే వద్దంటున్నారు. I do not want to comment on that. But whatever it may be -- ప్రసిద్ధ ఆర్థిక వేత్త నికొలాయ్ నికొలస్ ఋణభారం గురించి కామెంట్ చేశాడు. ఏ విధంగా ఇతర దేశాలు తాము సంపాదించుకున్న ఆస్తులు ప్రపంచ బ్యాంకు వల్ల ఫెయిలయ్యాయో. ఇండోనీషియా, బ్రెజిల్ వంటి వాటి గురించి చెప్పాడు. ఇంకొక విషయం మనవి చేయాలి. ఈ రాష్ట్రంలో చెల్లించాల్సిన వడ్డీల విషయానికొస్తే, కాంగ్రెసు హయాములో 3 రెట్లు పెరిగితే, తెలుగుదేశం హయాములో 4 రెట్లు పెరిగాయి. We are paying more towards interest. మా ప్రభుత్వం కూడా అప్పులు తెచ్చాం. కాదనడం లేదు. మొన్న అడిగేరు, రూ.6,700 కోట్లు ఎక్కడ నుంచి తెస్తారని అడిగేరు. ప్రపంచ బ్యాంకు నుంచా అన్నారు. నేను చెబుతున్నాను, అప్పటి ఆర్థిక మంత్రి రామకృష్ణుడు గారు కూడా ఇప్పుడిక్కడ ఉన్నారు, 12వ ఆర్థిక సంఘానికి 6 వేల కోట్లో, 7 వేల కోట్లో అప్పు కావలసి వస్తే, మీ దాన్నే మేము చేస్తున్నాము. అయితే మీలాగా షరతులకు లోబడి, మదర్ కమిటీలు పెట్టమని, యూజర్ ఛార్జీలు వసూలు చేయమని, షరతులతో మేము అంగీకరించే పరిస్థితి లేదు. అందువల్ల షరతులు లేని అప్పులను ప్రభుత్వం తీసుకుంటుంది. బెంగాల్ కూడా అప్పు తీసుకుంటున్నారు. But they never accepted any conditions from the world bank. మొన్న పత్రికలో వచ్చింది – ఆస్ట్రియా కండిషన్సు, అమెరికా కండిషన్సు అని. ఇవేమి కండిషన్సు? ఆస్ట్రియా నుండి కాంగ్రెసు వాళ్లు అప్పు తీసుకుంటే మీరు కూడా షరతులకు లోబడే అప్పు తీసుకుంటారా అంటే, అలా తీసుకోవాలని సిద్ధాంతమా? కాదని మనవి చేస్తున్నాను. మీది తాకట్టు పెట్టే విధానం. అటువంటి సార్వభౌమాధికార విధానానికి కాంగ్రెసు పార్టీ ఒప్పుకోదని మనవి చేస్తున్నాను. కేంద్రంలో మా మానిఫెస్టోలో పెట్టాం. లాభాలు సంపాదించే పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయదని మనవి చేస్తున్నాను. అటువంటి వాటికి పార్టీ ఒప్పుకోదు. పెద్ద సంస్థ ఆర్టీసీ ఉంది. పవర్ సెక్టారుంది. సింగరేణి కాలరీస్ ఉన్నాయి. పెద్ద పెద్ద పరిశ్రమలకు నష్టాలు వచ్చాయనుకోండి, నష్టాలు రావడానికి గల కారణాలేమిటో విచారించకుండా, మనసు పెట్టకుండా నష్టాలు వచ్చాయని, అమ్మి పారవేయము. This is a very dangerous policy. ఈ సిద్ధాంతం వల్ల మిగిలింది ఏమీ లేదు రాష్ట్రంలో. సంపద ఉండదు. తప్పక దీని విషయంగా ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను.

అనేక కుంభకోణాలున్నాయి. మొన్న సోమశేఖర కమిషను వేశారు. నేనే ఆ డిస్కషనును మొదట ఇనీషియేట్ చేశాను. ఎందుకు దానిని గురించి తడబాటు పడుతున్నారో అర్థం కావడం లేదు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి : మరి 1989 నుంచి 94 వరకూ ముఖ్యమంత్రులు అంతమంది ఎందుకు మారారో చెప్పమనండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి : ఆనాడు సుప్రీం కోర్టు ఒక్క డైరెక్షను ఇచ్చింది -- not to release the funds. అయినప్పటికీ Coming to know that there is an order from the Supreme Court we said that the Chief Minister himself was responsible for release of these funds. He was responsible for this scandle. అనాడు అడిగేము. సంతకం పెట్టావా లేదా అని. ఆఫీసర్సు చెబితే పెట్టానన్నారు. అప్పుడు రూములో నేను మాట్లాడేను. మంచి పని జరిగితే మా ప్రభావం అని, చెడ్డ పేరు వస్తే అధికారులు చెప్పారు అనే సిద్ధాంతం మా కాంగ్రెసు కల్చరు కాదు. You take a decision as to who will take up the responsibility but we are not going to blame on this.

ఇంకో విషయం మనవి చేస్తాను. మీ యొక్క నైజం. జి.వి.కె.ఇండస్ట్రీస్ లో పవర్ ప్రాజెక్ట్సు ఉన్నాయి. ఆ పవర్ ప్రాజెక్ట్సును ఆనాడు ఎన్‌టి రామారావు కేన్సిల్ చేస్తాము, కేన్సిల్ చేస్తాము అన్నారు. కేన్సిల్ చేశాక కోర్టు నుంచి స్టే తెచ్చారు. ఆనాడు నేను, జనార్దనరెడ్డి గారు మా పార్టీ తరపున పోయాము. పిపిఎ అగ్రిమెంట్సు మీద సి.ఎం. పిలిచారు. పోయి, అడిగేము. పిపిఎ అగ్రిమెంట్సు చూపించమని అడిగేము. అవి కాన్ఫిడెన్సు, చూపించే అవకాశం లేదన్నారు.

మ 3 . 30

అసలు జివికె సంగతి చెప్పమని అడిగాము . అంటే మేము దానిని క్యాన్సిల్ చేశాము అన్నారు . అప్పుడు సుబ్బారావుగారు ఎలక్ట్రిసిటీ బోర్డులో వున్నారు . అయన అన్నారు సార్ మనమే ఆర్డర్ ఇచ్చాము అన్నారు . 6 . 10 . 95 నాడు ఆయన ఆర్డరు ఇస్యూ చేశారు అంటే అప్పుడు ఎస్ వి ప్రసాదు గారిని పిలిచి అడిగితే సంతకం ఐపోయింది అని ఆయన అన్నారు . వీటితో మాకు సంబంధం లేదు . ...... అందువలన అసలు విషయం విన్నాక మాట్లాడు . అప్పుడు ఎస్‌వి ప్రసాద్ పర్సనల్ సెక్రటరీగా వున్నారు .

శ్రీ కె సుబ్బారాయుడు (నర్సాపూర్)ః అధ్యక్షా, గౌరవసభ్యులను కోరుతున్నాను . జివికె గానీ స్పెక్ట్రం గానీ కాంగ్రెస్‌పార్టీ హయాములోనే పిపిఎస్‌కు ఎంటర్ కావడం జరిగింది . మేము వచ్చిన తరువాత వీలయినంత వరకు కాంగ్రెస్‌పార్టీ ఒప్పుకున్న దానిని చట్టపరంగా, వీలయినంతవరకు, మ్యాగ్జిమం తగ్గించి మళ్లీ కంటిన్యూ చేశాము . కానీ గౌరవసభ్యులు మేము తప్పు చేశామని చెబుతున్నారు . మీరు ఎన్నికల ముందు పిపిఎస్ తగించి, ప్రక్షాళన చేసి ఆదా చేస్తామని అన్నారు . బడ్జెట్‌లో దాని మాటే ఎత్తలేదు . కాబట్టి పిపిఎస్ మీద కామెంట్ చేసే హక్కు మీకు లేదు . దీనిపై మీ స్టాండ్ చెప్పండి .

( అంతరాయం )

ఛైర్మన్ ః సుబ్బారాయుడుగారూ, కూర్చోండి .

శ్రీ కె సుబ్బారాయుడు ః జివికె స్పెక్ట్రం మీద మీ స్టాండ్ చెప్పండి .

ఛైర్మన్ ః మీరు క్లారిఫికేషన్ అడిగారు . ఇచ్చాను . కూర్చోండి . వారిని మాట్లాడనివ్వండి .

శ్రీ గాదె వెంకట రెడ్డి : 1994 అక్టోబరు 31వ తేదీన బిపిఎల్ ప్రాజెక్టు రు 1650 కోట్లకు ఎంటర్ అయితే, వారు అధికారానికి వచ్చి రు 2630 కోట్లకు ప్రపోజల్ పెట్టారు , తరువాత నెగోషియేషన్స్ అన్నారు, రు 2300 కోట్లు అన్నారు . మా ప్రభుత్వం వచ్చింది . ఈ ప్రాజెక్టులకు సంబంధించినంతవరకు ......

శ్రీ కె సుబ్బారాయుడు : సార్, అసలు మీ స్టాండ్ ఏమిటి అనేది చెప్పండి ..

ఛైర్మన్ : క్లారిఫికేషన్ అడిగారు, కూర్చోండి .

శ్రీ గాదె వెంకట రెడ్డి : పవర్ ప్రాజెక్టులకు, పరిశ్రమలకు రు 46 వేల కోట్లు అప్పులు తెచ్చి దాంట్లో రు 22 వేల కోట్ల క్యాపిటల్ ఖర్చుచేశారు. The capital expenditure was very, very minimum in telugudesam party's government but not in congress party's government. మేము ఉండగా 19 శాతం క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ఉంటే, వారు వచ్చిన తరువాత దానిని 8, 9 శాతానికి తెచ్చిన విషయం మనవిచేస్తున్నాను . 1999 లో.....

శ్రీ కె సుబ్బారాయుడు : అసలు వాళ్ల స్టాండ్ చెప్పమనండి అధ్యక్షా, నాకు ఒక్క నిముషం ఇవ్వండి .

ఛైర్మన్ : సుబ్బారాయుడుగారూ, వారు మాట్లాడడం ఐపోవచ్చింది . కూర్చోండి . మీరు అడిగారు . నేను ఇచ్చాను . కూర్చోండి .

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, రోషిణి, ఆదరణ, దీపం, చేయూత , ముందడుగు, కోటివరాలు వంటి అనేకమైన ప్రణాళికలు ప్రారంభించిన విషయం మీకు జ్ఞాపకం చేస్తున్నాను . ఆదరణ కార్యక్రమానికి సంబంధించినంతవరకు ఒకటి చెప్పదలచుకున్నాను . ఇందులో ఫస్ట్ యూనిట్‌గా 2500 మందికి సైకిళ్లు, క్యాన్లు ఇచ్చారు . ఇందులో యూనిట్ కాస్ట్ వచ్చి రు 2599, లబ్ధిదారుని కంట్రిబ్యూషన్ రు 500 లు అయితే సైకిలు ఖరీదు రు 1600, క్యాను రు 200 ఉంటే ఉండగా వీరు యూనిట్‌ను రు 2500 ఇచ్చి బుక్‌చేసి, నిధులు దుర్వినియోగం చేశారు అని మాట్లాడడంలేదు . ఆడపిల్లలకు సైకిలు ఇస్తే దాని ఖరీదు సుమారు రు 1200 ఉంటుంది వీరు రు 1700 చార్జిచేశారు . ఇస్త్రీపెట్టి, బల్ల రెంటికి కలుపుకుని మార్కెట్‌లో రు 3000 లేకపోతే రు 3400 ఉంటుంది దానికి మీరు రు 5000 చార్జిచేశారు . ఇచ్చిన వస్తువుల క్వాలిటీ కూడా బాగాలేదు . అందువలన ఆ విషయాన్ని ప్రభుత్వదృష్టికి తెచ్చి ఆపించివేశాము . దీపం అన్నారు మంచిదే, దీపం ఇచ్చారు . అది కూడా మా వాళ్లు అన్నట్లుగా కొడికట్టింది అని నేను చెప్పలేదు . ఇది ఒక ప్రచారం ఐపోయింది . 2004 మునిసపల్ ఎలక్షన్లు వస్తే దీపం, జనరల్ ఎలక్షన్లు వస్తే దీపం, సమితి ఎలక్షన్లు వస్తే దీపం, అంతే తప్ప మామూలుగా ఇచ్చే పరిస్థితి లేదు . ఇక వెలుగు కార్యక్రమంలో చాలా లోపాలు వున్నాయి . విపరీతంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అర్హులు అనర్హులు అనే తేడా లేకుండా ఇచ్చారు . దీనిని తప్పకుండా రెవ్యూ చేయవలసిన అవసరం ఉంది . అంతే కాకుండా దీనికి సంబంధించి అవకతవకలు , లోపాలు విచారించి సంబంధిత అధికారుల పై తప్పకుండా చర్య తీసుకోవాలి . ఇక కోటి వరాలులో 30 లక్షల మందికి ఇండ్లస్థలాలు ఇస్తామని అన్నారు . 99 ఎన్ని కలకు ముందు 10 లక్షల ఇండ్లస్థలాలు ఇస్తామని అన్నారు . ఎన్నిక లు ఐపోయిన తరువాత మళ్లీ వాగ్దానాలు చేస్తూ, ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టి, ఒక్క ఎకరం ల్యాండ్ ఎక్వయిర్ చేసి ఎక్కడయినా ఇండ్లస్థలాలు ఇచ్చారా ? మళ్లీ ఎన్నికలు వచ్చినందున 10 లక్షలు ఇస్తాము

అన్నారు . ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు ఎన్నికలు ఐపోయిన తరువాత మర్చిపోయే పరిస్థితి టిడిపికి సరిపోయింది గానీ మా ప్రభుత్వానికి కాదు అని మనవిచేస్తున్నాను .

మ.3.40

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, ఆనాటి ముఖ్యమంత్రిగారు మొట్టమొదటిసారిగా 1995లో దక్షిణ కొరియా వెళ్లి వచ్చారు. అప్పటికే ఎన్.టి.రామారావు గారిని సాగసంపారు. ప్రజల యొక్క మనస్సులను మళ్లించడానికి గాను ప్రజల వద్దకు పాలన అనే పేరుతో ....

డా. నాగం జనార్ధనరెడ్డి : అధ్యక్షా, 2003-04 బడ్జెట్ మీద చర్చ జరుగుతోందా లేక 2004-05 బడ్జెట్ మీద చర్చ జరుగుతోందా అనే అనుమానం మాకు కలుగుతోంది. అధికారంలో వారు వుండి ఆ రకంగా మాట్లాడుతున్నారా ? రోశయ్య గారు ప్రవేశ పెట్టిన బడ్జెట్ మీద చర్చ జరుగుతోందా లేక రామకృష్ణుడు గారి బడ్జెట్ మీద చర్చ జరుగుతోందా అనేది మాకు అర్థం కావడం లేదు, రోశయ్య గారు దాని గురించి చెప్పాలి. మొత్తం మా బడ్జెట్ గురించే ఆయన మాట్లాడుతున్నారు కాని మీ బడ్జెట్ గురించి అసలు ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులైన మిత్రులు నాగం జనార్ధన రెడ్డి గారికి ఒక ధర్మ సందేహం కలిగింది. 'ఏమిటీ, ఈయన 2004-05 సంవత్సరానికి సంబంధించి రోశయ్య ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి మాట్లాడకుండా పాత బడ్జెట్ గురించే మాట్లాడుతున్నారని'. బహుశ, మొదట్లో ఆయన విని వుండరని అనుకుంటున్నాను. మొదట ఈ బడ్జెట్ గురించి చెప్పి, కంపారిటివ్‌గా చెబుతున్నారు. జనార్ధన రెడ్డి గారూ, ఒకసారి రికార్డ్స్ చూడండి. 2004-05 సంవత్సరానికి రోశయ్య ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధికి దోహదపడే బడ్జెట్, మంచి బడ్జెట్ అని ఒకటికి నాలుగు సార్లు చెప్పారు, మీరు వినలేదు. ఆయన చెప్పి, గతంలో ఏమి జరిగిందో కంపారిటివ్‌గా ఒకసారి గుర్తుకు తెచ్చేందుకు చెబుతున్నారు తప్ప, ఇందులో తప్పేమీ లేదు.

శ్రీ వై.రామకృష్ణుడు (తుని): అధ్యక్షా, ఇది ధర్మ సందేహం కాదు, వాస్తవం. ఎందుచేతనంటే, వెంకటరెడ్డిగారు 1996-97 బడ్జెట్ గురించి చెబుతున్నారు. అదే విధంగా 2003-04 బడ్జెట్ గురించి చెబుతున్నారు. ఇప్పటి బడ్జెట్ గురించి చెప్పడం లేదు. వెంకటరెడ్డిగారు చాలా ఎక్స్‌పర్ట్ ఆ విధంగా చెప్పడంలో. మేము ఇద్దరం శాసన సభ్యులుగా చాలా రోజుల నుంచి వున్నాము. ఆయన బడ్జెట్ మీద అప్పుడు అపోజిషన్‌లో వున్నపుడు మాట్లాడారు, ఇప్పుడు రూలింగ్ పార్టీలో వుండగా మాట్లాడుతున్నారు. 1990-91 తరువాత రోశయ్యగారు 2 బడ్జెట్‌లు ప్రవేశ పెట్టారు. అది కూడా కంపేర్ చేస్తే బాగుంటుంది.

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, 1983-84 నుంచి 1991-92, 1992-93 గురించి చెప్పాను. అప్పుడు మీరు లేరు. మా ప్రభుత్వం గురించి కొంచం డీప్‌గా చెప్పవలసిన అవసరం వుంది. మీరు ప్రణాళికలు ఈ విధంగా పెట్టారు, ఖర్చు పెట్టలేకపోయారు, మేము ఎక్కువ ఖర్చు పెడుతున్నామని చెప్పాను. మా ప్రభుత్వం విధానం ఇది, మా ప్రభుత్వం పద్ధతులు ఇవని చెబుతూ వచ్చాను. 2004-05లో మేము ప్రామిస్ చేసిన విషయాలు, ఎన్నికల ప్రణాళికలో ప్రామిస్ చేసిన విషయాలు, మా ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారు

పాదయాత్రలోచెప్పిన విషయాలు, ప్రజాహిత యాత్రలో చెప్పిన విషయాలు, ప్రజాచైతన్య యాత్రలో చెప్పిన విషయాలు – ఏ విధంగా ఎన్నికల మానిఫెస్టోలో చెప్పామో, ఆ విషయాలన్నీ చెబుతున్నాము, మీరు వినలేదేమో.

ఏదైనా ఒక విషయం మనవి చేస్తాను. జన్మభూమి గురించి చెప్పాలి వస్తే, I am the strong supporter of Janma Bhoomi. రామకృష్ణుడు గారికి తెలుసు. ఈ జన్మభూమి కార్యక్రమం ఏ విధంగా ఆవిర్భవించిందనే విషయాన్ని గురించి అవగాహన చేసుకోవలసిన అవసరం వుంది. కొంతమంది మా వారిలో కూడా భిన్నాభిప్రాయాలు వున్నాయి, భేదాభిప్రాయాలున్నాయి. రాష్ట్రంలో ప్రజానీకానికి సంబంధించినంత వరకూ ఒక ఉద్యమంగా తీసుకొచ్చి జన్మభూమిని రద్దు చేస్తే బాగుంటుందని మాట్లాడుతున్నారు. ఇది అర్థం చేసుకోవలసిన అవసరం వుంది.

1995 సెప్టెంబర్ 1వ తేదీన వారు అధికారంలోకి వచ్చిన తరువాత, ఏ కారణాలైనా కాని, ఆయన దక్షిణ కొరియాకు వెళ్లి వచ్చారు. వెళ్లి వచ్చిన తరువాత ప్రజల వద్దకు పాలన అనే కార్యక్రమాన్ని మొదట ప్రవేశపెట్టారు. నవంబరు 1, 1995 నుంచి వారం రోజుల పాటు ప్రజల వద్దకు పాలన కార్యక్రమం అన్నారు. వారు ఏ కార్యక్రమమైనా వారం రోజులు పెట్టేవారు. అక్కడ నుంచి డిసెంబరు ఒకటి నాటికల్లా శ్రమదానం అన్నారు. జనవరి 1, 1996 నాటి నుంచి శ్రమదానం కార్యక్రమం పెట్టారు. అది 100% శ్రమదానం. రామకృష్ణుడు గారు వినాలి. 100 % శ్రమదానం ఎందుకు చేసారో తెలుసు, అది ఒకసారి జ్ఞాపకం చేస్తున్నాను.

స్కూల్‌కి సంబంధించి సున్నం కొట్టడానికి రు.2000, మండల ప్రజాపరిషత్‌లు ఖర్చు పెట్టుకోవచ్చు అన్నారు. జిల్లా పరిషత్‌లు రంగులు వేయించుకోడానికి రు.2000, పంచాయతీరాజ్ వారు సున్నం వేయించుకోడానికి రు.1000 అన్నారు. అందులో ప్రజల శ్రమ దానమేమీ లేదు. అందులో 100 % అమౌంట్ అంతా borne by the Government and Local Bodies. తరువాత ప్రజల వద్దకు పాలన, శ్రమదానం కాక మైక్రో ప్లానింగ్ అనే మూడోది పెట్టారు. ప్రజల వద్దకు పాలన, శ్రమదానం, మైక్రో ప్లానింగ్, ఈ మూడూ కలిపి 'జన్మభూమి కార్యక్రమం' అని అన్నారు. ఈ 'జన్మభూమి కార్యక్రమానికి' మొదటి బడ్జెట్‌లో ప్రొవిజన్ లేదు. This was the first Budget which was introduced in January, 1997. ప్రతి సంవత్సరం 4 సార్లు 'జన్మభూమి కార్యక్రమం' చేసేవారు. అందులో ప్రధానమైన కర్తవ్యం ఏమిటంటే, గ్రామాలకు వెళ్లాలని ముఖ్యమంత్రిగారి సందేశం.

ముఖ్యమంత్రిగారి సందేశం కలర్ పేపర్ మీద ప్రింట్ అయ్యేది. ఒకో కలర్ పేపర్ ఖరీదు ఆనాడు రు.14 వుండేది. ఆ విధంగా లక్షలాది కరపత్రాలు ప్రింట్ చేసేవారు. 'జన్మభూమి కార్యక్రమం'లో వాటి ప్రధాన కర్తవ్యం - conveying the Message of the Chief Minister - దాని కంటే ముందు 'జన్మభూమి కార్యక్రమం' జండాలు వుండేవి. జన్మభూమి టోపీలు వుండేవి, జన్మభూమి స్టిక్కర్లు వుండేవి. తరువాత ఎం.డి.ఒ.కు రు.10,000 మండల ప్రజా పరిషత్ ఫండ్ నుంచి ఇచ్చేవారు. వారం రోజులపాటు మండల ప్రెసిడెంట్‌కు హైర్డ్ వెహికిల్, మండల ఎం.డి.ఒ.కు హైర్డ్ వెహికిల్ ఇచ్చేవారు. ఈ విధంగా మొత్తం 1124 మండలాలు వున్నాయి. అన్ని మండలాలలో కూడా ఈ విధంగా డబ్బు ఖర్చు పెట్టేవారు.

అందువల్ల నేను మనవి చేసేదేమిటంటే, 'జన్మభూమి కార్యక్రమం' పేరుతో హైదరాబాదు సిటీలో హోర్డింగ్స్, మండలాలలో బస్ స్టాండ్స్‌లో హోర్డింగ్స్ పెట్టి, బులెటిన్స్ పేరుతో విపరీతంగా డబ్బు ఖర్చు పెట్టారు. నేను చెప్పేది, ఎంతో వేస్ట్‌ఫుల్ ఎక్స్‌పెండిచర్ చేసారు.

**( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )**

స్పీకర్ సర్, నేను మనవి చేస్తున్నాను, ఈ జన్మభూమి కార్యక్రమాన్ని ఇంకొక రూపంలో వేస్ట్‌ఫుల్ ఎక్స్‌పెండిచర్ లేకుండా 'రాజీవ్ పల్లెబాట' అనే పేరుతో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి రాజశేఖర రెడ్డి గారు వారంలో రెండు రోజులు గ్రామాలకు వెళుతున్నారు. అక్కడి ప్రజల సమస్యలను తెలుసుకొంటున్నారు. ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు. దానికి డబ్బు ఖర్చు లేదు. ఈ విధంగా వేస్ట్‌ఫుల్ ఎక్స్‌పెండిచర్ లేకుండా చేసారు అనే మాటను మనవి చేస్తున్నాను. 'జన్మభూమి కార్యక్రమం' అనే స్పిరిట్ వుంది కాబట్టి involvement of public is essential. అందుకనే 'జన్మభూమి కార్యక్రమం'ను మరొక రూపంలో ఏదో ఒక విధంగా ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. అందువల్ల మంచి కార్యక్రమాలు జరుగుతాయనే మాటను మనవి చేస్తున్నాను.
మ.3.50

నేను మనవి చేసేది ఏమిటంటే గత ప్రభుత్వం నీరు–మీరు కార్యక్రమమని పేరు పెట్టారు. 2001 సంవత్సరములో ఆంధ్ర ప్రదేశ్‌లో మంచి నీటి కరువు వచ్చింది.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఈ కార్యక్రమానికి 1800 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. అధ్యక్షా, మీకు తెలుసు యన్.టి. రామారావు గారు వుండగా ...

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం): అధ్యక్షా, వెంకటరెడ్డి గారు చాలా పెద్ద మనిషి, మంచి అనుభవం వున్న వ్యక్తులు. జన్మభూమి కార్యక్రమంలోని మంచిని వారు కామెంట్ చేస్తున్నారు. మరి ఈ రాజీవ్ పల్లెబాట కార్యక్రమానికి ప్రధానమంత్రి గారి ఫోటో లేకుండా సోనియా గాంధీ గారి ఫోటోను పెట్టి ప్రభుత్వ ధనంతో రిలీజ్ చేశారు. ఈ విధంగా చేసినవారు జన్మ భూమి కార్యక్రమంపై కామెంట్ చేయడానికి అర్థముండాలి.

శ్రీ గాదె వెంకటరెడ్డి : అధ్యక్షా, 1800 కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని జన్మభూమి కార్యక్రమంలో వృథా చేశారు. చివరకు ఈ కార్యక్రమం ఏమైనదంటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నామినేషన్ కార్డులను ఇచ్చే కార్యక్రమంగా తయారైనది. అందుకనే ఈ కార్యక్రమాన్ని ఏవిధంగా చేస్తే బాగుంటుందని మేము దీని విషయం గురించి ఆలోచిస్తున్నాము.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

2001వ సంవత్సరంలో మంచినీటి కరువు వచ్చినప్పుడు, చంద్రబాబు నాయుడు గారు ఏమి చెప్పాలో ఆలోచించి నీరు–మీరు అనే పేరుతో కార్యక్రమంను మొదలుపెట్టాడని మనవి చేస్తున్నాను. 1600 కోట్ల రూపాయలు వృథా అయినది. ఇంకుడు గుంతలు అన్నారు. అసెంబ్లీలో ఇంకుడు గుంతలు, హైస్కూలులో ఇంకుడు గుంతలు, జిల్లా పరిషత్తులో ఇంకుడు గుంతలు, దేవాలయాలలో ఇంకుడు గుంతలు ఈ విధంగా ఎక్కడబడితే అక్కడ ఇంకుడు గుంతలని చెప్పి కొన్ని కోట్ల రూపాయలు వృథా చేశారు. ఈ కార్యక్రమం వలన భూగర్భ జలాలు పెరిగి మంచినీటి సమస్య, సాగునీటి సమస్య పరిష్కారమవుతుందని చెప్పే కార్యక్రమం ఇది. ఇటువంటి మోసపూరితమైన కార్యక్రమానికి డబ్బు లేకుంటే చివరకు దేవాలయాలలోని డబ్బును, పేదలకు ఇచ్చే డిఆర్‌డిఏ డబ్బు, ఆర్ఐడిపి డబ్బు, మార్కెట్ కమిటీల డబ్బు మొత్తం జమ చేసి నీరు–మీరు కార్యక్రమానికి ఇచ్చే డబ్బుగా కాకుండా వారి పార్టీ కార్య కర్తలకు ఇచ్చి దోచుకునే విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇది నీరు–మీరు కార్యక్రమం ఎలా అవుతుందని అడుగుతున్నాను. ఈ నీరు–మీరు కార్యక్రమం వలన 1600 కోట్ల రూపాయలు వృథా చేశారని మనవి చేస్తున్నాను. దీని గురించి ఆలోచించండి. మీరు అరచి ప్రయోజనం లేదు. అందువలననే ప్రజలు మీకు ఓట్లు వేయలేదు. ఇటువంటి ప్రజా వ్యతిరేక, అనుత్పాదక కార్యక్రమాలు చేపట్టడం వల్లనే ప్రజలు ఓట్లు వేయలేదనే విషయం గుర్తుపెట్టుకోండి. దీనిని మీరు సింహావలోకనము చేసుకోండి. ఎందుకు ఓడిపోయారో, దీని గురించి మీరు ఆలోచించుకోవాలి. అసెంబ్లీలో వూరికే ఓట్లు పోయాయని చెప్పి కేకలు వేసి, గందరగోళం చేస్తే నడిచే కార్యక్రమం కాదని మనవి చేస్తున్నాను.

తరువాత క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం గురించి మాకు ఏమాత్రం అర్థం కాలేదు. ఇక్కడ వుంటే సమస్యలతో ఇబ్బంది పెడతారని చెప్పి ప్రతి శనివారం ఎం.ఎల్.ఏలను అందరినీ ఇక్కడ వుండడానికి వీలు లేదు, జన్మభూమి కార్యక్రమమునకు వెళ్లండని వారిని ఇబ్బంది పెడతారు. ఆఫీసర్ల విషయం గమనిస్తే పాపం వారు మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్‌లని అంటున్నారు. గత ప్రభుత్వంలో ఇటువంటి పరిపాలన జరిగింది తప్ప ఎటువంటి కార్యక్రమాలు జరగలేదు.

రేషన్ కార్డులకు సంబంధించి బోగస్ రేషన్ కార్డులు వున్నవి. చాలా మంది అనర్హులకు బోగస్ రేషన్ కార్డులు ఇచ్చారు. ఈ బోగస్ కార్డులన్నిటినీ తిరిగి విచారణ జరిపించాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. తిరిగి కొత్త కార్డులు ఇవ్వాలి. చాలా మంది పేదవారికి కార్డులు రానందున వారందరికీ తిరిగి కొత్త రేషన్ కార్డులను ఇవ్వాలి. పెద్ద భూస్వాముల దగ్గర కార్డులు వున్నాయి. పావర్టీ లైన్‌కు పైన వున్నటువంటి వారి దగ్గర కార్డులు వున్నాయి. అంతే కాకుండా ఒకే ఇంటిలో రెండు, మూడు రేషన్ కార్డులు వున్నాయి. ఆఖరుగా నేను మనవి చేసేదేమిటంటే .....

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

అయ్యా, చరిత్ర చెప్పాలంటే అన్ని రాజకీయ నాయకుల చరిత్రను నేను మెయింటెయిన్ చేశాను. వారి స్పీచెస్ నా దగ్గర వున్నాయి. వాటి గురించి చెప్పే సామర్థ్యం నాకు వుంది. కోస్తా ప్రాంతానికి సంబంధించి కొన్ని సలహాలను ప్రభుత్వానికి ఇవ్వదలచుకున్నాను. సైక్లోన్ ప్రోన్ ఏరియాలు వున్న ప్రాంతాలలో కొన్ని పూరి గుడిసెలు

వున్నాయి. వారందరికీ బలహీనవర్గాల పేరుతో ఇళ్లు ఇచ్చి సహాయం చెయ్యండి. ఒక జీవో జారీ చేసి వారందరికీ ఇళ్లు ఇవ్వండి. సైక్లోన్ ప్రోన్ ఏరియాలలో స్పెషల్ కోటా క్రింద వారికి ఇళ్లు ఇవ్వమని అడుగుతున్నాను.

దొరువులు, అర ఎకరం, 30 సెంట్లు, 40 సెంట్లు వున్న పేదవారు ఈ కోస్తా ప్రాంతంలో చాలా మంది వున్నారు. వీరంతా పూలు, కూరగాయలను పండిస్తున్నారు. వారికి మోటార్లు లేనందున వారికి మోటార్లు సబ్సిడీపై ఇవ్వాలని, అదనపు కోటా క్రింద మోటార్లు ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం క్రింద 15,20 సంవత్సరాల క్రితం డెల్టా ప్రాంతంలో పేదవారు, హరిజనులు, గిరిజనులు, బలహీనవర్గాల వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చారు. కాని వారంతా ఇళ్లు కట్టుకోలేకపోయారు. కారణం ఏమిటంటే ఇక్కడి మాగాణి ప్రాంతమంతా రాక్ సాయిల్‌తో కూడివున్నది. ఈ విషయం గురించి ఆలోచించవలసిందిగా రోశయ్య గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ప్రాంతంలో వున్న బలహీనవర్గాలకు, పేదవర్గాల వారికి ఇళ్లు ఇవ్వాలని కోరుకుంటున్నాను. 1977వ సంవత్సరంలో వచ్చిన తుఫాను వలన ఆ ప్రాంతంలో కట్టిన ఇళ్లు చాలావరకు పనికి రాకుండా పోయాయి. వాటిలో నివసించడానికి వీలులేని పరిస్థితిలో వున్నాయి. దీని గురించి ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 1977వ సంవత్సరంలో కట్టిన ఇళ్లు పనికిరాకుండా వుండి, నివసించడానికి వీలు లేకుండా వున్నందున రీకన్సిడర్ చేసి వారికి తిరిగి ఇళ్లను కేటాయించాలని కోరుతున్నాను.

ఈ బడ్జెట్ చాలా బ్రహ్మాండమైన బడ్జెట్. ప్రజా బాహుళ్యానికి సంబంధించినది. ప్రజల అభీష్టాలకు అనుగుణంగా వుండి, వారి అభీష్టాలను నెరవేర్చే బడ్జెట్ ఇది. ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారు వారి మంత్రివర్గ సహచరులతో మంచి టీంను తయారుచేసుకున్నారు. ఈ టీం మంచి కార్యక్రమాలను చేసి, ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన చేస్తారు.

నక్సలిజం సమస్యకు ముఖ్యమంత్రిగారు, జానారెడ్డి గారు మంచి సామరస్యపూరితమైన వాతావరణాన్ని సృష్టించి, శాంతిపథంలో ప్రయత్నాలు చేస్తున్నందుకు వారిని అభినందిస్తున్నాను. అన్ని కార్యక్రమాలు సక్రమంగా నడుస్తాయి. మంచి కార్యక్రమాలు జరుగుతాయి కాబట్టి మీరు దిగులు పడవలసిన అవసరం లేదు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఇంకొక పది సంవత్సరముల పాటు మీరు ఇదే విధంగా మాట్లాడుతూ వుండండి కాని రాజీ పడవద్దు. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. వెంకట రెడ్డి : అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు రోశయ్య గారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ యొక్క పూర్వాపరాలను అధ్యయనం చేస్తే ఇది 8 నెలలకు సంబంధించి ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్‌గా నేను భావిస్తున్నాను.
సా.4.00

(అంతరాయం )

శ్రీ కె. సుబ్బరాయుడు :- అధ్యక్షా, గాదె వెంకటరెడ్డి గారు చాలా సీనియర్ శాసన సభ్యులు. వారంటే నాకు ప్రత్యేకమైన గౌరవం ఉంది. ఆయన సభకి క్రొత్త కాదు. సభలో ఏ సభ్యుడు మాట్లాడినా, వాస్తవాలు తెలియజేయాలి. సభని తప్పుదోవ పట్టించే విధంగా గౌరవ సభ్యులు మాట్లాడడం సరైన విధానం కాదు. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్ (పి.పి.ఏ)ల విషయంలో, అన్ని పార్టీల నాయకులు, పి.పి.ఎ. లను చూపించాలని కోరితే, ఆనాడు రెండు రోజుల పాటు కాంగ్రెస్ పార్టీతో సహా అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్‌కి చూపించడం జరిగింది. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా పి.పి.ఏ.లను చూపించలేదు. ఒక్క చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వమే పి.పి.ఏ. లను చూపించడం జరిగింది. పి.పి.ఎ. లను చూసి ఎవరూ కామెంట్ చేయలేదు. జి.వి.కె. సంస్థ గురించి మాట్లాడారు. కాంగ్రెస్ హాయంలో కనీసం టెండర్లు పిలవకుండా వ్యక్తులకు కేక వేసి ఇచ్చారు. మేము అధికారంలోకి వచ్చాక, వీలైనంత వరకు చట్టపరంగా అన్ని విధాల చూసి, వీలైనంతవరకు తగ్గించాము. మొన్న ఎన్నికల్లో రాజశేఖరరెడ్డి గారు పి.పి.ఎ.ల విషయంలో ప్రభుత్వం వచ్చిన తరువాత సమీక్ష చేస్తుందని చెప్పారు. ఈ రోజు మీ ప్రభుత్వం స్టాండ్ ఏమిటని అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి :- అధ్యక్షా, ఆర్థిక మంత్రి రోశయ్య గారు పెట్టిన బడ్జెటు 8 మాసాల బడ్జెటుగానే ఎందుకనుకొంటున్నానంటే, నాలుగు మాసాలు పాత, కొత్త ప్రభుత్వాల మధ్య ట్రాన్సిట్ పిరియడ్ గడచిపోతోంది.

(అంతరాయం )

శ్రీ గాదె వెంకటరెడ్డి :- అధ్యక్షా, అధ్యక్షా....

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి :-మీరు మధ్యలో మమ్మల్ని డిస్టబ్ చేయవద్దు. స్పీకర్ గారు మాకు అవకాశం ఇచ్చారు. వారు (తెలుగుదేశం) వీరు (కాంగ్రెస్) డిస్టబ్‌చేస్తుంటే ఎట్లా. ఈ సభా సాంప్రదాయం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ఇది పద్ధతి కాదు. ఈ కొత్త పాత ప్రభుత్వాల మధ్య ట్రాన్సిట్ పిరియడ్ నాలుగు మాసాలు గడిచిపోతోంది. నిజంగా 8 మాసాలు ఈ బడ్జెటు అమలయ్యేదిగా మా పార్టీ భావిస్తోంది. గత ప్రభుత్వం చేసిన బడ్జెటులో కొన్ని మార్పులు చేసి, కొన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చి, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చినట్లుగా కనిపిస్తోంది. ఈ బడ్జెటు ఒక రకంగా, వ్యవసాయానికి సానుకూలమైన బడ్జెటనే మా పార్టీ అభిప్రాయపడుతోంది.

నాన్‌ప్లాన్ క్రింద రు. 35934.62కోట్లు, ప్లాన్ క్రింద రూ.15207.80 కోట్లు కేటాయించారు. కేటాయింపుల్లో సహజంగానే గత ప్రభుత్వం చేసిందే ఈ ప్రభుత్వం చేస్తోంది. ఈ కేటాయింపులు సరైన పద్ధతిలో ఖర్చౌతాయా? కేటాయింపులు ఖర్చుకాకపోతే, ఆ తరువాత డెవలప్‌మెంట్ అంతా ఆగిపోయే ప్రమాదం ఉంటుంది. కేటాయింపులు సరైన పద్ధతిలో ఖర్చు చేయాలని కోరుతున్నాను. రాష్ట్ర వార్షిక ప్రణాళికలో ఆదాయం రూ.15207.80 కోట్లు కేటాయించారు. అందులో వ్యవసాయ రంగానికి రా.993 కోటు ఉంటే, వ్యవసాయ రంగంలో పశుగణాలు, పట్టు పరిశ్రమ, సహకారం, అడవులు, ఉద్యానవనాలు వస్తాయి. అసలు వ్యవసాయానికి కేవలం బడ్జెటులో రూ.300 కోట్లే మిగులుతున్నాయి. మన రాష్ట్రంలో నూటికి 70 % మంది వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నారు. వ్యవసాయానికిఅనుబంధంగా, వ్యవసాయ కార్మికులు, కూలీలు, పేద వారు ఆధారపడి ఉంటారు. అటువంటి వారు ఆధారపడిన వ్యవసాయానికి కేవలం రూ.300 కోట్లు కేటాయించడం న్యాయం కాదు. అందువల్ల ఈ వ్యవసాయం కూడా అవసానదశలో ఉందని చెప్పకరలేదు. గత ప్రభుత్వం అవలంభించిన రైతాంగ వ్యతిరేక విధానాల వల్ల, రాష్ట్రంలో వ్యవసాయ పరిస్థితి గందరగోళమైపోయింది. రైతులు ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి చెప్పనక్కరలేదు. ఇదే శాసనసభలో దీనిపై రెండు గంటల పాటు చర్చించాము. దీనిని సవరించి మార్పు చేయాలి. రైతులు నిరాశ, నిస్పృహల్లో ఉన్నారు. వ్యవసాయ పెట్టుబడులు బాగా పెరిగాయి. ఉత్పత్తులు తగ్గిపోయాయి. కరువుకాటకాలు వచ్చాయి. ప్రకృతి వైపరీత్యాలతో దెబ్బతిన్న పరిస్థితులు ఉన్నాయి. మద్దతుధర రావడం లేదు. గిట్టుబాటుధరలు రాక రైతులు ఆత్మస్థైరం కోల్పోయే పరిస్థితుల్లో ఉన్నారు. వీటిపైన సానుకూలమైన పద్ధతిలో స్పందించాలని కోరుతున్నాను.

ఉద్యానవనానికి ఎక్కువగా బడ్జెటు కేటాయించారు. గత ప్రభుత్వం కూడా డ్రిప్ మరియు స్ప్రింక్లర్ లకు 50% సబ్సిడీ ఇచ్చింది. కాని అమలు కానీ పరిస్థితి ఉంది. 90 శాతం సబ్సిడీ డ్రిప్‌కి ఇస్తామని ఈ

ప్రభుత్వం చెప్పింది. స్ప్రింక్లర్స్‌ని ప్రవేశ పెడుతున్నారు. ఎక్కడైతే ఇవి ప్రవేశ పెడుతున్నారో, అక్కడ 'సంపులు' కట్టుకొనే అవకాశం ఇస్తే బాగుంటుంది. నీళ్లు వచ్చినప్పుడు నిలువ చేసుకొనే అవకాశం ఉంటుంది. కాబట్టి, ప్రభుత్వం దీని గురించి ఆలోచించాలని కోరుతున్నాను. వర్షాకాలం వచ్చింది కదా అని, అక్కడక్కడ వర్షాలు పడ్డ చోట 20 శాతం మంది రైతులు విత్తనాలు తీసుకొని, వేస్తే అవి ఎండిపోయే పరిస్థితి వచ్చింది. కృత్రిమ వర్షాల విషయమై ప్రభుత్వం చేస్తున్న ఆలోచన మంచిదనే తెలియజేస్తున్నాను. బడ్జెటు అన్నది ఆదాయ వ్యయాల పట్టిక కారాదు. అంకెల గారడి కారాదు. విధివిధానాలు చూపించే పరిస్థితులు ఉండాలని అభిప్రాయపడుతున్నాము. వ్యవసాయం పట్ల, 'వ్యవసాయ సాంకేతిక విజ్ఞాన మిషన్' ఏర్పాటు చేస్తామని అన్నారు. అందులో దీనికి సబంధించిన పనిముట్లు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులకు సబ్సిడి వంటివి ఇచ్చి ప్రోత్సహించే పరిస్థితి కలగాలి. ఈ విధంగా ప్రోత్సహించే పరిస్థితి కనిపించడం లేదు. అందువల్ల చాలా మంది రైతులు దీనికి సంబంధించిన మేరకు సబ్సిడీ పైన నాగళ్లు, గొర్రెలకు ఇతర పనిముట్లకు సంబంధించికట్టె సబ్సిడీ డబ్బు 5,6 మాసాలైనా సప్లయి చేయలేని పరిస్థితి ఉంది. వ్యవసాయ శాఖ పై ప్రత్యేక నిఘా పెట్టి అమలుచేయాలని కోరుతున్నాను. వర్షా భావ ప్రాంతాల్లో అభివృద్ధి గురించి రెయిన్ షెడ్ ఏరియా డెవలప్‌మెంట్ , అడవి, బంజరుభూమిని అభివృద్ధి చేస్తారా, చెప్పాలి. భూమి లేని పేదలకు ఇస్తారా? లేక మల్టీ మల్టీనేషనల్ కంపెనీలకే ఇస్తారా? గత ప్రభుత్వం మల్టీ నేషనల్ కంపెనీలకు ఇవ్వాలనే ఆలోచన చేసింది. మీరేమి పద్ధతి ఆలోచించారు. ఇప్పటికే మల్టీ నేషనల్ కంపెనీలు ఇతర సంపన్న వర్గాలు కంపెనీ పేరుతో వందల, వేల ఎకరాలు తెలంగాణా ప్రాంతంలో ఖరీదు చేస్తున్నారు. అందువల్ల ఈ ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ మల్టీ నేషనల్ కంపెనీలకు వర్తిస్తారా? లేక పేద వారికి వర్తిస్తాయా? ప్రభుత్వం చెప్పాలి. ప్రభుత్వం పేదలకు వర్తింప చేసే పరిస్థితి లేకపోతే, మల్టీ నేషనల్ కంపెనీలకు వర్తించే విధంగా ఉంటే, అర చేతిలో బెల్లం చూపించినట్లే ఉంటుందని తెలియజేస్తున్నాను. అటవీ ప్రాంతాల్లో, అడివి ఆముదముగురించి చెప్పారు. రిసెర్చ్ జరిగిందా? ఎటువంటి ఫలితాలు వస్తాయి, ఇటువంటి వాటిపైన చర్చ జరగాల్సిన అవసరం ఉంది.

వ్యవసాయ రంగంలో పరిశోధన జరుగుతోంది. విస్తరణకు సంబంధించి గత తెలుగుదేశం ప్రభుత్వం విస్తరణను ఖూనీ చేసింది. వ్యవసాయ శాఖ లో సిబ్బందిని చూస్తే, మహారాష్ట్రలో 5వేల మంది అగ్రికల్చర్ ఆఫీసర్స్ ఉన్నారు. రాష్ట్రంలో 1800 మంది ఉన్నారు. వ్యవసాయ శాఖలో, వ్యవసాయ శాఖ మండల స్థాయి అధికారి పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయి. తెలుగుదేశం ప్రభుత్వం ఏమి చేసిందంటే, వీటి స్థానంలో మల్టీ పర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ ని కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించింది. ఇంటర్మీడియట్, బి.కామ్. లాంటి అర్హతలు కల వారిని పెట్టుకొన్నారు. వీరిని పెట్టుకొంటే ఉపయోగం ఏమి ఉంటుందని అడుగుతున్నాను. ఈ విషయమై, ఈ ప్రభుత్వ వైఖరి ఏమిటని ప్రశ్నిస్తున్నాను. ఈ విధానాలను మారుస్తారా? వ్యవసాయాన్ని గాలికి వదిలివేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. రాష్ట్రంలో భూకమతాలు1,60,000 మంది ఉన్నారు. అందులో చిన్న సన్నకారు రైతుల 90 లక్షల కమతాలు ఉన్నాయి. వీటిని అభివృద్ధి చేయాలంటే, ఈ సమస్య పరిష్కారం చేయాలంటే ముఖ్యమంత్రి గారు, చిన్న సన్నకారు, బలహీన వర్గాల రైతల అభివృద్ధే ధ్యేయమని చెపుతున్నారు. వీటిని అమలు చేయాల్సిన అవసరం ఉందని చెపుతున్నాను. 90 లక్షల ఎకరాల కమతాలు కలిగిన రైతలను ఎంత అభివృద్ధి చేస్తే అంత వ్యవసాయాభివృద్ధి జరుగుతుందని తెలియజేస్తున్నాను.

మన రాష్ట్రంలో కౌలుదార్లకు, రైతులకు అప్పు పుట్టే పరిస్థితి లేదు. మనము ప్రయివేటు అప్పులపై మారటోరియం విధించాము. వాణిజ్య బ్యాంకులు అప్పులు ఇవ్వకపోతే, పెట్టుబడి లభించే పరిస్థితి లేదు.

ఇటువంటి దశలో తప్పనిసరిగా  రాష్ట్ర బ్యాంకులపై వత్తిడి తెచ్చి చేయాలి.  కౌలుదారులందరికి అప్పులు ఇచ్చే పద్ధతికి ప్రభుత్వం పూనుకోవాలని అభిప్రాయపడుతున్నాను.
సా.4.10

ఈ రోజు రైతులకు కూలీలు బండికి రెండు చక్రాలవంటివారు.  వ్యవసాయ కార్మికులు ఒక కోటీ 40 లక్షల మంది ఉన్నారు.  వీరి అభివృద్ధికి సంబంధించి బడ్జెట్‌లో ప్రస్తావన లేదు.  ఈ రాష్ట్రంలో అటవీ బంజరు భూములు, దేవాలయ భూములు, మిగులు భూములు రకరకాల ప్రభుత్వ భూములు ఒక కోటి ఎకరాల వరకు ఉన్నాయి.  వాటిని పంచే ఆలోచన  ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నిస్తున్నాను. డబ్బు ఖర్చు పెట్టకుండా చేసే పథకం ఏదన్నా వుందంటే అది ఇదేనని తెలియజేస్తున్నాను.   మనం  ఈ రోజు చూసినట్లయితే  వందల వేలాది  ఎకరాల భూములు పెద్దపెద్ద భూస్వాముల చేతుల్లోపడి ఉంటున్నాయి.   మన ముఖ్యమంత్రి గారు ఉచిత విద్యుత్ ఇచ్చిన సందర్భంగా  ' అయ్యా నాకు పూలమాలలు  వద్దు, కేవలం    డి.డి లు ఇవ్వండని ' చెబుతున్నారు.  నేను అడుగుతున్నా, ఆ రోజు ఆచార్య వినోబాభావే గారు ఎలా అయితే భూదాన ఉద్యమాన్ని తీసుకు వచ్చి భూమి సేకరించి పేదలకు పంచి పెట్టారో ఆ విధంగా , ఈ ప్రభుత్వం,  ముఖ్యమంత్రి గారు ఉన్న వారి దగ్గర నుంచి భూదానం  సేకరించి, ప్రభుత్వ , ప్రభుత్వేతర భూములను పేదలకు పంచే ఆలోచన చేస్తున్నదా?  ఆ విషయమై తెలియజేయవలసిన అవసరం ఉందని నా అభిప్రాయం .

అలాగే అన్ని వర్గాల ప్రజలకు ఏదో ఒక పథకాన్ని  అందిస్తున్నటువంటి పరిస్థితి ఉంది.  కాని  వ్యవసాయ కార్మికుల విషయంలో కొంత నిర్లక్ష్యం చేసిందనే వఅభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను.    అలాగే వృద్ధులకు 75 రూపాయలు పింఛను ఉంటే, కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ కార్మికులకు 225 రూపాయల వరకు ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో  చెప్పారు.  కానీ ఆ విషయం గురించి ఈ బడ్జెటులో లేదని, దానిని గురించి చెప్పాలని అడుగుతున్నాను.

అదే విధంగా ఇందాక నేను చెప్పినట్లు ప్రయివేటు అప్పులపై ఆరు మాసాల మారటోరియం విధిస్తున్నామో, దానికి సంబంధించి కూడా మనం చూడాలి.  మనం చూసినట్లయితే పంట రుణాలు రూ. 11,205 కోట్లు, దీర్ఘ కాలిక రుణాలు రూ. 1,815 కోట్లు ప్లానింగ్ బాగానే ఉంది.  ఇస్తున్నాం అన్నారు. ఆలోచనలకు అభినందనలు.  అమలు చేయడం మన మీద ఆధారపడి లేదు.  బ్యాంకులపై ఆధారపడి ఉంది ఈ బ్యాంకుల విషయం మనకు తెలియనిది కాదు.   బ్యాంకులు కూడా ఉన్న వాళ్లకు ఇచ్చే పరిస్థితి ఉంది. అందువల్ల రాష్ట్రస్థాయిలో ఈ బ్యాంకులపై నిఘా విభాగం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు చెకప్ చేసి తద్వారా జిల్లాలలో బ్యాంకుల ద్వారా అమలు చేసే పరిస్థితి గురించి  ప్రభుత్వం  ఆలోచిస్తున్నదా?  ఆ విధమైన ఆలోచన చేయాలని  నా వైపు నుంచి ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరుతున్నాను.

పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించి చాలా సంతోషకరమైన వార్త.   దీనికి సంబంధించి ఈ రోజు లెక్కలను చూస్తే గత సంవత్సరం 2003-04 లో వార్షిక బడ్జెట్‌లో  రూ.3,973 కోట్లు ఉంటే, 2004-05 సంవత్సరంలో రూ. 6,058 కోట్లు ఉంది.  అంటే దాదాపు రెండు వేల కోట్ల రూపాయల పై చిలుకు కేటాయింపు చేశారు.   చాలా సంతోషం . గతంలో టిడిపి ప్రభుత్వం లెక్కలు చూస్తే 1994 వ సంవత్సరం నుంచి 2003 సంవత్సరం వరకు ప్లానింగ్ రూ. 8,865 కోట్లు మాత్రమే వారు కేటాయించారు.   మీరు ఒక సంవత్సరంలోనే

రూ 6,053 కోట్లు కేటాయించారు. అయితే ఒక్క పైసా మిగల్చకుండా ఖర్చు చేయగలుగుతారా అని ప్రశ్నిస్తున్నాను. ఖర్చు చేసి సంతోషపడతాం, అభినందిస్తామని తెలియజేస్తున్నాను. అయితే గత సంవత్సరం పని చేసినటువంటి కంట్రాక్టర్స్‌కు ఎన్ని బిల్లులు ఇవ్వాలి? ఎంత బకాయిలున్నాయి, ఎంత ఇవ్వవలసింది ఉంది, అవన్నీ పోను ఇంకా ఎంత ఖర్చు పెడతారు? ఖర్చు పెట్టే దాని పైననే ప్రాజెక్టు పూర్తవుతుందన్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మరి గోదావరి జలాల విషయానికి సంబంధించి మీకు తెలుసు. రాష్ట్రంలో ఈ రోజు నీరు ఎక్కడ వున్నాయంటే గోదావరిలో మాత్రమే ఉన్నాయి. కృష్ణా నదిలో ఎక్కడా నీరు లేని పరిస్థితి ఉంది గోదావరి జలాలు వృధాగా పోతున్నాయి. 3 వేల టిఎమ్‌సిల నీరు గత సంవత్సరం, ఈ సంవత్సరం కూడా వృధాగా పోయాయి. ఇప్పుడు కూడా తక్కువ వుందని చెబుతున్నారు. మూడు రోజులలో గోదావరి నదిలో వేలాది క్యూసెక్స్ వాటర్ వృధాగా పోయిన పరిస్థితి ఉంది . దానిని ఒకసారి గుర్తుంచుకోవాలి దీనిని ఆదా చేయడం మూలంగా మన రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడడానికి అవకాశాలు చాలవు. అందులో వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి కమ్యూనిస్టు పార్టీ అనేక సందర్భాలలో గత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. డిసెంబర్, 15 వ తేదీ, 2000 సంవత్సరంలో వరంగల్‌లో తెలంగాణా వెనుకబడిపోతున్నదని, రాయలసీమలో వెనుకబడిన ప్రాంతా లున్నాయని, ఉత్తరాంధ్రలో కూడా వెనుకబడిన ప్రాంతాలున్నాయని వాటి అభివృద్ధి కొరకు ప్రత్యేక ప్యాకేజ్ పంపించండని ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు పూర్తి చేయడం ద్వారా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడపవచ్చని అన్నాము.

వ్యవసాయం ప్రధానమైన రంగమని చెబుతూ వచ్చాము. తెలంగాణా ప్రత్యేక ప్యాకేజ్ రూ. 5 కోట్లు కేటాయించవలసిందిగా చెప్పాము. అయినా వారు నిర్లక్ష్యం చేశారు. అందువల్ల దాని ఫలితంగా ఈ రోజు వారు ప్రతి పక్ష పాత్రలో ఇక్కడ కూర్చున్న విషయాన్ని గుర్తుచేసుకో వలసిన అవసరం ఉంది. అందువల్ల కూడా ఈ విషయమై ప్రభుత్వం ఆలోచన చేయాల్సి ఉంది. వెనుకబడిన ప్రాంతాలలో వేర్పాటు వాదం అందువల్లనే బలపడుతున్నదన్న విషయాన్ని గురించి కూడా ఆలోచించి అర్థం చేసుకోవాల్సి ఉంది. నేను ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా ఈ వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధి కొరకు కార్యాచరణ కార్యక్రమానికి పూనుకోకపోతే రానున్న కాలంలో పరిణామాలూ, ఫలితాలు ఎలా వుంటాయో మనం ఊహించుకోవాలి. దానిని గురించి ఈ ప్రభుత్వం ఆలోచన చేయాలి.

ఈరోజు ముఖ్యమంత్రి గారు గతంలో ప్రజా ప్రస్థానం లేదా ప్రజా చైతన్య యాత్రలు చాలా చేశారు. ఈ రోజు ' రాజీవ్ పల్లెబాట ' ద్వారా చాలా బ్రహ్మాండంగా ప్రజలలోకి వెళ్లే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.

వారు కూడా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని అంటున్నారు. దానికి ప్రాతిపదిక మాత్రం ఇందులో కనపడటం లేదు. అందువల్ల గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవాలని నేను ఈ సందర్భంగా చెబుతున్నాను. 26 ప్రాజెక్ట్‌లను పూర్తి చేస్తామని అన్నారు. దానిలో చూస్తే ఎల్లంపల్లి బ్యారేజ్, దుమ్ముగూడెం ప్రాజెక్ట్‌గానీ దానిలో పొందుపరచలేదు. కాకపోతే మరో ఫ్లడ్ ఫ్లో కెనాల్, ఇంకా ఇతర కాల్వలు ప్రగతి సాధించవు. ఎల్లంపల్లి బ్యారేజ్, దుమ్ముగూడెం ప్రాజెక్టుల చేపట్టడానికి 5 సంవత్సరాలలో పూర్తి చేయడానికి పూనుకోవలసి వుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. సాంకేతిక
కారణాల పేరుతో దాట వేస్తే సరైనది కాదని నేను చెప్పదలచుకున్నాను.

అలాగే హంద్రీ నీవా ప్రాజెక్ట్ ఎప్పటినుంచో ప్రాజెక్ట్ నినాదంగా మారిపోయింది. దాని గురించి పట్టించుకునే పరిస్థితి లేదు. ముఖ్య మంత్రి గారు అనంతపురం వెళ్లినప్పుడు 'రాజీవ్ పల్లె బాట ' సందర్భంగా మేము మూడు సంవత్సరాలలో పని పూర్తి చేస్తామని ప్రకటన చేశారు. ఈ రోజు బడ్జెట్‌లో చూస్తే కేవలం పది కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. దానిని కూడా పూర్తి చేయవలసిన అవసరం ఉంది. ఎస్.ఎల్.బి.సి. కి సంబంధించి ప్రాజెక్టు పని 5 సంవత్సరాలలో పూర్తిచేసే లిస్టులో కాకుండా రెండు సంవత్సరాల కాలంలో పూర్తి చేసే లిస్టులో పెట్టవలసిన అవసరం ఉందని నేను ప్రత్యేకంగా కోరుతున్నా. మీరు ఆలోచించినట్లైతే గత 9 సంవత్సరాల కాలంలో టిడిపి ప్రభుత్వం తీసుకున్న వ్యయంలో తేడాలు ఉన్నాయి. ఈ ప్రభుత్వం ప్రాజెక్టులు పూర్తి చేయడానికి డబ్బులు కేటాయిస్తున్నది. కానీ వాటిని ఖర్చు పెట్టినప్పుడే దీనికి ప్రాధాన్యం వస్తుందని అది పూర్తవుతుందని కాబట్టి ఆ విధమైన ఆలోచన చేయాలని కోరుతున్నాను.

యువత గురించి చూసినట్లైతే, ఈ నాడు వారు నిరాశా నిస్పృహలతో విచ్ఛిన్నకర ఉద్యమాలవైపుకు పోతున్నారు. వారిని సక్రమ మార్గంలో పెట్టడానికి , చెడు మార్గం నుంచి సక్రమ మార్గం వైపు మరలించడానికి ప్రభుత్వం తగు విధంగా ఆలోచన చేయాలని నేను ప్రత్యేకంగా తెలియజేస్తున్నాను. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్‌లలో 33 లక్షల మంది విద్యావంతులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ నాడు అనేక అసంఘటిత రంగాలలో అనేక మంది పని చేస్తున్నారు. ఉపాధి అవకాశం లేక నిరాశా నిస్పృహలతో యువత ఉన్నారు. నిరుద్యోగ భృతి గురించి ఈ ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తున్నదా అని అడుగుతున్నా. పశ్చిమ బెంగాల్, కేరళ వంటి రాష్ట్రాలలో నిరుద్యోగ భృతిని అక్కడక్కడ ఇస్తున్న పరిస్థితులున్నాయి. దీనిని గురించి ప్రభుత్వం ఆలోచించాలి. యువకులకు శిక్షణ ఇచ్చి గ్రూప్ యాక్టివిటీ కింద ట్రయిసం స్కీమ్స్‌లో శిక్షణ ఇచ్చి వాళ్లు వాళ్ల కాళ్లపై నిలబడే విధంగా పని చేసుకోవడానికి మార్కెట్ సౌకర్యాలను కల్పించి ప్రోత్సహించవలసిన అవసరం ఉంది.

గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలి. నేను మండలాధ్యక్షునిగా చేశాను. మట్టి పనులను ప్రొక్లైన్స్ ద్వారా చేయించడం మూలంగా అక్కడి వారికి ఉపాధి రాలేదు. యూత్‌లో నిరాశ పెరిగి పోయింది. నేను ప్రత్యేకంగా ఒక ప్లానింగ్ ఇచ్చాను. చెరువులలో పూడిక తీయడానికి మాన్యువల్ ద్వారా పని కేటాయించాలి. పది మంది ట్రాక్టర్స్ ద్వారా పని చేస్తే , ఆ పది మందికి పది కేజీల బియ్యం ఇవ్వాలని నేను కరీంనగర్ జిల్లాలో పెట్టాను. ఈ విధంగా రాష్ట్రమంతా అమలయ్యే పరిస్థితి ఉంది. ఆ విధంగా ఉపాధి లేని యువకులకు ఉపాధి కల్పించే అవకాశం ఉందని నేను అభిప్రాయపడుతున్నా.

పరిశ్రమల గురించి చూసినట్లైతే ఈ రోజు మూసి వేయబడే పరిశ్రమలు చాలా ఉన్నాయి. మూసి వేద్దామనే ఆలోచన ఉన్న పరిశ్రమలూ చాలా ఉన్నాయి. వాటిని మూసి వేయకుండా, ఆపేందుకు ఈ ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకుంటోంది? ఆ ఆలోచన ఉందా అని అడుగుతున్నాను. ఇండస్ట్రియల్ రీహెబిలిటేషన్ బోర్డును ఏర్పాటు చేస్తారా అని అడుగుతున్నా. ఇప్పటికే మూసి వేసిన పరిశ్రమల గురించిన వైఖరి పై ఇక్కడ స్పష్టత లేదని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ నాడు రాష్ట్రంలో
69 రాష్ట్ర ప్రభుత్వ సహకార సంస్థలు ఉన్నాయి. అందులో ఎపిఎస్ఐడిసి, అగ్రో, ఆల్విన్, కోళ్ల పరిశ్రమ లేదా వ్యవసాయం మీద ఆధారపడిన స్పిన్నింగ్, చక్కెర మిల్లులు అన్నిటినీ కూడా దాదాపుగా గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమ్మి వేయడానికి పూనుకున్నది. అందులో పని చేసే ఉద్యోగులందరూ చాలా మంది

బజారునపడ్డారు. నిరాశా నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారు. వారి గురించి ఈ ప్రభుత్వం ఏవిధమైన ఆలోచనతో ఉంది? ఏ విధమైన ఈ విధానాన్ని అనుసరించబోతున్నది అనే విషయాన్ని నేను ఈ సందర్భంగా అడుగుతున్నాను.

గత ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీలను కొన్నిటిని అమ్మివేసింది. మిగిలినవి కొన్ని ఉన్నాయి. మరి మీరు కూడా ఆ విధానాన్నే ఆచరిస్తారా? ఆలోచించండి డా. రాజే శేఖర్ రెడ్డి గారు ప్రతి పక్ష నాయకుడుగా వున్నపుడు ఉద్యోగులు చేస్తున్న ధర్నాలు, పికెటింగ్‌ల గురించి తమ ఎన్నికల మానిఫెస్టోలో మాట్లాడినపుడు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలను కాపాడతామని , వాటిని నిలబెడతామని అన్నారు. వారు దాని మీద స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని నేను కోరుతున్నా. అలాగే పూర్తిగా నష్టాలలో కూరుకుపోయిన సంస్థలను నడపాలని మేము కోరము. కానీ కావాలని నష్టాల పాలు చేయబడిన సంస్థల విషయమై ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరుతున్నాను. ఏదైనా సూచనలు సలహాలు కావాలంటే విశ్వాసమున్న మాలాంటి వారి నుండి సలహాలు తీసుకోండి. మేము ఇంకా మీ ప్రభుత్వం పని చేస్తుందనే ఇనమ్మకంతో ఉన్నాము. తప్పని సరిగా ప్రభుత్వరంగ సంస్థలను నడపడానికి, ప్రభుత్వ రంగంలో పనిచేసే ఉద్యోగులు బజారున పడకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని నేను తెలియజేస్తున్నాను.

రైతులకు ఉచిత కరెంటు ఇవ్వడం, బకాయిలను రద్దు చేసినందుకు మీ ప్రభుత్వాన్ని మా పార్టీ తరఫున అభినందిస్తున్నాను. లో ఓల్టేజ్ సమస్య పరిష్కారం చేయాలి ట్రాన్స్‌ఫార్మర్స్, అలాగే డిస్ట్రిబ్యూషన్‌లో నష్టాలు తగ్గించడానికి అవకాశం ఉంది. తగ్గించండి. ఈ రోజు నేను అనుభవ పూర్వకంగా చెబుతున్నాను. ఈ ట్రాన్స్‌ఫార్మర్స్ మెయిన్టెనెన్సుగాని, డిస్ట్రిబ్యూషన్‌లో గానీ అనేక అవకతవకలు , లెస్ లైన్స్ ఉన్నాయి. వృధాగా కరెంటు నష్టమవుతున్నది. చిన్న చిన్న విషయాలలో ఫ్యూజ్ వైర్స్ అవీ తీసుకోలేని పరిస్థితులు మరియు నష్టపోతున్న పరిస్థితి ఉంది. ఈ రోజు బోగస్ కనెక్షన్స్ పేరుతో చూస్తే గత టిడిపి ప్రభుత్వ హయాంలో హార్స్ పవర్‌కి వేయి, రెండు వేల రూపాయలు డబ్బు కట్టించుకున్నారు.

సా.4.20

మెటీరియల్ ఇవ్వలేదు, చాలా గందరగోళంగా వుంది. 300, 500 మీటర్ల వైర్ వేసుకుని ఇవాళ మోటార్లు నడుపుకుంటున్న పరిస్థితి వున్నది . దాని గురించి ప్రభుత్వ వైఖరీ ఏమిటి? కొత్త కనక్షన్సుకు ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి, డి.డి.లు కూడా కట్టి ఉన్నారు. ఇప్పటికి అక్రమంగా కొంత నడుస్తుంది. ట్రాన్సుకోను సరైన పద్దతులో ఉపయోగించుకొని సక్రమైన పద్దతుల్లో విద్యుత్‌ను సరఫరా చేయవలసిన అవసరం వున్నది. అందువల్ల కొత్త దరఖాస్తులు గురించి డిడిలు కట్టిన విషయం ప్రభుత్వం స్పష్టమైన ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఈ మధ్య పత్రికల్లో చూశాము. ప్రపంచ బ్యాంక్ ప్రతినిది ప్రఫుల్ పటేల్ చెప్పిన మాటలు చూస్తే చాలా బాధగా వుంది మేము చెప్పిన సలహాలు, సూచనలు పాటిస్తే తప్ప అప్పులు ఇవ్వమని చెప్పాడు. మనకు తెలుసు చంద్రబాబునాయుడుగారు పూర్తిగా ప్రపంచ బ్యాంకు చేతుల్లో సి.ఇ.ఒ.గా పనిచేశాడని చెప్పుకొనే వాళ్లం . మన రాష్ట్ర ఆంతరంగిక విషయాల్లో ప్రపంచ బ్యాంకు జోక్యంవల్లనే చంద్రబాబునాయుడుగారు అంటే వ్యతిరేకత వచ్చింది. ప్రపంచ బ్యాంకు అంటే ప్రజలలో వ్యతిరేకత వున్నది. మన ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోడానికి ప్రపంచ బ్యాంకుకు అధికారం ఎక్కడ ఉందని నేను ప్రశ్నిస్తున్నాను. ఆయన మరో ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నాడు. విధానాలు నచ్చకపోతే అప్పులు ఇవ్వలేమని అనాలి కాని ఆయన చెప్పినట్లుగా అప్పుతీసుకొని పద్దతిలో ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తుందా

అని నేను ప్రశ్నిస్తున్నాను. అందువల్ల ప్రభుత్వ వైపు నుంచి కూడా స్పష్టమైన వైఖరి కావాలి, మాది టిడిపి ప్రభుత్వం కాదు మేము కాంగ్రేస్ ప్రభుత్వం అందువల్ల ప్రపంచ బ్యాంకు చెప్పినట్లు వినడానికి సిద్ధంగా లేమని ఈ ప్రభుత్వం హామీ ఇవ్వాలని నేను కోరుతున్నాను. విద్యుత్ విషయంలో గత అసెంబ్లీలో చర్చలు జరిగాయి, అనేక అవకతవకలు జరుగుతున్నాయని, పిపిఎలు పైన చర్చలు జరిగాయి, బిగ్‌బాస్ ఉదంతం చర్చ కూడా ఈ సభలోనే జరిగింది. పత్రికల్లోకూడా చూశాము. ఇంకా బిగ్‌బాస్ కాకూడదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అలాగే పవర్ పర్చేజ్ అగ్రిమెంట్సును సమీక్షించి పెంచిన కరెంటు చార్జీలను తగ్గించడానికి ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. గవర్నర్ ప్రసంగంపై ముఖ్యమంత్రిగారు సమాధానం చెబుతూ పిపిఎలు పునఃసమీక్షించి వీలైనంత తగ్గించి చేస్తామని చెప్పారు. విద్యుత్ ఉద్యమం సందర్భంగా బషీర్‌బాగ్‌లో అగస్టు 28, 2000లో ముగ్గురిని బలిగొన్నది. ఈ సందర్భంగా పెట్టిన కేసులు ఎత్తివేయాల్సిన అవసరం వున్నదని ప్రత్యేకంగా కోరుతున్నాను. మార్కెటింగ్‌కు సంబంధించి రైతుబంధం పథకం బ్రహ్మాండంగా ప్రచారానికి వచ్చింది, కాని ప్రచారంగా మిగిలింది. మార్కెంటింగ్ కమిటీల ఆదాయం ఇవాళ 500 కోట్ల రూపాయల వరకు లెక్కలు చెబుతున్నాయి. ఆ డబ్బు దేనికి ఉపయోగిస్తున్నారు? చిన్న, చిన్న రోడ్లకు ఉపయోగిస్తున్నారు తప్ప పంటలు చేతికి వచ్చిన తరుణంలో రైతులు నిల్వ చేసుకోడానికి గోడౌన్ సౌకర్యం కల్పించి రైతు ధాన్యం అమ్మితే దానిలో 70, 75 శాతం ఇచ్చి రైతులను ఆదుకోడానికి ఆ డబ్బును ఉపయోగపడే పద్ధతుల్లో మార్క్ఫెడ్, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు రైతుల పంటలను కొని రైతాంగాన్ని ఆదుకోవలసిన అవసరం వున్నది. మధ్య దళారీల దోపిడి నుండి కాపాడడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. వినియోగదారులు చెల్లించే దరలో రైతులకు కేవలం 20 శాతం నుంచి 30 శాతం వరకు దక్కుతుంది. మిగతాది అంతా మధ్య దళారీలకు దక్కుతుంది. దీనిపైన ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా లభించిన నిధులు, అధికారాలతో స్థానికసంస్థలను పరిపుష్టి చేయవలసిన అవసరం వున్నది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో 24 జి.ఒ.లు ఇచ్చామని నాగం జనార్దనరెడ్డిగారు చెప్పారు. తీరా చూస్తే కాగితాలకే పరిమిత మైనది. నేను కూడా మొన్నటిదాకా మండలి అధ్యక్షునిగా నాకు తెలుసు. ఒక్క డిపార్టుమెంటులో కూడా సరైన పద్ధతిలో పనిచేసిన పరిస్థితి లేదు, అన్నీ సత్యదూరాలు, అనవసర ప్రచారం చేసుకున్న పరిస్థితి కనిపిస్తావున్నది. స్టేట్ ఫైనాన్సు కమీషన్ ద్వారా కేవలం 200 కోట్ల రూపాయలు కేటాయించడం అన్యాయం, దీనిని తప్పనిసరిగా పెంచే దానికి కృషి చేయవలసిన అవసరం వున్నది. ప్రభుత్వం, పశ్చిమ బెంగాల్, కేరళ, కర్నాటక రాష్ట్రాలలో స్థానిక సంస్థలకు ఎలా కేటాస్తున్నారో పరిశీలించి తద్వారా స్థానిక సంస్థలను పటిష్టం చేయడానికి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. వెలుగు పథకం గురించి నేను చెప్పనక్కరలేదు. వెలుగు ఎవరి స్వాదీనంలో పనిచేసిందో మీకు తెలియదు, చాలా మంది స్థానికసంస్థల ప్రతినిధులకు తెలియదు, ఎంఎల్ఎలకు తెలియదు. వెలుగు చీకటి చిమ్మింది, అవినీతి చోటు చేసుకున్నది. ప్రపంచ బ్యాంకు నుంచి వేలాది కోట్ల రూపాయలు అప్పు తెచ్చి ఖర్చు చేశారు. ఫలితాలపైన పరిశీలన జరపాలని ప్రభుత్వాన్నీ కోరుతున్నాను. ఎవరికి చెందినాయి, ఎవరికి అందినాయి, అనేది కూడా పరిశీలించవలసిన అవసరం వున్నది. ఈ శాంతి భద్రతలను సామాజిక, ఆర్థిక సమస్యగా ప్రభుత్వం గుర్తించినందుకు చాలా సంతోషం . ప్రభుత్వం నక్సలైట్సుతో చర్చించడానికి పూనుకున్నది. ఈ రోజు మంచి వాతావరణం మనకు కనిపిస్తున్నది. రాష్ట్రంలో ఇరు పక్షాలు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాయి అనేది అభిప్రాయపడుతున్నాను. సమస్యలు పరిష్కారం ద్వారా ఇవాళ పోలీసు శాఖకు 1500 కోట్ల రూపాయల పైచిలుకు కేటాయించారు. దానిని వీలైనంతవరకు ఆదాచేసి సంక్షేమ పథకాలకు ఉపయోగించడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుదని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. విద్యకు నిధులు పెంచారు, చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వంలో ప్రాధమిక, ఉన్నత, జూనియర్, డిగ్రీ విద్యాలాయల్లో

కాంట్రాక్టు పద్ధతుల్లో ఉపాధ్యాయులను, లెక్చరర్సును నియమించారు. అందులో గ్రాడ్యుయేట్సు, పోస్టు గ్రాడ్యుయేట్సు, క్వాలిఫైగా ఉండి అనేక పద్ధతుల్లో ఆంధోళన చెందుతున్నారు. వాళ్లు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నటువంటి పరిస్థితి వుంది. జూన్ 25వ తారీఖున ఇందిరాపార్కు వద్ద 2 వేలమంది కాంట్రాక్టు లెక్చరర్సు ,దర్నా చేశారు. వాళ్లని ఇప్పటికి రెన్యువల్ చేయలేదు. కాంట్రాక్టు లెక్చరర్సుకు న్యాయం చేస్తామని గతంలో వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు హామి ఇచ్చారు. దాని పైన స్పందించాలని తక్షణమే కాంట్రాక్టు లెక్చరర్సును రెన్యువల్ చేయడానికి పూనుకోవాలని చెప్పి ప్రత్యేకంగా కోరుతున్నాను. వైద్యానికి సంబంధించి చూస్తే ప్రపంచ బ్యాంకు నుంచి వేలాది కోట్ల రూపాయలు అప్పు తెచ్చారు, బ్రహ్మాండంగా అసుపత్రులు కట్టించారు, గ్రైనేట్ స్టోన్సు వేసి చాలా సుందరమెన భవనాలు కట్టించారు. అందులో డాక్టర్సు, మందులు, సిబ్బంది లేరు. ఒక సామెత ఉందండీ తినడానికి తిండిలేదు, మీసాలకు సంపెంగ నూనె అన్నట్టుగా బ్రహ్మాండంగా భవనాలకు కట్టించారు. డాక్టర్సు లేరు. కరీంమ్‌నగర్ జిల్లాలో 57 మండలాలలో 27 మండలాలలో సిబ్బ ంది లేక ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వ వైద్య సౌకర్యం ఇక్కడ కూర్చొన వారికి ప్రభుత్వ ఆసుపత్రులకు పోయి చికిత్స చేసుకోవలసిన పరిస్థితి లేదు. ఉస్మానియా ఆసుపత్రిలో బెడ్సు లేవు, చాలా వరకు క్రింద పడుకున్నారు. పరికరాలు లేవు వీటి విషయంలో స్ప ష్టంగా ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. కూడు, గుడ్డ, నీడ, విద్య, వైద్యం సౌకర్యాలు తప్పనిసరిగా ప్రతి పౌరుడికి అందించవలసిన అవసరం ఉన్నదని, ఏ ప్రభుత్వం అధికారంలో వుంటే ఆ ప్రభుత్వం బాధ్యత అని రాజ్యాంగంలో పొందపర్చబడింది. ఇవాళ ప్రాధమిక సూత్రాలు అమలుపర్చడానికి ఏదైనా ఆలోచన చేయాలని నేను అభిప్రాయపడుతున్నాను. నీలాఫర్, గాంధీ, ఉస్మానియా లాంటి అసుపత్రులు ఇవాళ పేదలకు ఉపయోగపడే పద్ధతిలో ఉన్నాయి . అక్కడ అన్ని పరికరాలు ఉన్నాయి వాటి కి కొన్ని మౌలిక సదుపాయలు కల్పించి దారిద్ర్యానికి దిగువున ఉన్న బడుగు , బలహీనవర్గాల ఆరోగ్యం బాగుచేసుకోడానికి వెసులుబాటు అవుతుందని చెప్పి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. గత ప్రభుత్వ హయంలో మందులు కొనుగోలులో కోట్ల రూపాయలు కుంభకోణాలు జరిగాయి. మందులకు సంబంధించి ప్రయివేటు సెక్టారులో కార్పొరేటు ఆసుపత్రులకు బదులుగా ప్రభుత్వ ఆసుపత్రులను ప్రోత్సహిస్తే పేదలకు ఉపయోగపడే అవకాశం వున్నది. దీని మీద ప్రత్యేకమైన పద్ధతుల్లో నిపుణులైన డాక్టర్సు ఉన్నారు ప్రతిచోట వారిని ఉపయోగించుకోవలసిన అవసరం వున్నది. పేదలకు అందుబాటులో ఉండేటట్లుగా ప్రభుత్వం ఆలోచన చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. చేనేత కార్మికులకు సంబంధించి చూస్తే సిరిసిల్లలో 150 మంది పవర్ లూమ్ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. సిరిసిల్లలో కొండా కిష్టయ్య కుటుంబం మొత్తం 4గురు విషం తీసుకొని చనిపోయిన పరిస్థితి ఉన్నది. ఇవాళ పవర్‌లూమ్, చేనేత కార్మికుల సమస్యలను పరిష్కారం చేయడం, ఆ రంగాన్ని ఆదుకోవలసిన అవసరం వున్నది. మన రాష్ట్రంలో గణనీయమైన సంఖ్యలోనే పవర్‌లూమ్ కార్మికులు ఉన్న విషయాన్ని గుర్తుచేసుకోవలసిన అవసరం వున్నది. ఇవాళ పవర్‌లూమ్స్ ఎందుకు నష్టపోతున్నాయి అంటే కెమికల్సు ధర పెంచారు, ఎక్సైజ్ డ్యూటీ పెంచారు. మార్కెటింగ్ సౌకర్యాలు లేవు. పవర్‌లూమ్ కార్మికుల గురించి ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. కరెంటు ఇవి అన్ని సరఫరా చేస్తే పవర్‌లూమ్స్ సరిగా నడవడానికి అవకాశం వున్నది. మొన్న సిరిసిల్ల కూడా వెళ్లి వచ్చాను. అక్కడ చూసిన పరిస్థితులు చాలా అనుకూలుంగా ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

సా.4.30

అధ్యక్షా, అలాగే మహిళా పొదుపు సంఘాలకు పావలా వడ్డీకే ఆర్థిక సహాయం అందచేస్తామని ముఖ్యమంత్రి గారుచెప్పారు. ఈ మహిళా పొదుపు సంఘాలకు గత మూడేళ్ల నుంచి తగిన ఆర్థిక సహాయం అందక, వాళ్లు చేసిన పొదుపుకు సరియైన రివాల్వింగ్ ఫండ్స్ ప్రభుత్వం ఇవ్వనందువల్ల అవి చతికిల పడే

పరిస్థితికి చేరుకున్నాయి. వాటికి తిరిగి జవసత్వాలు అందించడానికి ప్రభుత్వం పావలా వడ్డీకే ఆర్థిక సహాయం అందించినట్లయితే అవి తిరిగి పూర్వ స్థితికి చేరుకుని తమ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించుకోగల అవకాశముంటుంది. దీని కోసం బడ్జెట్‌లో తక్కువ మొత్తం కేటాయించినప్పటికీ ఈ మహిళా పొదుపు సంఘాలకు అవసరమైనంత మేరకు ఆర్థిక సహాయం అందించాలని నేను అభిప్రాయపడుతున్నాను. ఇక గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీపం పథకంసరిగి వెలగలేక పోయింది. చీకటిలోనేఅది ఆరిపోయింది. ఆ పథకం కింద గత ప్రభుత్వం గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం ఆర్డర్స్ ఇచ్చినప్పటికీ గ్యాస్ డీలర్లు తగిన సరఫరా లేదన్న నెపంతో ఆ కనెక్షను ఇవ్వకుండా ఆపేశారు. కాబట్టి ఈ ప్రభుత్వం దీపం పథకం కిందఆర్డర్స్ ఇచ్చిన లబ్దిదారులందరికీ గ్యాస్ కనెక్షన్ల సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇక స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో ICDS ప్రాజెక్ట్ ఆఫీసర్లుగా, అసిస్టెంటు ప్రాజెక్టు ఆఫీసర్లుగా, సూపర్వైజర్లుగా నియామకం చేయడానికి1999-2000 సరత్సరంలో రాత పరీక్షలు, మౌఖిక పరీక్షలు నిర్వహించి తీసుకున్నారు. వారిని 2003వ సంవత్సరంలోమంజూరు చేసిన వంద ప్రాజెక్టులలో నియామకాలు చేస్తామని వారి వద్ద నుండి రు.25 వేలు డిపాజిట్‌గా తీసుకున్నారు. వారిని ఇంతవరకు నియామకం చేయలేదు. కాబట్టి వారికి నియామకం ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతున్నాను. నిజంగా చెప్పాలంటే ఈ ICDSప్రాజెక్టుల్లో 240 పోస్టులు ఖాళీగా వున్నాయి. వాటి భర్తీ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని కూడా మనవి చేస్తున్నాను. అలాగే రాష్ట్రంలోని ఎస్సీ, బీసీ, మైనారిటీల సంక్షేమం కోసం బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం తక్కువగానే వున్నప్పటికీ ఆ మొత్తం పూర్తిగా ఖర్చు చేసినప్పుడే ఆయా వర్గాల సంక్షేమం సాధ్యమౌతుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఇక గృహ నిర్మాణం గురించి చెప్పాల్సి వస్తే ఇవి నిజంగా అర్హులైన వారికి అందడం లేదని నా అభిప్రాయం . ఇళ్లు వున్న వారికే ఇవి అందుతున్నాయి. ఇవి మంజూరు కావాలంటే మంత్రి నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు వెళ్లాల్సి వుంటుంది. సామాన్య ప్రజలకు అది సాధ్యమయ్యే పని కాదు కాబట్టి పైరవీ కారులే వీటిని సాధించుకుంటున్నారు. అందువల్ల ఒక్కొక్కరికీ నాలుగైదుఇళ్లున్న వారికి కూడా ఇవి మంజూరవుతున్నాయంటే పైరవీ ఏస్థాయిలో జరుగుతున్నదో అర్థం చేసుకోవచ్చు. ఈ పక్కా ఇళ్లు అనేవిషయం గురించి మేము లోతుగా అధ్యయనం చేసిన మీదట చెబుతున్నదేమంటే కరీంనగర్ జిల్లాలోనే దాదాపు 50 వేల మంది గుడిసెల్లో నివసిస్తున్నారు. ఈ పక్కా ఇళ్లు అనేవి ఎవరైతే గుడిసెల్లో నివసిస్తున్నారో వారందరికీ ముందుగా మంజూరు చేయవలసిన అవసరముందని మా అభిప్రాయం. ఈ గృహనిర్మాణ కార్యక్రమాన్ని 1990లో స్వర్గీయ చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ప్రారంభించి 90 శాతం ఇళ్ల మంజూరును ఎమ్మెల్యేలకే కేటాయించడం జరిగింది. అది ఇప్పుడు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేలకు 50 శాతం, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రికి 50 శాతం అని పంచుకున్నారు. కాబట్టి ఈ పక్కా గృహాల మంజూరును స్థానిక ప్రజాప్రతినిధులందరి సమన్వయంతో జిల్లా యంత్రాంగం ద్వారా కేటాయించవలసిన అవసరముంది. ఎవరైతే గుడిసెల్లో నివాసముంటున్నారో వారందరికీ పక్కా గృహాలు ముందుగామంజూరు చేయాలని నేను అభిప్రాయపడుతులన్నాను. అదేవిధంగా రాష్ట్రంలో త్రాగు నీటి విషయంలో, ముఖ్యంగా ఫ్లోరైడ్ కంటెంట్ వున్నటువంటి కరీంనగర్, నల్గొండ, ప్రకాశం జిల్లాలలో రక్షిత సరఫరా కోసం ఒక స్పెషల్‌ప్యాకేజీని అమలు చేయవలసిన అవసరం ఉందని నేను అభిప్రాయపడుతున్నాను. సి.పి.డబ్లు.ఎస్ పథకం ద్వారా రాష్ట్రప్రభుత్వం 20 శాతం భరిస్తే మిగతా 80 శాతం కేంద్రం భరించే అవకాశం ఉంది కాబట్టి ఈ పథకాల గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈరోజు బడ్జెట్‌లో అర్బన్‌కు ఎక్కువ కేటాయించారు. ముఖ్యంగా హైదరాబాదులో ఎక్కువగా ఆన్ గోయింగ్ స్కీమ్స్ ఉన్నాయి కాబట్టి వాటిని పూర్తి చేయడానికి ఎక్కువ నిధులు అవసరం అవుతాయి. దీనిని మేము తప్పు పట్టడం లేదు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి గురించి కూడా తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఇంకా ఎక్సైజ్ వాణిజ్య పన్నుల శాఖలలో సిబ్బంది అవినీతి వల్ల కాని మధ్యదళారుల ప్రమేయం వల్ల కాని ప్రభుత్వానికి సరైన ఆదాయం

రావడం లేదని ఆర్థిక శాఖామంత్రి రోశయ్య గారు చెప్పారు. ఈ శాఖలలో అవినీతిని పూర్తిగా నిర్మూలించి మామూళ్లు, మధ్య దళారుల ప్రమేయాన్ని పూర్తిగా అరికట్టి ఆ శాఖల నుంచి వచ్చే ఆదాయం నేరుగా ఖజానాకే చేరుకునేలా తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.ఈనాడు వాణిజ్య పన్నుల బకాయి కాని మిగతా శాఖలలోని బకాయిలు కాని ఎన్ని ఉన్నాయో ఖచ్చితంగా లెక్కతేల్చి దాన్ని పూర్తిగా వసూలు చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. రైతుల బకాయిల వసూలు కోసం వాళ్ల ఇంట్లోని వస్తువులను బయట పడేసి ఏ విధంగా జప్తు చేస్తున్నామో ఇలాంటి బకాయిల విషయంలో కూడా కటినమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఈనాడు కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు మారిపోయాయి. అలయన్స్ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయి. కేంద్రంలో ఏ విధంగా కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ అమలు చేస్తున్నారో, రాష్ట్రంలో కూడా దానిని అమలు చేయవలసిన అవసరం ఉంది. ఈనాడు వ్యవసాయ రంగానికి, పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వవలసిన అవసం ఉంది. ఈ ప్రభుత్వం ఎక్కువ రోజులు కొనసాగదని ఆఆశిస్తున్నవారి ఆశలు నెరవేరకుండా ఖచ్చితంగా అయిదు సంవత్సరాలు పరిపాలన సాగించే విధంగా ప్రజలు ఏ ఆశలతో ఈ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారో అలాంటి ప్రజల ఆశలను వమ్ము చేయకుండా వాళ్ల విశ్వాసాన్ని చూరగొనేలా ఈ ప్రభుత్వం పనిచేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు రాజీవ్ పల్లెబాట పేరుతో బ్రహ్మాండంగా ప్రజలను కలుసుకొని వారి కష్టనష్టాలను తెలుసుకొని వాటిని నివారించడం కోసం కృషి చేయడం అభినందించదగ్గ విషయం. గత ప్రభుత్వంలా జన్మభూమి పేరుతో ప్రచారం డబ్బాలు కొట్టుకోకుండా ప్రజల యొక్క రెవెన్యూ సమస్యలు కాని భూముల సమస్యలు కాని నిత్యావసర వస్తువుల విషయంలో కాని రేషన్ కార్డుల విషయం కాని ప్రజల సమస్యలను పరిష్కరించి వాటికి కృషి చేయలసిన అవసరం ఉంది. అదే విధంగా గత ప్రభుత్వంలో నియమించబడ్డకాంట్రాక్ట్ ఉద్యోగులు ఈ ప్రభుత్వం పై ఎన్నో ఆశలతో ఉన్నారు. వారి ఆశలు అడియాసలు చేయకుండా వారి న్యాయమైన కోర్కెలను పరిష్కరించే దిశలో ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN: Now, the House is adjourned to meet again at 8.30 AM tomorrow.

(The House then adjourned at 4.40 P.M. to meet again at 8.30 A.M. tomorrow i.e., Friday the 2nd July, 2004)